


www.voodayam.com Estd.1999

# వుదయం




గుంటూరు | గురువారం 4, డిసెంబర్ 2025 | VOODAYAM TELUGU DAILY | సంపుటి : 12 | సంచిక : 284 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

Simultaneously Published from Guntu, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal www.voodayam.com Follow us on Social Media : /voodayam

## ఇన్‌స్టాల్ చేయడం తప్పనిసరేం కాదు




- సంచార్ సాథీ యాప్‌పై కేంద్రం ప్రకటన
- గతంలోని ఆదేశాలు ఉపసంహరించుకున్న కేంద్రం ప్రభుత్వం
- వేగంగా పెరుగుతున్న యాప్ యూజర్లు
- ఒక్కరోజులో ఆరు లక్షల మంది యాప్‌లో రిజిస్టర్

## ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి



- సమస్యను సృష్టించిన వాళ్లే స్వయంగా పరిష్కరించుకోవాలి
- నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం
- నైపుణ్యం కలిగిన ఉద్యోగులకు అడ్డుకాదు
- విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు



వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు

గంగా, కావేరి నదుల అనుసంధానం చేయాలని నిర్ణయించాం

జగన్ హయాంలో భూ రికార్డులు తారుమారు

ప్రభుత్వ భూములను ఆక్రమించిన వైసీపీ నేతలు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్లలో సీఎం పర్యటన

ఘన స్వాగతం పలికిన రైతులు, టీడీపీ శ్రేణులు

# రాష్ట్రాన్ని మోడల్ స్టేట్‌గా తీర్చిదిద్దుతా

## వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు



**వుదయం, తూర్పుగోదావరి జిల్లా**

జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించామని పేర్కొన్నారు. గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాలని నిర్ణయించామని తెలిపారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్థం అయ్యిందని విమర్శలు చేశారు. బుధవారం తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు.

**వైసీపీ హయాంలో భూములు కబ్జా చేయడానికి 22ఏ విధానం..**

వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్‌లతో

మిగతా 12 లో..

## పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలి

### విపక్షాల ట్రాప్‌లో చిక్కవద్దని హితబోధ

ఎస్ఐఆర్‌పై మోదీ కీలక వ్యాఖ్యలు

బీజేపీ ఎంపీలకు ప్రధాని సూచనలు

- అసెంబ్లీ ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలి
- ప్రధాని సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు

**న్యూ ఢిల్లీ :** పశ్చిమబెంగాల్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాని నిర్వహణపై బెంగాల్‌కు చెందిన బీజేపీ ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారు. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని సన్నిహిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.



అలాగే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మో డీ సూచించారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండా.. విపక్షాల ట్రాప్‌లో చిక్కవద్దని బెంగాల్...

మిగతా 12 లో..

## అమరావతి అభివృద్ధి పనులు వేగవంతం

- భూసమీకరణలో అనుభవం ఉన్న అధికారులను నియమించాలి
- రైతుల అపోహలు తొలగించటం కోసమే త్రిసభ్యకమిటీ
- డిసెంబర్ 5 తర్వాత భూ సమీకరణ ప్రారంభిస్తాం
- మంత్రి నారాయణ
- కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షా సమావేశం



**వుదయం, గుంటూరు :**

అమరావతి అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఏపీ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. భూముల విలువ పెరగాలంటే పరిశ్రమలు, విమానాశ్రయం వంటివి రావాలని.. అందుకే రెండో విడత భూసమీకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని గుర్తుచేశారు. అమరావతిలో రెండో విడత భూ సమీకరణపై గుంటూరు కలెక్టరేట్‌లో మంత్రి నారాయణ బుధవారం అధికారులతో సమీక్షా సమావేశం

మిగతా 12 లో..

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**వుదయం, ఎచ్చెర్ల**




పోలీస్ క్వార్టర్స్ వద్ద పాత జాతీయ రహ దారిపై బుధవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డా రు. సిగ్వీలో పనిచేస్తున్న లావేరు మండలం పెదలింగాలవలసకి చెందిన చందన గణేష్, అంబేడ్కర్ వర్సిటీలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న కొత్తూరు మండలం కడుమ గ్రామానికి పాలిశెట్టి చందు మోటార్ బైక్‌పై ఎచ్చెర్ల నుంచి శ్రీకాకుళం వస్తుండగా ఏఆర్ కార్యాలయం వద్దకు వచ్చే సరికి డివైడర్‌ను బలం గా ఢీకొట్టారు. దీంతో బైక్ టైర్ పేలి రోడ్డుపై పడి గాయాలయ్యాయి. ఈ ఘట నలో వెనుక కూర్చున్న చందు కాలు విరిగిపోగా, బైక్ నడుపుతున్న గణేష్ తలకు తీవ్ర గాయమైంది. వెంటనే చికిత్స నిమిత్తం ఏపీఎస్పీ బెటాలియన్ వాహనంలో శ్రీకాకుళంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బుడితి కంచు హస్తకళలకు గుర్తింపునకు కృషి

**కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**వుదయం, సారవకోట (జలుమూరు) :**

బుడితి కంచు హస్తకళలకు ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. బుధవారం బుడితి జంక్షన్ వద్ద కంచు కళాకారులకు లేపాక్షి ఆధ్వర్యంలో ఇస్తున్న హస్త కళా నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. బుడితి కంచు హస్తకళాకారులు ఇప్పటికే ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. బుడితిలో తయారయ్యే ఉత్పత్తులకు ప్రపంచ స్థాయిలో మార్కెట్ కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కంచు పాత్రలు అలాగే కంచుతో తయారు చేసిన వివిధ కళాకృతులను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, తహసీల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ఇబ్బందిపెట్టొద్దు

- జేసీ ఫర్మాన్
- టెక్కలి సబ్ కలెక్టర్‌తో కలిసి రైస్‌మిల్లుల పరిశీలన

**వుదయం, కోటబొమ్మాళి :**

ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బం దులు లేకుండా చూడాలని జా యింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. బుధవారం ఆయన చీపుర్లపాడు, జర్జంగి రైతు సేవాకేంద్రాలతో పాటు కోటబొమ్మాళిలో బోయిన ద్వారక రైస్‌మిల్లు, నిమ్మాడలోని వెంకటేశ్వర రైస్‌మిల్లులను టెక్కలి సబ్ కలెక్టర్ కృష్ణమూర్తితో కలిసి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, ట్రక్‌షీట్ల నమోదులో ఆలస్యంపై స్టిబందిని ప్రశ్నించారు. ఎలాంటి అవకతవకలు లేకుండా ధా న్యం కొనుగోలు సజావుగా చేపట్టాలన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు చేసిన నాలుగు గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని ఆయన తెలిపారు. తహసీల్దార్ అప్పలరాజు, ఆర్ఐ పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను రెండేళ్లలో పునర్నిర్మించాం

**373 నక్షా గ్రామాల్లో రీసర్వేకు సన్నాహాలు**

2. 29 కోట్ల సర్వే నెంబర్లకు భూధార్ నెంబర్ కేటాయింపునకు చర్యలు

వచ్చే జనవరి నాటికి మూడు శాఖల సమాచారంతో ప్రత్యేక యాప్

అక్రమాలపై రెండు జిల్లాల్లో సాగుతున్న ఫోరెన్సిక్ ఆడిట్

భూ సమస్యలపై త్వరలో ట్రిబ్యునల్స్ ఏర్పాటు

ఒకే గొడుగు కిందకు ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్

హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ ద్వంద్వవైఖరి

ఆనాటి మున్సిపల్ మంత్రి ముడుపులు తీసుకొని ల్యాండ్ కన్వర్షన్ చేశారు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

## భూ హక్కుల నుంచి రిజిస్ట్రేషన్ల వరకు సమూల మార్పులు

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

రాష్ట్రంలో రెండేళ్లలో రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలో ప్రజల సౌలభ్యం కోసం విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు వచ్చే ఏడాది జనవరి నెలాఖరుకల్లా రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల సమాచారంతో కూడిన సింగిల్ పేజీ డిజిటలైజేషన్‌ను అందుబాలులోకి తీసుకువస్తామని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా వచ్చిన యాప్‌ను పూర్తిగా తొలగిస్తామని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఎన్ఐసీ తగు కసరత్తు చేస్తోందని వివరించారు.

రాష్ట్రంలో నక్షాలు లేని 413 గ్రామాల్లో సరిహద్దుల, భూధార్ నెంబర్ల కేటాయింపు వంటి ప్రధాన అంశాలతో కూడిన సౌకర్యాలు కల్పించేందుకు ప్రయోగాత్మకంగా ఐదు గ్రామాలను ఎంపిక చేసి పని పూర్తి చేశామని ఆయన వివరించారు. ఈ ఐదు గ్రామాలకు భూదార్ కార్డులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మిగిలిన 408 గ్రామాల్లో పట్టణ ప్రాంతాలు మినహా 373 గ్రామాల్లో రెండవ విడత కింద సర్వే నిర్వహిస్తామన్నారు. మూడవ విడతగా అన్నిజిల్లాల్లోనూ జిల్లాకు 70 గ్రామాలను ఎంపిక చేసి భూదార్ కార్డులు అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇంతవరకు భూ సమస్యలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులలో అర్హత కలిగిన వాటిని జనవరి నెలాఖరుకల్లా పరిష్కరిస్తామని, ఆ తర్వాత ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. అదే విధంగా గత ప్రభుత్వ హయాం నుంచి చోటుచేసుకున్న అక్రమాలను వెలికితీసేందుకు గాను ఇంతవరకు రెండు జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ జరుగుతోందని, వాటి ఫలితాలను గమనించి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి అక్రమార్కుల భరతం పడతామని హెచ్చరించారు.

గత పది సంవత్సరాలలో ఆనాటి పాలకుల స్వార్ధపూరిత నిర్ణయాల వల్ల విధ్వంసమైన,...

మిగతా 12 లో..





## ప్రజా సమస్యల పరిష్కారానికి మెరుగైన వ్యవస్థ తీసుకువస్తున్నాం

- ప్రతి సమస్యను సమగ్రంగా పరిశీలిస్తున్నాం
- సుమారు 34 వేల అర్జీలు పరిష్కరించాం
- మంత్రి పయ్యావుల కేశవ్
- ప్రజా ఫిర్యాదులపై కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షా సమావేశం

**వుదయం, అనంతపురం**

ప్రజా సమస్యల పరిష్కారానికి మెరుగైన వ్యవస్థ తీసుకువస్తున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. ప్రజా ఫిర్యాదులపై కలెక్టరేట్‌లో అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించామని తెలిపారు. ఇకపై అర్జీదారుడు ఇచ్చే ప్రతి సమస్య పరిష్కారం అయ్యేందుకు..

మిగతా 12 లో..

## 23న సచివాలయ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

### తొమ్మిది కేటగిరీలకు ఎన్నికలు

- కాకర్ల వెంకటరామిరెడ్డి అధ్యక్షతన కార్యవర్గం సమావేశం
- ఓటుహక్కు వినియోగించుకోనున్న 1200 మంది ఓటర్లు
- ఏపీలో ఎన్నికల హడావుడి.. షెడ్యూల్ విడుదల

**వుదయం, అమరావతి :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈ నెల 23వ తేదీన జరగనున్నాయి. ఏపీ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం ఎన్నికల నిర్వహణపై అప్సా అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డి అధ్యక్షతన కార్యవర్గం బుధవారం సమావేశమైంది. ఈ సమావేశంలో పలు...

మిగతా 12 లో..





## రైతన్న మీ కోసం.. వర్క్ షాప్

### రైతులకు విలువైన సూచనలు, సలహాలు

**పెండ్లిమర్రి, డిసెంబర్ 03, (వుదయం ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "రైతన్న మీకోసం" కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించే దిశగా ఒక ప్రత్యేక వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ పరిశోధన స్థానం ఊటుకూరు హెడ్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, శాస్త్రవేత్త డాక్టర్ సునీల్ మండల వ్యవసాయాధికారి బి కృష్ణ సుమంత్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు విలువైన సూచనలు అందించారు. ఈ వర్క్‌షాప్‌లో శనగ, మినుము, నువ్వులు వంటి పంటల్లో వచ్చే వివిధ రకాల తెగుళ్లు, పురుగులు మరియు వాటి నివారణకు అవసరమైన మందులపై విశదంగా వివరించారు. ముఖ్యంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి మందులు ఎప్పుడు వాడాలి, ఎంత మోతాదులో వాడాలి అనే అంశాలపై శాస్త్రీయంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి.కృష్ణ సుమంత్ రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటేష్ రాజు, స్థానిక రైతులు పాల్గొన్నారు. రైతుల ఉత్పత్తి పెంపు, నష్టాల తగ్గింపు లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు రైతులకు ఎంతగానో దోహద పడుతున్నాయని అధికారులు తెలిపారు.



## బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సీతా మహాలక్ష్మి

### శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేతలు

**కావలి, డిసెంబరు 03, వుదయం న్యూస్:** కావలి డివిజన్ పరిధిలోని జలదంకి మండల తహసీల్దార్ గా సీతా భాగ్యలక్ష్మి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల టిడిపి నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తహసిల్దార్ సీతా మహాలక్ష్మి ని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చేవూరు జనార్దన్ రెడ్డి, వంటేరు జయచంద్ర రెడ్డి , సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, సొసెటి చైర్మన్ కరియావుల అప్పలనాయుడు, చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చైర్మన్ పూనూరు భాస్కర్ రెడ్డి , కంచర్ల వినోద్ నాయుడు, మేకల శ్రీనివాసులు, గద్దె బ్రహ్మయ్య యాదవ్, కొండ్రాజు బాలకృష్ణ యాదవ్, జాజుల శివరామయ్య యాదవ్, మందపల్లి మదన్ యాదవ్, సురే మదన్ మోహన్ రెడ్డి, ఉన్నం రవి కుమార్, కడియాల వినోద్ కుమార్, నక్క మాధవ రావు, గుర్రం ప్రవీణ్, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, వింత సుబ్బారెడ్డి, చెరుకూరి శ్రీనివాసులు, స్వర్ణ కొండపనాయుడు, కరియావుల శ్రీనివాసులు నాయుడు, ఉప్పుటూరి సుధీర్ బాబు గిరిబాబు ఉన్నారు.



## రైతన్న మీ కోసం కార్యక్రమంలో విద్యార్థులు

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 03, (వుదయం ప్రతినిధి)** రైతుల కోసం ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన "రైతన్న మీ కోసం – సీఎం నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమం" ను సీవీఎస్‌సీ, ప్రొద్దుటూరు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ విద్యార్థులు పాలుపంచుకున్నారు. చేన్నమ్మరాజు పల్లె, కమనూరు, కొర్రపాడు, రాజుపాలెం గ్రామాలలోని రైతు సేవా కేంద్రాల్లో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు రైతులతో కలిసి సీఎం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రానున్న 5 ఏళ్ల వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, రైతును "రాజు" చేసే దిశగా ప్రభుత్వం చేపట్టనున్న చర్యలు, ఆధునిక సాంకేతికత, మద్దతు పథకాలు, మార్కెట్ వ్యవస్థ బలోపేతంపై వివరించారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు గ్రామ రైతులతో పరస్పరం చర్చించి, రాబోయే వ్యవసాయ సంస్కరణలు మరియు రైతు సంక్షేమ చర్యలపై అవగాహన పెంపొందించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. డి. ఇందిర, డా. కె. జ్యోతి, డా. అనుషా, డా. పాండురంగా రెడ్డి గార్లు పాల్గొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు వ్యవసాయ రంగ వాస్తవ పరిస్థితులు, రైతుల సమస్యలు, ప్రభుత్వ చర్యలపై ప్రత్యక్ష అనుభవాన్ని అందించడంతో పాటు సమాజ సేవ పట్ల అవగాహనను మరింత బలోపేతం చేసింది అన్నారు.



## భవిత సెంటర్ కు జమాల్ ఖాన్ భరోసా...

**చింతూరు. డిసెంబర్ 03. వుదయం న్యూస్ :** ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ ఐ ఇ ర్ సి. భవిత సెంటర్ ను సందర్శించినారు. భవిత సెంటర్ కు తన వంతు భరోసా ఆసరా ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేస్తూ వికలాంగుల పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. వికలాంగ పిల్లల తల్లిదండ్రులకు పిల్లలకు భోజన ఏర్పాట్లు చేసి 35 మంది వికలాంగ పిల్లలకు రగ్గులను అందజేశారు. చలికాలం కావడంతో పిల్లలు చలికి ఇబ్బంది పడుతున్నారని గుర్తించి ఆయన స్వయంగా భవిత సెంటర్ నిర్వాహకులకు అందజేశారు. మానసిక శారీరక వికలాంగులు పట్ల అందరూ మానవత్వంతో తగిన సహాయం చేయాలని భగవంతుడు అన్ని అవయవాలతో పరిపుష్టిగా సృష్టించిన మనుషులు వారిపట్ల దయా కరుణ చూపించాలని తెలిపారు. అంగ వైకల్యం మనుషులకు అడ్డంకి కాదని ఎంతోమంది ఈ భవిత సెంటర్ నుండి పదవ తరగతి మరియు ఉన్నత చదువులను అభ్యసించడం పట్ల ఆయన నిర్వహకులను అభినందించారు. వికలాంగుల పట్ల చూపిస్తున్న శ్రద్ధ ఎంతో గొప్పదని ఎంతో ఓర్పు సహనం కావాలని అంతటి అవకాశం కలగటం కూడా అదృష్టమేనని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు ఎండి జహంగీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, ఎస్ కే జానీ, ట్రస్ట్ సభ్యులు మరియు భవిత సెంటర్ నిర్వాహకులు శ్యాంసుందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరేన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**కమలాపురం, డిసెంబర్ 03, (వుదయం ప్రతినిధి)** కమలాపురం వైయస్సార్ సిపి ఇన్ చార్జ్ నరేన్ రామాంజులరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా వైయస్సార్ సిపి శ్రేణులు నిర్వహించారు. పెండ్లిమర్రి మండల పబ్లిసిటీ అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.బృందా స్ఫూర్తి వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు. ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసిన దేరంగుల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో నర్రెడ్డి అమర్నాథ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి
- గోరంట్ల అంగన్వాడీ కేంద్రం పరిశీలన
- టీచర్ ఫాతిమాను విధుల నుండి తొలగించాలని ఆదేశం
- పని తీరుపై తీవ్ర అసంతృప్తి



**కర్నూలు, డిసెంబర్ 03 వుదయం న్యూస్ ప్రతినిధి :** కోడుమూరు మండలం అంగన్వాడీ కేంద్రం పని తీరు పట్ల జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.సక్రమంగా విధులను నిర్వహించని అంగన్వాడీ టీచర్ ఫాతిమా ను విధుల నుండి తొలగించాలని కలెక్టర్ ఐసీడీఎస్ పిడి విజయను ఆదేశించారు. బుధవారం కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న టేక్ హోమ్ రేషన్ , పిల్లలకు అందిస్తున్న పాలు, గుడ్లు తదితర పదార్థాలను, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాన్ని శుభ్రంగా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ రిజిస్టర్లను పరిశీలించి, అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పదార్థాల స్టాక్ కు, రిజిస్టర్లకు పొంతన కుదరకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్టాక్ రిజిస్టర్ లో 1309 గుడ్లు స్టాక్ ఉన్నాయని, మిగిలినవి గర్భవతులకు పంపిణీ చేసినట్లు ఉండగా, ఫిజికల్ గా కేంద్రంలో 1584 గుడ్లు ఉన్నాయని గుర్తించారు. గత నెల 3 వ వారం, 4 వ వారం లో వచ్చిన గుడ్లను పూర్తి స్థాయిలో టేక్ హోమ్ రేషన్ కింద గర్భిణి, బాలింతలకు పంపిణీ చేయకుండా ఎందుకు అలాగే నిల్వ ఉంచారని కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను ప్రశ్నించారు. టేక్ హోమ్ రేషన్ రిజిస్టర్ కూడా సక్రమంగా మెయింటైన్ చేయకుండా ఉన్నారని కలెక్టర్ అంగన్వాడీ టీచర్ పని తీరు పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలిస్తూ, పిల్లలు హాజరుకానప్పటికీ 100 శాతం అటెండెన్స్ వేశారని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రీ స్కూల్ కిట్స్ ను చూసి, వాటిని వాడనట్లు కలెక్టర్ గుర్తించారు. పిల్లలు యాక్టివ్ గా లేరని కనీసం ఏ, బి, సి, లు కూడా చెప్పలేకపోతున్నారని, పిల్లలకు ఏమి పాఠాలు నేర్పిస్తున్నారని కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను ప్రశ్నించారు.. పిల్లలతో ఏమీ రాయించకుండా పిల్లలకి ఏమి పాఠాలు చెప్తున్నారని కలెక్టర్ అంగన్వాడీ టీచర్ పని తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రిజిస్టర్ మెయింటైన్ చేయకపోవడంతో**

వయస్సు కు తగిన ఎత్తు, బరువు లేని పిల్లలు ఎంత మంది ఉన్నారని, సంబంధిత రిజిస్టర్ చూపించాలని కలెక్టర్ అంగన్వాడి టీచర్ ను ఆదేశించగా, సంబంధిత రిజిస్టర్ మెయింటైన్ చేయకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సక్రమంగా విధులను నిర్వహించని అంగన్వాడీ టీచర్ ఫాతిమా ను విధుల నుండి తొలగించాలని కలెక్టర్ ఐసీడీఎస్ పిడి విజయను ఆదేశించారు. అంగన్వాడి సూపర్వైజర్ లు వెరిఫై చేయకుండా ఏమి చేస్తున్నారని అంగన్వాడి సూపర్వైజర్ కి నోటీస్ ఇవ్వాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు..అంగన్వాడి కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ వైద్య శాలలను తహసిల్దార్ లు, ఎంపిడిఓ లు ఖచ్చితంగా సందర్శించాలని కలెక్టర్ ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపిడిఓ లను ఆదేశించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి విజయ, తహసిల్దార్ నాగరాజు, సిడిపిఓ వరలక్ష్మి, సూపర్వైజర్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు డిసెంబర్ 3 వుదయం న్యూస్ ప్రతినిధి :**బీ.ఎస్.ఎన్.ఎల్ ఉద్యోగుల ఎదరుకుంటున్న సమస్యలను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పార్లమెంటులో ప్రస్తావించారు...పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో భాగంగా జీరో అవర్ లో ఎంపీ మాట్లాడారు. బీ.ఎస్.ఎన్.ఎల్ ఉద్యోగులు ప్రకృతి విపత్తులు, జాతీయ అత్యవసర పరిస్థితులు, కోవిడ్ లాంటి క్లిష్ట సమయాల్లో దేశానికి నిబద్ధతతో సేవలు అందించారన్నారు వృత్తి పరమైన ఇబ్బందులు ఎదరుకుంటున్నారన్నారు.. థార్డ్ పిఆర్సీ యొక్క న్యాయమైన డిమాండ్లు ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండటంతో పాటు, రిటైర్మెంట్ పెన్షన్ల సవరణ ఇంకా పరిష్కారం కాలేదన్నారు.థార్డ్ పిఆర్సీ అమలు కు అవసరమైన అర్హత మినాయింపు ఇవ్వాలని, పెన్షన్ సవరణను లాభ నష్టల పై ఆధార పడకుండా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్లకు అనుగుణంగా పెన్షనలను అమలు చేయడంతో పాటు, బీఎస్ఎన్ఎల్ ఏర్పాటుకు ముందస్తుగా డి.ఓ.టి ద్వారా నియామకమైన ఉద్యోగులను సీఈఎస్ నిబంధనలు 1972 ప్రకారం ఓకేసారి ఎంపిక ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన ఎంపీ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడాన్ని దేశ సేవను గౌరవించడంగా భావించాలని తెలిపారు.



## లక్ష్మీపురం వాగు ఒడ్డు గుంపునకు రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**చింతూరు, డిసెంబర్ 03 వుదయం న్యూస్ :** లక్ష్మిపురం గ్రామానికి ఆనుకొని ఉన్న వాగు ఒడ్డు గుంపుకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ గ్రామస్తులు మరియు గిరిజన సంఘం ఆధ్వర్యంలో చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గారికి వినతి పత్రం అందించడం జరిగినది. బుధవారం నాడు గ్రీవెన్స్ సందర్భంగా లక్ష్మీపురం వాగోడు గ్రామస్తులతో గిరిజన సంఘం ఆధ్వర్యంలో చింతూరు పిఓ గారికి వినతి పత్రం అందించడం జరిగినది ఈ సందర్భంగా గ్రామ ఏర్పడి 40 ఏళ్ళు కావస్తున్న రోడ్డు లేకుండా నివసిస్తున్న 25 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తక్షణమే ఆ గ్రామానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమి పై ప్రజల ప్రయాణానికి సౌకర్యవంతమైన రోడ్డును గ్రామం నుండి ప్రధాన రహదారి వరకు ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందించడం జరిగినది. స్పందించిన స్థానిక పిఓ గారు స్థానిక ఎమ్మార్వో గారి దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు మౌలిక సౌకర్యాలైన రోడ్డును తక్షణమే ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని వారికి సూచించడం జరిగినది ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ ఆదివాసి గ్రామాల ప్రధాన సమస్యలైన రోడ్డు మంచినీళ్లు విద్యుత్తు సౌకర్యాలను తక్షణమే మెరుగుపరిచి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు అంతేకాకుండా ప్రతి గుడెనికి పాఠశాల ఏర్పాటుచేసి విద్య మరియు ఇతర అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరారు 40 ఏళ్ళు గా ఉన్న ఆదివాసి గూడెం లక్ష్మీపురం వాగు గుంపుకు తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజా సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కారం సుబ్బారావు, సవలం రాము, మడక ముత్తయ్య పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**కావలి, డిసెంబరు 03, వుదయం న్యూస్:** కావలి మండల పరిధి ముసునూరు వికలాంగుల కాలనీలో అంతర్జాతీయ వికలాంగులకు దినోత్సవం ను కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడ్వకేట్ ఐ. సాయి ప్రసాద్ మరియు యం. మాలకొండారెడ్డి హాజరై మాట్లాడుతు విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగులు వారి చట్టాలపట్ల అవగాహన పెంచుకొని, సంక్షేమ పథకాలు వినియోగించు కోవాలి అని కోరినారు. ముఖ్యంగా నాలుగు శాతం రిజర్వేషన్ ఉపయోగించుకొని ఉద్యోగాలలో ఎదగాలి అని మరియు అంగవైకల్యాన్ని అధిగమంచి వివిధ రంగాల్లో రాణించాలని కోరినారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వికలాంగుల సంఘం కార్యదర్శి మండవ వెంకట్రావు మరియు మహిళలు, దివ్యాంగులు పాల్గొన్నారు. వారికి పండ్లు, బిస్కెట్స్ పంపిణి చేసినారు. ఈ కార్య క్రమం కావలి మండల న్యాయ సేవాధికారిక చైర్మన్ ఎ. గీతా వాణి ఆదేశాల మేరకు కావలి మండల లీగల్ ఎయిడ్ మెంబరు మరియు న్యాయవాది ఐ. సాయి ప్రసాద్ మరి యు లోక్ అదాలత్ మెఃబరు యం. మాలకొండారెడ్డి నిర్వహించారు. అలాగే వికలాంగులు, పేదవారు, వృద్ధులు మండల న్యాయసేవాధికారిక సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అని అక్కడ వున్న ప్రజలకు అవగాహన కల్పించారు.




## రక్తదానం చేయండి – ప్రాణదాతలు కండి

### భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వారోత్సవాలు

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 03, (వుదయం ప్రతినిధి)** ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సూపర్డెంట్ సుజాత, ఎస్ టిఓ తిరుపతి స్వామి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ వరుణ్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యం ముఖ్య అతిథులుగా పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ... భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (ఏప్రిల్ 14, 1891 – డిసెంబర్ 6, 1956) ఒక ప్రముఖ భారతీయ సంఘ సంస్కర్త, న్యాయవేత్త మరియు రాజ్యాంగ రూపశిల్పి. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన, సమాజంలో సమానత్వం, న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేశారు. ఆయనను 'బాబాసాహెబ్' అని ప్రేమగా పిలుస్తారు. భారత రాజ్యాంగ రూప శిల్పి, భారత దేశంలో మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఆయన పనిచేశారు. మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ హనుమంత్ రక్తదానం చేసి అనంతరం మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజలందరికీ ఆదర్శం.ప్రొద్దుటూరు పట్టణంలోని యువత బ్లడ్ డొనేషన్ క్యాంపులో పాల్గొనాలని , అన్నారు , అంబేద్కర్ జీవితకాలం అంతా ప్రజల సంక్షేమం హక్కుల కోసం పోరాటం చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్1956 డిసెంబర్ 6 నా చనిపోయారు. ఈ రక్త దాన శిబిరంలో వ్యవసాయ కార్మిక సంఘాలు నాయకులు గుర్రం డేవిడ్ రాజ్, సిఐటియు కార్యదర్శి సాల్మన్, నాయకులు రాఘవ, అంబేద్కర్ సేన సమితి సంపత్, హ్యూమన్ రైట్స్ వెంకటన్న, విద్యార్థులు రక్త దానం వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్, మహేష్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల విలీనం రోడ్డుపై బైఠాయించి ధర్నా

**కర్నూలు డిసెంబర్ 3 వుదయం న్యూస్ ప్రతినిధి :**ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామస్తులు మాట్లాడుతూ.పెద్ద హరివనం మండలం దాదాపుగా 25 కిలోమీటర్ల వరకు దూరం అవుతుంది కావున ఏడు కిలోమీటర్లు ఉన్న ఆదోని మండలంలోని ధనాపురం నాగనాతనహళ్లి ఈ గ్రామాలన్నీ కూడా ఆదోని మండలంలోకి ఉండే విధంగా చూడాలని ప్రభుత్వ అధికారులకు తెలియజేయడం జరిగింది. అలాగే ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా ఈ రెండు గ్రామాలను ఎలా పెద్ద హరివాణం మండలంలోకి విలీనం చేస్తారు. తక్షణమే ఈ రెండు గ్రామాలను ఆదోని మండలం లోకే ఉండే విధంగా చూడాలని అధికారులను కోరుతున్నాము లేనిపక్షంలో పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం ముందు ఈ రెండు గ్రామాల ప్రజలంతా కలిసి ధర్నా నిర్వహించేందుకు సిద్ధమవుతామని అధికారులకు తెలియజేస్తున్నాము.

## మానవత్వం చాటుకున్న సీఐ రమణారెడ్డి



**మైదుకూరు, డిసెంబర్ 03, (వుదయం ప్రతినిధి)** కడప జిల్లా మైదుకూరు జాతీయ రహదారి పై కూలీల డికొన్న కారు. దగ్గర ఉండి క్షతగాత్రులకు అర్బన్ సీఐ రమణారెడ్డి మునిసిపల్ కమీషనర్ రంగస్వామి ఇరువురు కలిసి సేవలందించారు.అరుమంది కూలీలకు గాయలు ,ఇద్దరి పరిస్థితి విషయం...గాయపడిన వారిని అంబులెన్సు లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కూలీలు వెదురురు కు కూలి పనికి వెళ్లి వస్తుండగా ఘటన.కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు

## బాపట్ల-మార్కాపురం రైల్వే లైన్ సర్వే కోసం వినతి

### కేంద్ర రైల్వే మంత్రికి బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి



**చీరాల డిసెంబర్ 3 ( ఉదయం పత్రిక ప్రతినిధి )** బాపట్ల మార్కాపురం రైల్వే లైన్ సర్వే చేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ మంగళవారం కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ను కలసి వినతి పత్రం సమర్పించారు. బాపట్ల–మార్కాపురం మధ్య కొత్త బ్రాడ్–గేజ్ రైల్వే లైన్ నిర్మాణానికి సాధ్యతా అధ్యయనం మరియు తుది స్థానం సర్వే ను తక్షణమే చేయాలని ఆయన కోరారు. ఈ ప్రతిపాదిత రైల్వే లైన్ బాపట్ల, పర్చూరు, అద్దంకి, సంతనూతలపాడు మీదుగా మార్కాపురం వరకు పయనిస్తుంది. ఇది బాపట్ల మరియు ప్రకాశం జిల్లాల ప్రజల చిరకాల ఆకాంక్ష అని ఎం.పి. పేర్కొన్నారు. అనేక గ్రామీణ మరియు సెమీ–అర్బన్ ప్రాంతాలలో ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, కార్మికులకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది, ఈ ప్రాంతం వరి, మిరప, పత్తి మరియు పొగాకు పంటలకు ప్రధాన కేంద్రం. అద్దంకి పరిసరాలలో సమృద్ధిగా ఉన్న సున్నపురాయి మరియు ఎగుమతి–స్థాయి గ్రానైట్ నిక్షేపాల భారీ రవాణాకు రైలు మార్గం ఎంతగానో దోహదపడుతుంది, రవాణా ఖర్చులను తగ్గిస్తుంది. అలాగే, తూర్పు తీరానికి మరియు మార్కాపూర్, నంద్యాల, కర్ణాటకకు మధ్య సరుకు రవాణా కోసం ఇది సమర్థవంతమైన మార్గాన్ని సృష్టిస్తుందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. ఈ ప్రాజెక్టు ఖర్చు–ప్రయోజన దృక్పథం అత్యంత అనుకూలంగా ఉందని పేర్కొంటూ, ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌ను నెరవేర్చడానికి మంత్రిత్వ శాఖ తక్షణమే స్పందించాలని తెన్నేటి వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

## ఇన్వెర్టర్ వితరణ




**చింతూరు డిసెంబర్ 03 వుదయం న్యూస్ :**చింతూరు తహసీల్దార్ కార్యాలయానికి జెకె సిటీ చైర్మన్ మండల తెలుగుదేశం అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ బుధవారం తహసిల్దార్ కార్యాలయానికి 40 వేల రూపాయల విలువైన ఇన్వర్టర్ ను తాసిల్దార్ కు అందజేశారు. కార్యాలయంలో వివిధ పనులపై వస్తున్న ప్రజలకు విద్యుత్ ఆటంకం లేకుండా త్వరితగతిన ప్రజలకు సేవలు అందించేందుకు గాను ఇన్వర్టర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యుత్ అంతరాయంతో ఆలస్యం అవుతున్న పనులు సత్వరం జరిగేలా తోడ్పాటు ఉంటుందని జమాల్ ఖాన్ ఇన్వర్టర్ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు సాల్మన్ రాజు, ఎస్ కే జానీ, ఎస్ కే రియాజ్, సాదిక్ ఆఫీస్, బాబు భాయ్, షారుఖాన్, సమీర్, విఆర్ఓ రామ చంద్రయ్య, ఎస్కే షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా దర్బార్ నిర్వహణ

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 03, (వుదయం ప్రతినిధి)** స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గురువారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల నుండి వినతులను నేరుగా స్వీకరిస్తారని, ప్రజలు తమ సమస్యలను, విజ్ఞప్తులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కి నేరుగా తెలియజేయడానికి ఇది ఒక మంచి అవకాశమని వివరించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## జైల్లో ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంగా ఉన్నారు..కానీ..!




జైలులో ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంగానే ఉన్నారని, అయితే మానసికంగా ఆయన తీవ్ర వేదన అనుభవిస్తున్నారని ఆయన సోదరి ఉజ్మా ఖాన్ వెల్లడించారు. రావల్పిండిలోని అడియాలా జైలులో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను ఆమె కలిశారు. సోదరుడ్ని పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఇమ్రాన్ ఖాన్ పూర్తి ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. ఇమ్రాన్ ఖాన్ మానసికంగా చాలా ధృఢంగా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విరుద్ధ పాలనకు వ్యతిరేకంగా ప్రజలకు, అలాగే పీటీఐ పార్టీకి ఆయన సందేశాన్నిచ్చారని తెలిపారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ జైలులో తనను మానసికంగా వేధిస్తున్నారని ఇమ్రాన్ ఖాన్ చెప్పినట్లు ఉజ్మా పేర్కొన్నారని స్థానిక మీడియా వెల్లడించింది. జైలులో తనకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఇమ్రాన్ ఖాన్ ఆవేదన వ్యక్తం చేశారని ఆమె తెలిపారు. అయినప్పటికీ ఆయన మానసిక స్థైర్యం చెక్కుచెదరకుండా ఉందని అన్నారు. ఇమ్రాన్ ఖాన్‌ను చూసేందుకు ఆయన సోదరి ఉజ్మా ఖానుమ్‌కు ఇవాళ అనుమతి లభించడం తెలిసిందే. అంతకు ముందు ఆయనను కలిసేందుకు పార్టీ నేతలకు, కుటుంబ సభ్యులకు అనుమతి లభించకపోవడంతో పీటీఐ నిరసనలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, మంగళవారం నాడు ఆయన సోదరిని జైలులోకి అనుమతించారు. పాకిస్థాన్ వార్తా వెబ్‌సైట్ డాన్ కథనం ప్రకారం, ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్య పరిస్థితిని వెల్లడించాలని డిమాండ్ చేస్తూ జైలు ప్రాంగణం వెలుపల పీటీఐ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గుమికూడిన సమయంలో ఉజ్మా జైలులోకి ప్రవేశించారు.

## అడియాల జైలు పరిసరాల్లో 144 సెక్షన్

పాక్‌లోని అడియాల జైలు పరిసర ప్రాంతాల్లో పాక్ ప్రభుత్వం 144 సెక్షన్ విధించింది. ఆదేశ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను విడుదల చేయలంటూ పలు రోజుల నుంచి అడియాల జైలు ఎదుట తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్(పీటీఐ) పార్టీ శ్రేణులు ఆందోళన ఉధృతం చేస్తున్నాయి. తమ నాయకుడి ఆరోగ్య వివరాలు వెల్లడించాలని, సంప్రదింపులకు అనుమతి ఇవ్వాలని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇమ్రాన్ ఖాన్ సోదరీమణులు అడియాల జైలు వద్దకు వెళ్లి ఆయనను కలువడానికి ప్రయత్నించారు. ఈక్రమంలోని జైలు సిబ్బంది వారితో అనుచితంగా ప్రవర్తించారని సోషల్ మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పీటీఐ కార్యకర్తలు పెద్దయెత్తున అడియాల జైలు వద్దకు భారీగా చేరుకున్నారు. పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదలు చేస్తూ బైటాయించారు. దీంతో స్పందించిన పాక్ ప్రభుత్వం ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆయన మృతి పట్ల వస్తున్న వార్తలు అవాస్తవమని ఓ ప్రకటనలో వెల్లడించింది. సర్కార్ ప్రకటనపై నమ్మకంలేని పీటీఐ శ్రేణులు అడియాల జైలు వద్ద నిరసనలు నిర్వహిస్తున్నారు. దీంతో ఎలాంటి నిరసనలకు అనుమతి లేదని, 144 సెక్షన్ విధిస్తున్నట్లు ప్రకటించింది.

## వెనిజులాకు విమాన సర్వీసులను పునరుద్ధరిస్తాం



కొలంబియా, వెనిజులాల మధ్య విమాన సర్వీసులను పునరుద్ధరిస్తామని కొలంబియా అధ్యక్షుడు గుస్తావొ పెట్రో మంగళవారం పునరుద్ఘాటించారు. కరేబియన్ సముద్రతీరంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో వెనిజులా, దాని చుట్టుపక్కల గగనతలాన్ని పూర్తిగా మూసివేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గతవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ట్రంప్ ఆదేశాలను పెట్రో సవాలు చేశారు. ''వెనిజులా వైమానిక ప్రాంతాన్ని మూసివేయడానికి అమెరికాకు హక్కులేదు. తన సొంత విమాన సంస్థలపై ఆధిపత్యాన్ని చెలాయించవచ్చుకానీ.. ప్రపంచంలోని ఇతర సంస్థలకు ఆదేశాలిచ్చే హక్కులేదు. కొలంబియా, వెనిజులాల మధ్య పౌరవిమాన సేవలను పునరుద్ధరిస్తోంది. ఇది చర్చలకు సమయం కానీ.. క్రూరత్వానికి కాదు'' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. కమ్యూనిటీ ఆఫ్ లాటిన్ అమెరికా అండ్ కరేబియన్ స్టేట్స్ ' తాత్కాలిక అధ్యక్షుడిగా ఉన్న పెట్రో.. అమెరికా అడ్వైజరీని పరిశీలించడానికి, ప్రతి దేశం తన సొంత గగనతల సార్వభౌమత్వాన్ని నిలుపుకుంటుందనే సూత్రానిన సమర్థించడానికి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా అంతర్జాతీయ పౌరవిమానయాన సంస్థను అభ్యర్థిస్తానని పెట్రో పేర్కొన్నారు. మరో దేశ గగనతలాన్ని మూసివేయాలని మరో దేశ అధ్యక్షుడు ఏకపక్షంగా ఆదేశించడం అంతర్జాతీయ చట్టాన్ని దెబ్బతీయడం, సార్వభౌమాధికారాన్ని బలహీనపరచడమేనని ఆయన హెచ్చరించారు. అంతర్జాతీయ నిబంధనలను గౌరవించాలని, దౌత్య ఉద్రిక్తతను పెంచే ఏకపక్ష చర్యలను నివారించాలని ఆయన అమెరికాను కోరారు. కొలంబియా రవాణా మంత్రి ఫెర్నాండా రోజాస్ మాంటిల్లా కూడా అమెరికా ఆదేశాలను ఖండించారు.

## రెండు దశల్లో 'జన గణన'

న్యూఢిల్లీ : దేశంలో జనగణన రెండు దశల్లో నిర్వహించనున్నట్టు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2026 ఏప్రిల్ %-% సెప్టెంబర్ మధ్య మొదటి దశ, 2027 ఫిబ్రవరిలో రెండో దశ జనగణన జరుగుతుందని మంగళవారం లోక్‌సభకు తెలిపింది. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నకు, హౌం వ్యవహారాల సహాయమంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానమిస్తూ జనగణన గురించి తెలిపారు. జనగణన మొదటి దశలో హౌస్ లిస్టింగ్, సెన్సెస్, రెండో దశలో జనాభా లెక్కల సేకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. 'మొదటి దశ జన గణన 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు జరుగుతుంది. అయితే ఆయా రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల సౌలభ్యానికి అనుగుణంగా 30 రోజుల వ్యవధిలోనే సెన్సెస్ నిర్వహణ ఉంటుందని' నిత్యానంద్ రాయ్ పేర్కొన్నారు. ''2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1 మధ్యలో రెండో దశ జనగణన జరుగుతుంది. అయితే లద్దాక్, జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని మంచుతో కప్పబడే నాన్-సింక్రోనస్ ప్రాంతాల్లో జనగణన 2026 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 1 మధ్య జరుగుతుంది'' అని నిత్యానంద్ రాయ్ లోక్‌సభకు తెలిపారు. అయితే ఈ ప్రక్రియకు ముందు వివిధ మంత్రిత్వశాఖలు, విభాగాలు, సంస్థలు, సెన్సెస్ డేటా యూజర్ల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు ఆధారంగా జన గణన ప్రశ్నాపత్రాన్ని రూపొందించినట్టు మంత్రి చెప్పారు. మన దేశంలో జనగణనకు 150 ఏండ్లకు పైగా చరిత్ర ఉందని, ఇంతకు ముందు నిర్వహించిన జనాభా లెక్కల నుంచి నేర్చుకున్న పాఠాల ఆధారంగా తదుపరి జన గణనకు పరిగణనలోకి తీసుకుంటామని ఆయన అన్నారు.

## అత్యంత విషమంగా బంగ్లా మాజీ ప్రధాని ఖాలిదా జియా ఆరోగ్యం



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ జాతీయ పార్టీ చైర్‌పర్సన్ బేగం ఖలీదా జియా (80) ఆరోగ్యం అత్యంత విషమంగా ఉంది. ఛాతీలో తీవ్ర ఇన్‌ఫెక్షన్ కారణంగా గుండె, ఊపిరితిత్తులపై ప్రభావం పడటంతో ప్రస్తుతం ఆమెను వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఈ పరిస్థితిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆమెకు అవసరమైన సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రకటించారు. బంగ్లాదేశ్‌కు తొలి మహిళా ప్రధానిగా ఎన్నికైన ఖలీదా జియా ఆ తర్వాత కూడా రెండుసార్లు ప్రధాని అయ్యారు. ఇలా మొత్తంగా ఆమె మూడుసార్లు బంగ్లాదేశ్‌కు ప్రధానమంత్రిగా పని చేసి చరిత్ర సృష్టించారు. అయితే గత నెల నవంబర్ 23వ తేదీన ఖలీదా జియా అస్వస్థతకు గురయ్యారు. విషయం గుర్తించిన ఆమె కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను.. ఢాకాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. అయితే చేరిన నాలుగు రోజుల తర్వాత ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో కరోనరీ కేర్ యూనిట్‌కు తరలించారు. ప్రస్తుతం ఆమెకు గుండె, ఊపిరితిత్తులకు సోకిన ఇన్‌ఫెక్షన్ కారణంగా పరిస్థితి విషమించడంతో సోమవారం వెంటిలేటర్‌పై ఉంచినట్లు బీఎన్‌పీ నేతలు తెలిపారు. ఖలీదా జియాకు స్థానిక వైద్యులతో పాటు అంతర్జాతీయ వైద్య నిపుణులు కూడా చికిత్స అందిస్తూ.. ఆమె ఆరోగ్య పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఖలీదా జియా కొన్నేళ్లుగా కాలేయం, మూత్రపిండాల సమస్యలు, మధు మేహం, కీళ్లనొప్పులు, కంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఇటీవలే అధునాతన చికిత్స కోసం నాలుగు నెలలు లండన్‌లో ఉండి.. మే 6వ తేదీనే ఆమె ఢాకాకు తిరిగి వచ్చారు. బీఎన్‌పీ నేతలు మాట్లాడుతూ.. ఖలీదా జియా ఆరోగ్యం ఏమాత్రం మెరుగుపడలేదని, చికిత్సలో వైద్యులు దాదాపు అన్ని అవకాశాలను వినియోగించుకున్నారని తెలిపారు. ''ఆమె పరిస్థితి చాలా విషమంగా ఉంది. ఇప్పుడుయావత్ దేశం ప్రార్థించడం తప్ప చేయగలిగింది ఏమీ లేదు'' అని బీఎన్‌పీ వైస్-చైర్మన్ అహ్మద్ ఆజామ్ ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం నాటికి కూడా ఆమె పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని సీనియర్ జాయింట్ సెక్రటరీ జనరల్ రుహుల్ కబీర్ రిజ్వి తెలిపారు.

## ట్రంప్ ఎమ్ఆర్ఐ ఫలితాలను విడుదల చేసిన వైట్‌హౌస్ డాక్టర్



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై నెలకొన్న తీవ్ర అనుమానాలకు వైట్‌హౌస్ అధికారికంగా తెరదించింది. 79 ఏళ్ల వయసు కల్గిన ట్రంప్ ఆరోగ్యం 'పరిపూర్ణంగా అద్భుతంగా' ఉన్నట్లు వైట్‌హౌస్ ఫిజీషియన్, డాక్టర్ కెప్టెన్ సీన్ బార్బాబెల్లా తెలిపారు. ఎమ్ఆర్ఐ స్కానింగ్ నివేదిక చూసిన ఆయన.. ట్రంప్‌కు ఎలాంటి అనారోగ్యమూ లేదని.. ఆయన పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని ప్రకటించారు. ముఖ్యంగా డెమోక్రాట్లు చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఈ తాజా వైద్య ఫలితాలు కీలకంగా మారాయి. ట్రంప్ వయసున్న వ్యక్తుల్లో సాధారణంగా కార్డియోవాస్కులర్ (గుండె), ఉదర సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున. గత అక్టోబర్‌లో ఆయనకు సమగ్రమైన ఎంఆర్ఐ పరీక్ష నిర్వహించినట్లు డాక్టర్ బార్బాబెల్లా వెల్లడించారు. ఈ పరీక్ష ఫలితాలను ఇప్పుడు విడుదల చేశారు. ట్రంప్ గుండె పనితీరు భేషుగ్గా ఉందని.. ధమనుల్లో రక్త ప్రసరణ ఎటువంటి వైపరీత్యాలు లేకుండా సరిగ్గా జరుగుతోందని స్పష్టం చేశారు. అధ్యక్షుడి గుండె బలంగానే ఉందని.. ఆయన కార్డియోవాస్కులర్ సిస్టమ్ అద్భుతంగా పనిచేస్తోందని డాక్టర్ నివేదికలో పేర్కొన్నారు. ట్రంప్ గుండె, ఉదర భాగాల ఎమ్ఆర్ఐ ఫలితాలు సాధారణంగానే ఉన్నట్లు బార్బాబెల్లా ధృవీకరించారు. ఆరోగ్యంపై వస్తున్న ఊహాగానాలకు ఈ నివేదిక పూర్తి విరామం ఇస్తుందని వైట్‌హౌస్ భావిస్తోంది. ట్రంప్ ఆరోగ్యంపై డెమోక్రాట్లు గత కొంతకాలంగా తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. రెండోసారి దేశాధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అతడి ఆరోగ్య పరిస్థితిపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ.. మిన్నసోటా గవర్నర్ టిమ్ వాల్జ్ వంటివారు ఆయన స్కాన్ నివేదికను విడుదల చేయాలని బహిరంగంగా డిమాండ్ చేశారు. ఈ ఒత్తిడి నేపథ్యంలోనే వైట్‌హౌస్ ఫిజీషియన్ తాజా ఫలితాలను రిలీజ్ చేశారు. అక్టోబర్‌లో జరిగిన స్కానింగ్ నివేదికల గురించి ప్రస్తావించగా.. ట్రంప్ ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ప్రయాణిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకేమీ అభ్యంతరం లేదని పేర్కొన్న ట్రంప్.. తన శరీరంపై ఏ భాగానికి ఎమ్ఆర్ఐ చేశారని ఒక రిపోర్టర్ ప్రశ్నించగా... ''అది దేని గురించో తెలియదు. కానీ ఎమ్ఆర్ఐ చేశారు. అయితే అది మాత్రం బ్రెయిన్ కోసం కాదు'' అని నవ్వుతూ బదులిచ్చారు.

## శ్రీలంకకు గడువు ముగిసిన సహాయక సామగ్రిని పంపిన పాక్




తీవ్ర తుపాను వరదలతో విలవిలలాడుతున్న శ్రీలంకకు పాకిస్థాన్ పంపుతున్న సహాయక సామగ్రిపై సోషల్ మీడియాలో తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అత్యవసరంగా పంపిన రిలీఫ్ మెటీరియల్స్ (సహాయక వస్తువులు) గడువు ముగిసినవని ఓ యూజర్ ఆరోపించడం అంతర్జాతీయ వ్యాప్తంగా చర్చకు దారితీసింది. ముఖ్యంగా ఇదే నిజమంటూ అతడు ఆధారాలతో సహా చూపించాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించి ఫొటోలు కూడా నెట్టింట వైరల్ అవుతున్నాయి. వాటిని చూసి ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. ఒక సోషల్ మీడియా యూజర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. శ్రీలంకకు పంపుతున్న రిలీఫ్ మెటీరియల్స్ కాలపరిమితి ముగిసినట్లు తాము గమనించామని పేర్కొన్నారు. అందుకు సంబంధించిన ఫొటోను కూడా షేర్ చేశారు. అందులో నిత్యావసర సరుకుల తయారీ తేదీ 2022 కాగా.. 2024 అక్టోబర్ నెలకే ముగిసినట్లు ఉంది. వాటిని రౌండ్ మార్కు చేసి మరీ.. సదరు యూజర్ అందరికీ సులువుగా కనిపించేలా చూపించాడు. అంతేకాకుండా ఆ బస్తాలపై పాకిస్థాన్ తయారు చేసినట్లుగా కూడా ఉంది. ఇది చూసిన ప్రతీ ఒక్కరూ పాకిస్థాన్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలు కాపాడేందుకు సాయంగా పంపుతున్న ఈ ఆహార పదార్థాలు, ఔషధాలు.. గడువు ముగిసినవి కావడంతో తమ ప్రాణాలకే ప్రమాదం అని వెల్లడిస్తున్నారు. మానవతా సాయం అందించే విషయంలో ఈ రకమైన నిర్లక్ష్యం అమానవీయం అని నెటిజన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ ఆరోపణల విషయంలో పాకిస్థాన్ ప్రభుత్వం లేదా శ్రీలంకలోని భారత రాయబార కార్యాలయం నుంచి ఇంకా ఎటువంటి అధికారిక స్పందన వెలువడలేదు. కానీ ఈ ఘటనపై పాక్ వెంటనే స్పందించాలని నెటిజెన్లు డిమాండ్ చేస్తున్నారు.

## కరూర్ తొక్కిసలాట కేసు సీబీఐ విచారణను రద్దు చేయండి

న్యూఢిల్లీ : కరూర్ తొక్కిసలాట కేసు విచారణను సీబీఐకు అప్పగించడాన్ని తమిళనాడు ప్రభుత్వం వ్యతిరేకించింది. ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగిస్తూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేయాలని సుప్రీంకోర్టును మంగళవారం కోరింది. రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం ఈ కేసు విచారణను కొనసాగించడానికి అనుమతి ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఈ కేసును సీబీఐకి అప్పగించడానికి, లేదా రాష్ట్ర పోలీసులను అనుమానించడానికి ఒక్క కారణం లేదని తెలిపింది. ఈ ఏడాది సెప్టెంబర్ 27న కరూర్‌లో సినీనటుడు, టీవీకే అధ్యక్షులు విజరు రాజకీయ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించగా, 60 మందికి పైగా గాయపడిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణ కోసం మద్రాస్ హైకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని కూడా ఏర్పాటు చేసింది. అయితే ఈ దర్యాప్తు బృందాన్ని సిట్‌ను రద్దు చేయాలని, సీబీఐ చేత ఈ కేసు విచారణను జరిపించాలని టీవీకే జనరల్ సెక్రెటరీ ఆదవ్ అర్జున, బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు జివిస్ మణి, మరికొంతమంది స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీన్ని విచారించిన సుప్రీంకోర్టు అక్టోబర్ 13న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో ఈ కేసును విచారణను సిబిఐకి అప్పగించాలని ఆదేశించింది. అయితే ఈ ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ తమిళనాడు ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. ఆదవ్ అర్జున, ఇతరులు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ నిజానికి విచారణకు అర్హమైనది కాదనీ, ఇందులో అన్ని ఆధారాలు లేని ఆరోపణలు ఉన్నాయని విమర్శించింది. ఈ కేసులో రాష్ట్ర పోలీసుల దర్యాప్తు సక్రమంగా కొనసాగుతోందని, ఎలాంటి దురుద్దేశాలు, పక్షపాతాలు లేవని అఫిడవిట్‌లో తమిళనాడు ప్రభుత్వం పేర్కొంది.

## నిజమైన పౌరులకు వేధింపులా!




న్యూఢిల్లీ : బీహార్‌తో ప్రారంభించి దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (సర్)ను చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం జూన్ 24న ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ఆదేశాలకు సంబంధించిన ముసాయిదాపై ఎన్నికల కమిషనర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ నోట్ పెట్టారని 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక తెలియజేసింది. 'నిజమైన ఓటర్లు/పౌరులు%*%ముఖ్యంగా వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, వికలాంగులు, పేదలు, ఇతర బలహీన గ్రూపులు తాము వేధింపులకు గురవుతామేమోనని భావించకూడదు. వారికి సౌకర్యవంతంగా ఉండాలి' అని సంధు ముసాయిదా ఆదేశాల ఫైలుపై రాశారు. ప్రస్తుతం ఓటర్లుగా ఉన్న వారందరూ ఎన్యూమరేషన్ పత్రాలు పూర్తి చేయాలని, కొన్ని వర్గాల వారు తమ అర్హతను నిరూపించుకోవడానికి అదనపు పత్రాలు సమర్పించాలని ఎన్నికల సంఘం నిర్దేశించడాన్ని దృష్టిలో పెట్టుకొని సంధు ఈ నోట్ పెట్టారని తెలుస్తోంది. చివరికి ఆ ఫైలుపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సంతకం చేశారు. ఆదేశాలను అత్యవసరంగా జారీ చేయాల్సి ఉన్నందున ముసాయిదా ఆర్డర్‌ను అదేరోజు వాట్సప్‌లో ఆమోదించారు. జూన్ 24న తుది ఆదేశాలను బహిర్గతం చేసినప్పుడు అందులో ఓ సవరణను చేర్చారు. ముసాయిదా ఆదేశాలలో సర్‌ను పౌరసత్వ చట్టంతో ముడిపెట్టారు. అయితే తుది ఆదేశాలలో పౌరసత్వ చట్టం ప్రస్తావన తేలేదు. 2003లో ఆమోదించిన సవరణను 2004 నుంచి వర్తింపజేశారు. సంధు వ్యక్తం చేసిన ఆందోళనను పరిగణనలోకి తీసుకొని తుది ఆదేశాలు జారీ చేశారని అర్థమవుతోంది. ఆయన లేవనెత్తిన అంశాన్ని తుది ఆదేశాలలోని 13వ పారాగ్రాఫ్‌లో చేర్చారు. అయితే అందుకు ఆయనే కారకుడని చెప్పలేదు.

## ప్రతి పౌరుడినీ అనుమానంలోకి నెడుతున్నారు!


న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్ ఇటీవల చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లను సుప్రీం కోర్టు మంగళవారం విచారించింది. పిటిషనర్ల తరపున న్యాయవాది ఎ.ఎం.సింఘ్వి వాదనలు వినిపిస్తూ, ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 21(3) కింద నిర్వహించే ప్రత్యేక సవరణలు అనేవి ఎవరికి వారికి వ్యక్తిగతంగా వుండాలి తప్పితే సామూహికంగా చేపట్టరాదని అన్నారు. అయినా వలస అనేది మానవుల లక్షణమని, దాన్ని సర్‌కు ఒక ప్రాతిపదికగా వాడుకోరాదని అన్నారు. పైగా సర్ ప్రక్రియ పౌరులను 'ఊహాజనిత పౌరసత్వ జాబితా'లో వుంచుతోందని ఆయన వ్యాఖ్యానించారు. దీనికింద ఈ దేశంలో నివసించే ప్రతి పౌరుడూ తాను నిజంగా భారతీయ పౌరుడినే అని నిరూపించుకోవాల్సి వుంటుందని అన్నారు. ముందస్తు నోటీసులేవీ పంపకుండానే ఒక పౌరుడిని 'గెస్ట్ లిస్ట్'లో పెడుతోందని అన్నారు. ఎన్నికల కమిషన్ తనకు తానుగా పౌరసత్వాన్ని పరిశీలించే అధికారాన్ని తీసుకుందని అన్నారు. ఈ నేపథ్యంలో జస్టిస్ బాగ్చి జోక్యం చేసుకుంటూ, ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 25 కింద పేర్కొన్న పద్ధతిలో సర్‌ను కచ్చితంగా నిర్వహించాలని ఏమైనా చట్టబద్ధమైన నిబంధనలు వున్నాయా లేదా మన అవసరాలు లేదా కారణాల ప్రాతిపదికన సర్ నిర్వహణకు ఈసీ చర్యలు తీసుకోవచ్చా అని ప్రశ్నించారు. వేగంగా పెరిగిపోతున్న పట్టణీకరణ, తరచుగా వలసలు వెళ్ళిపోవడం వల్లనే సర్ నిర్వహించాల్సిన పరిస్థితులు వచ్చాయని ఈసీ చెబుతోందని, కానీ ఇవన్నీ సర్వసాధారణమైనవని అన్నారు. వలసలనేవి మానవ జీవితంలో అత్యంత సాధారణమైన అంశమన్నారు. పైగా భారతదేశంలో ఎక్కడ గ్రామీణ ప్రాంతం ముగుస్తుందో, ఎక్కడ పట్టణ ప్రాంతం ప్రారంభమవుతుందో మనకు తెలియదని అన్నారు. ఇటువంటి అంశాన్ని సర్‌కు ప్రాతిపదికగా చేయలేమన్నారు.

## కొండగట్టు అగ్ని ప్రమాదంపై ఎన్‌హెచ్ఆర్‌సి లో ఫిర్యాదు



న్యూఢిల్లీ: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ పరిసరాల్లో జరిగిన అగ్ని ప్రమాదంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సీ)లో ఫిర్యాదు దాఖలైంది. ఈ ఘటనలో తెలంగాణ ప్రభుత్వం, అగ్ని మాపకశాఖ నిర్లక్ష్యమే కారణమని మానవ హక్కుల న్యాయవాది రామారావు ఇమ్మనేని మంగళవారం ఫిర్యాదు చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించి దాదాపు 30 దుకాణాల్లో ప్లాస్టిక్ ఆటవస్తువులు, బొమ్మలు ఇతర సామగ్రి కాలిపోయాయని పేర్కొన్నారు. ఈ ఘటన తీవ్రతరం కావడానికి ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం, అగ్నిమాపక శాఖ జాప్యమే కారణమని అన్నారు. తొలి షాపులో మంటలు ప్రారంభం కాగానే ఫైర్ స్టేషన్‌కు బాధితులు కాల్ చేశారని, కానీ రెండు ఫైరింజన్లు సకాలంలో రాలేదని, దూర ప్రాంతం నుంచి ఫైర్ ఇంజన్ వచ్చే సరికి భారీ నష్టం జరిగిందని ఫిర్యాదులో వివరించారు. అందువల్ల బాధితులకు రూ. 5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తాత్కాలిక పరిహారం ఇవ్వాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌ను ఆదేశించాలని కోరారు. అలాగే.. జగిత్యాల జిల్లాకు ఫైర్ స్టేషన్, ఫైర్ ఇంజిన్, సిబ్బందిని కేటాయించాలని అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్ ను కోరారు. ఫిర్యాదును స్వీకరించిన ఎన్‌హెచ్ఆర్‌సీ త్వరలో విచారణ చేపట్టనున్నట్టు రామారావు తెలిపారు.

### భారత్ ఓవర్ ఫ్లైట్ క్లియరెన్స్ నిరాకరించిందని పాకిస్థాన్ ఆరోపణ ఖండించిన భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ



న్యూఢిల్లీ : శ్రీలంకకు మానవతా సహాయం అందజేస్తున్న పాకిస్థాన్ విమానాలకు భారత ప్రభుత్వం ఓవర్ ఫ్లైట్ క్లియరెన్స్ నిరాకరించిందన్న ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ విదేశాంగ శాఖ కార్యాలయం విడుదల చేసిన ప్రకటన హాస్యాస్పదంగా ఉందని, భారత్‌పై వ్యతిరేకతను వ్యాప్తి చేయడానికి, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడానికి చేస్తున్న మరో ప్రయత్నమని భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ మీడియాతో మాట్లాడారు.ఓవర్ ఫ్లైట్ క్లియరెన్స్‌పై పాకిస్థాన్ చేసిన ప్రకటన గురించి మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు జైశ్వాల్ సమాధానమిస్తూ, పాకిస్థాన్ చేసిన అభ్యర్థనను భారత్ త్వరగా పరిశీలించి, ఓవర్ ఫ్లైట్ అనుమతిని మంజూరు చేసిందని వెల్లడించారు. పాకిస్థాన్ చేసిన ప్రకటనను ఆయన తీవ్రంగా ఖండించారు. పాక్ వాదనను ఆయన పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు స్పష్టం చేశారు.శ్రీలంకకు మానవతా సహాయం తీసుకువెళుతున్న పాకిస్థానీ విమానాలకు ఓవర్ ఫ్లైట్ క్లియరెన్స్ కోసం డిసెంబర్ 01న మధ్యాహ్నం 1.00 గంటలకు ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్‌కు దరఖాస్తు అందిందని తెలిపారు. మానవతా సహాయం యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, భారత ప్రభుత్వం అదే రోజున అభ్యర్థనను వేగంగా పరిశీలించి అనుమతిని మంజూరు చేసిందని పేర్కొన్నారు. అదేరోజు సాయంత్రం 4.30 గంటలకు ఓవర్ ఫ్లైట్ అనుమతిని మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. క్లిష్ట సమయంలో శ్రీలంక ప్రజలకు సహాయం చేయడానికి భారతదేశం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు.

వుదయం సంపాదకీయం

# బ్యాంకుల విలీనం అవసరమా?

కేంద్ర ప్రభుత్వం పెద్ద ప్లాన్‌తో ముందుకు వెళ్తోంది. మోడీ సర్కార్ ఒక ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ రంగ బ్యాంకు ఏకీకరణ ప్రణాళికపై పని చేస్తోంది. దీనివల్ల ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకుల సంఖ్య 2027 ఆర్థిక సంవత్సరానికి 12 నుంచి కేవలం నాలుగుకు తగ్గవచ్చు. ఇందుకు 2027 మార్చి 31ని డెడ్‌లైన్‌గా ఫిక్స్ చేసినట్లు సమాచారం.. దేశంలోని నాలుగు ప్రధాన బ్యాంకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా కాగా, నాల్గవది కెనరా– యూనియన్ బ్యాంక్ విలీనం ద్వారా ఏర్పడే సంస్థ అవుతుంది.. దీని ప్రధాన లక్ష్యాలు బ్యాలెన్స్ షీట్‌లను బలోపేతం చేయడం, నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, అంతర్జాతీయంగా పోటీ పడే సత్తా ఉన్న బ్యాంకింగ్ సంస్థలను సృష్టించడం. దీంట్లో భాగంగా ముందుగా చిన్న బ్యాంకులను పెద్ద బ్యాంకుల్లో విలీనం చేస్తారు. ఆ తర్వాత వాటిని మరింత ఏకీకృతం చేసి, భారత వృద్ధి అవసరాలకు మద్దతు ఇవ్వగల పెద్ద సంస్థలుగా రూపొందిస్తారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌బీలు) విలీనాన్ని బ్యాంక్ ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అయితే తక్షణం శాఖల మిళితం వల్ల ఉద్యోగాల తగ్గింపు, బదిలీలు పెరగడం, సిబ్బందికి ఉద్యోగ భద్రతపై అనిశ్చితి, గ్రామీణ శాఖలు మూసివేసే ప్రమాదాలు, స్థానిక అవసరాలకు తగ్గ సేవలు లోపించడం, మొదలైన ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, దీర్ఘకాలంలో పెద్ద మౌలిక సదుపాయ ప్రాజెక్టులకు నిధులు అందుబాటు జరిగి, త్వరగా దేశం పారిశ్రామిక అభివృద్ధి, తద్వారా ఉద్యోగ లబ్ధి జరిగి, బలహీనమైన బ్యాంకులు పెద్దదైన బ్యాంకులతో విలీనమయి స్థిరత్వం పెరుగుతుందని ప్రభుత్వ ఆలోచన. ఈ ఏకీకరణ ప్రణాళికను ముందుగా ఆర్థిక మంత్రి ముందు ఆమోదం కోసం ఉంచుతారు.. ఆ తర్వాత కేబినెట్ సెక్రటేరియట్, ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి అభి ప్రాయాలు తీసుకుంటారు.. మార్కెట్‌పై దీని ప్రభావం ఉంటుంది కాబట్టి, సెబీ నుంచి కూడా పరిశీలనలు కోరతారు. పెరుగుతున్న రుణ డిమాండ్‌కు అనుగుణంగా బ్యాంకింగ్ రంగాన్ని సిద్ధం చేయడానికి ఈ పునర్నిర్మాణం కీలకం. బలమైన పబ్లిక్ సెక్టార్ బ్యాంకు పెద్ద రుణాలను అందించడానికి, మౌలిక సదుపాయాల ఆర్థిక సహాయానికి మెరుగ్గా సిద్ధంగా ఉంటాయి. ప్రైవేట్ బ్యాంకులతో పోటీ పడటానికి ఇవి ఉపయోగపడతాయి.

కేంద్రంలో మోడీ సర్కారు కొలువు దీరిన తరువాత 27గా ఉన్న (పీఎస్‌బీలు) ప్రభుత్వ రంగ బ్యాంకులు 12కు పరిమితమయ్యాయి. ఎస్‌బీఐలో భారతీయ మహిళా బ్యాంక్, ఎస్‌బీహెచ్ సహ మరో 4 అనుబంధ బ్యాంకులు విలీనమైపోయాయి. బీఓబీ (బ్యాంక్ ఆఫ్ బరోడా)లో దేనా, విజయా బ్యాంక్‌లు, కెనరా బ్యాంకులో సిండికేట్ బ్యాంకు, ఇండియా బ్యాంక్‌లో.. అలహాబాద్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కార్పొరేషన్, ఆంధ్రా బ్యాంక్‌లు కలిసిపోయాయి. పై ఆరు బ్యాంకులు కాకుండా బ్యాక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, యూసీఓ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ మొదలైన 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రస్తుతం ఉన్నాయి. కొన్ని ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ చిన్న చిన్న బ్యాంకులను కలిపితే పెద్ద బ్యాంకు ఏర్పడుతుంది. పెద్ద బ్యాంకు ఎక్కువ మూల ధనాన్ని సమీకరించగలదు, పెద్ద స్థాయి రుణాలను ఇవ్వగలదు, దేశానికి ఆర్థిక సంక్షోభాలు రాకుండా మెరుగ్గా ఎదుర్కోగలదు. పైగా బ్యాంకుల ఖర్చులు తగ్గుతాయి, సాంకేతికతను పంచుకుంటారు. దీంతో సేవలు వేగంగా, సమర్థవంతంగా అందుబాటులో ఉంటాయి. రిస్క్‌లను పంచుకోవచ్చు. ఆర్థిక స్థిరత్వం పెరుగుతుంది. భారతీయ బ్యాంకులు అంతర్జాతీయంగా పెద్ద బ్యాంకులతో పోటీ చేయాలంటే పెద్ద ఆస్తులు, బలమైన మూలధనం అవసరం, విలీనంలో మెగా బ్యాంకులు ఏర్పడి, ప్రపంచ స్థాయి పోటీ చేయగలరు. అనేక చిన్న బ్యాంకులను పర్య వేక్షించడం కంటే, పెద్ద బ్యాంక్‌లను కొన్నింటిని పర్యవేక్షించడం సులభం. పారదర్శకత పెరుగుతుంది, నిర్ణయాలు త్వరగా తీసుకోవచ్చు, డిజిటల్ సేవలు మెరుగుపడతాయి. రుణాలు తక్కువ ఖర్చుతో అందవచ్చు. నెట్‌వర్క్ విస్తరిస్తుంది. బలమైన బ్యాంకింగ్ వ్యవస్థ వల్ల విదేశీ పెట్టుబడులకు ఆకర్షించబడి ఉంటుంది. ప్రభుత్వ పర్యవేక్షణ సులభం అవుతుంది. ఒకే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌కి మారడంతో ఖర్చు తగ్గుతుంది. ఋణాలు ఇచ్చే సామర్థ్యం పెరగడం, పెద్ద ప్రాజెక్టులకు ఫైనాన్స్ అందించడం సులభం. ప్రాంతీయ ఆర్థిక అంశాలలో సేవలు తగ్గే ప్రమాదం, తాత్కాలికంగా ఖాతా నెంబర్, బ్రాంచ్ కోడ్‌ల మార్పులు జరుగుతాయి.

అనేక శాఖలు ఒకటయి ఉద్యోగులకు బదిలీలు, ఉద్యోగ భద్రత, భయం కలుగుతుంది. ఉద్యోగంలో పని భారం, ఒత్తిడి పెరగతుంది. తక్షణం శాఖల మిళితం వల్ల బదిలీలు పెరగడం, సిబ్బందికి ఉద్యోగ భద్రతపై అనిశ్చితి, గ్రామీణ శాఖలు మూసివేసే ప్రమాదాలు, స్థానిక అవసరాలకు తగ్గ సేవలు లోపించడం మొదలైన ప్రతికూల పరిస్థితులు ఉంటాయి.. కానీ ప్రభుత్వం దేశ అభివృద్ధిని ముఖ్య లక్ష్యంగా పెట్టుకొని, తన చర్యలు కఠినతరం చేసి, పన్ను ఎగవేతదారులకు అవకాశం లేకుండా బ్యాంకింగ్ వ్యవస్థను ఇంకా బలోపేతంగా తయారు చేసి, తద్వారా దేశాభివృద్ధి జరగాలని ఆశిద్దాం.




## బడ్జెట్ కూర్పులో సాటిలేని మేటి కొణిజేటి

ఆయన సీనియర్ రాజకీయ నాయకుడు. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వివిధ కీలక శాఖల మంత్రిగా, ముఖ్య మంత్రిగా, కర్ణాటక, తమిళ నాడు గవర్నర్ గా విధులు నిర్వర్తించిన అరుదైన అవకాశాలు పొందిన రాజకీయ దురంధరుడు. బడ్జెట్ తయారీ స్పెషలిస్టుగా, తన వాగ్ధాటితో శాసన సభ్యులను, మండలి సభ్యులను ఆకట్టుకున్న ప్రత్యేక శైలిని కలిగి ఉన్న ఘనుడు.విపక్షాలకు శాసనసభలో, మండలిలో ధీటైన సమాధానాలు చెప్పి ఒప్పించిన చతురుడు. 15సార్లు రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన అరుదైన గౌరవం పొందిన మంత్రి. ఆయనే కొణిజేటి రోశయ్య. ఆచార్య ఎన్జీరంగా శిష్యుడిగా రాజకీయ రంగప్రవేశం చేసిన రోశయ్య అనేక పదవులు నిర్వహించారు. ఎమ్మెల్యేగా.. ఎమ్మెల్సీగా.. ఎంపీగా చట్ట సభల్లో సుదీర్ఘ కాలం పని చేసిన ఘనత ఆయనకే దక్కింది. 1968–85: శాసనమండలి సభ్యుడుగాబీ 1978–79: శాసన మండలిలో ప్రతిపక్ష నేతగా, 1979–83: రాష్ట్ర మంత్రిగా, 1985–89: తెనాలి శాసన సభ్యునిగా, 1989–94: మంత్రిగా, 2004–09: చీరాల శాసన సభ్యునిగా, 2004 : మంత్రిగా, 2009 : రాష్ట్ర శాసన మండలి సభ్యునిగా, 2009, సెప్టెంబరు – 2010 నవంబరు 24: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, 3 సెప్టెంబరు 2009 – 25 జూన్ 2011 వరకు, కర్ణాటక గవర్నర్‌గా 28 జూన్ 2014 – 31 ఆగస్టు 2014 వరకు, తమిళనాడు గవర్నర్ గా 31 ఆగస్టు 2011 – 30 ఆగస్టు 2016 వరకు పని చేశారు. వివిధ పదవులు అనుభవించిన, సమర్థ వంతంగా నిర్వహించిన సుధీర్ఘ రాజకీయ అనుభవ శాలి రోశయ్య. 1933, జూలై 4న గుంటూరు జిల్లా వేమూరు గ్రామములో జన్మించారు. గుంటూరు హిందూ కళాశాలలో కామర్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు. రోశయ్య విద్యార్థి దశలోనే ఎన్జీ రంగా శిష్యుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసారు.

# శత వసంతాల మాలపల్లి నవల

గాంధేయ వాదిగా, న్యాయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధుడుగా, ఉద్యమ నాయకునిగా, స్త్రీ విద్య ప్రోత్సాహికునిగా, కాంగ్రెస్ నేతగా, దళిత జనోద్ధారకునిగా, ప్రధానంగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా ఉన్నవ లక్ష్మీ నారాయణ తెలుగు వారికి సుపరిచితుడే. ముఖ్యంగా నాటి సాంఘిక దురాచారాలను ప్రతిబింబించే, మాలపల్లి నవల నాడు ఒక సంచలనమే. సాంఘిక, ఆర్థిక అసమానతలను తొలగించి, కుల వ్యవస్థను నిరసించి, అందరూ సమానులే అన్న భావనతో, అగ్రవర్ణాలు, హరిజనులు అందరూ కలసి మెలసి ఉండాలని కోరుకుంటూ, ''మాల పల్లి'' అనే విప్లవాత్మకమైన నవలను రచించడం, తన దృక్పథానికి మద్దతుగా, ''సహ పంక్తి భోజనాలు'' నిర్వహించడం ఆ రోజులలో సాహసమే. మాలపల్లి తెలుగు సాహితీ చరిత్ర లోనూ, సామాజిక దృక్పథంలోనూ ఒక నూతన ఒరవడిని సృష్టికి, చర్చోప చర్చలకు కారణభూతమైంది. ఒక దళిత కుటుంబం సమా జంలో కలిసి మెలసి ఉండడానికి చేసే ప్రయత్నం, సదరు ప్రయత్నంలో ఎదురైన చేదు అనుభవాలు, ఆ అను భవాలతో రాటుదేలిన వ్యక్తులు చైతన్యమై సంఘటితమై సమాజంలో నిర్లక్షం చేయబడ్డ తమ ఉనికి కోసం, మెరుగైన స్థానం కోసం చేసే పోరాటాలు వంటి అంశాలతో మాలపల్లి నవలలోని పాత్రలు ఉదాత్తంగా చిత్రీకరించ బడ్డాయి. సామాజిక మార్పు కోసం బలహీన దళిత, పీడిత వర్గాలు చైతన్యంతో సుసంఘటితం కావాలని, పోరాటాలకు సిద్ధపడాలని మాలపల్లి ప్రబోధించింది. 1922లో పల్నాడు పుల్లరి సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయి రాయ వెల్లురు జైలుకు ఉన్నవ లక్ష్మీనారాయణ తరలించ బడిన సమయం లోనే అక్కడే తన లక్ష్య సాధనకై విప్లవాత్మకమైన తెలుగు నవలా సాహిత్యంలో చిరస్మరణీయమైన 'మాలపల్లి' నవలను ఆయన రచించారు. మాలపల్లి నవల దళిత కుటుంబాన్ని ప్రధాన కథాశంగా రచించిన తొలి రాజకీయ నవల.1922 లో మాలపల్లి నవలను బెల్లంకొండ రాఘవరావు ముద్రించగా, మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై నిషేధం



విధించింది. రాజకీయ వాతావర ణాన్ని, గాంధీ మహాత్ముని ఆశయాల్ని, తెలుగువారి జీవన విధానాన్ని ప్రతిబింబించిన నవల మాల పల్లి. ఆ నవలలో సాంఘిక దురాచారాలు, జాతీయ సత్యాగ్రహ ఉద్యమాలు, వర్ణ , వర్గ వ్యత్యాసాలు తదితర ఆ నాటి పరిస్థితులను కల గలిపి, కళ్ళకు కట్టినట్లు ఉన్నవ చిత్రించడం విశేషం. ఆనాడు హరిజనుల కుటుంబ గాథను ఇతివృత్తంగా ఎన్నుకొని నవల వ్రాయడమే సాహసం. 1926 లో మద్రాసు శాసన మండలిలో మాలపల్లి నిషేధంపై చర్చలు జరగడం, 1928 లో కొన్ని మార్పులతో మాలపల్లి ప్రచురణకు తిరిగి అనుమతి లభించడం, మద్రాసు ప్రభుత్వం ఆంధ్ర విశ్వ విద్యాలయం మాలపల్లిని ప్రచురించి, ఆ నవలను పాఠ్య గ్రంథంగా ఎంపిక చేయడం, 1936 లో మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై రెండోసారి నిషేధం తెలిపి ఆ నవలను పాఠ్య గ్రంథంగా తొలగించడం, 1937లో చక్రవర్తుల రాజగోపాలాచారి మద్రాసు ప్రధానిగా ఎన్నికైనప్పుడు తొలి కాంగ్రెసు మంత్రి వర్గంచే మాలపల్లి నవలపై నిషేధపు ఉత్తర్వులను రద్దు చేయించడం క్రమానుగతంగా జరిగి పోయాయి. సామాన్య ప్రజల సంక్షేమం, అభ్యుదయాన్ని కోరే కవిత్వం ప్రజలకు సులభంగా అర్థమయ్యే వాడుక భాషలో ఉండాలన్న లక్ష్యంతో మాలపల్లి నవలలో చరమ గీతం, సమతా ధర్మం అనే రెండు గేయ కవితల్ని సామాన్య ప్రజలకు అర్థమయ్యే నిత్య వాడుక భాషలో జానపద గేయ రీతుల్లో రచించాడు. ఆ నవలకు కాశీనాథుని నాగేశ్వర రావు పీఠిక వ్రాస్తూ, ''ఆంధ్ర సాహిత్య హృదయ పరిణామా న్ని గ్రహించడానికి మాలపల్లి ఉత్తమ కావ్యం అని, తెనుగు మాటలు, తెనుగు దేశము, తెనుగు హృదయము, తెనుగు సంకల్పము, మాలపల్లి నవలకు అనిర్వచనీయ ప్రతిభను సమ కూర్చాయి'' అని కొనియాడాడు. అందుకే తెలుగు సాహిత్యంలో వచ్చిన తొలి విప్లవ నవలగా గుర్తింపు పొందింది. ఆయన సాహిత్యం ద్వారా హరి జనోద్ధరణకు కృషి చేశాడు. గుంటూరులో శ్రీ శారదా నికేతన్ ను స్థాపించి, స్త్రీ విద్యను ప్రోత్సహించాడు. కందుకూరి వీరేశలింగం పంతులు అధ్యక్షతలో తొలి వితంతు వివాహం జరిపించిన సంస్కర్తగా నిలిచాడు. రష్యాలో 1917లో జరిగిన బోల్షవిక్ విప్లవం వల్ల స్ఫూర్తి పొందిన మొదటి తెలుగు కవి ఉన్నవ. కూలీల పక్షం వహించి కవులు రచనలు చేయడానికి ప్రేరణ నిచ్చింది సదరు రష్యా విప్లవ ప్రభావమే. ఉన్నవ... మాల పల్లి, నాయకురాలు, బుడ బుక్కల జోస్యం, స్వరాజ్య సోది, భావ తరంగాలు తదితర రచనలు చేశాడు. గాంధేయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధు నిగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా కీర్తి పొందిన ఉన్నవ లక్ష్మీ నారాయణ గుంటూరు జిల్లా అప్పటి సత్తెనపల్లి తాలూకా వేములూ రు పాడు గ్రామంలో 1877 డిసెంబరు 4న జన్మించి, 1958 సెప్టెంబరు 25 న మరణించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
9440595494




# భోపాల్ పాఠాలు నేర్చామా?

భారత పారిశ్రామిక చరిత్రలో మరచిపోలేని విషాద ఘటన భోపాల్ దుర్ఘటన. యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ కక్కిన విషంతో భోపాల్ మృత్యునగరంగా, శవాల దిబ్బగా మారి 41 ఏండ్లు గడిచిపోయాయి. అది డిసెంబర్ 3వ తేదీ, 1984వ సంవత్సరం. ఇంకా తెల్లవారలేదు. మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్ నగరం. అమెరికాకు చెందిన అతి పెద్ద బహుళజాతి కంపెనీ యూనియన్ కార్బైడ్ కంపెనీ (యు.సి.సి) నుండి మిథేల్ ఐసోసైనేట్ (ఎం.ఐ.సి.–మిక్) అనే 41 టన్నుల విషపూరిత రసాయన వాయువు ఒక స్టోరేజ్ ట్యాంకు నుండి నిద్రిస్తున్న నగరమంతటా వ్యాపించింది. 2,500 మంది అప్పటికప్పుడే మరణించగా క్రమంగా మృతుల సంఖ్య 22 వేల మందికి చేరింది. దాదాపు అయిదు లక్షల యాభై వేల మంది ప్రజలు తీవ్రమైన ప్రభావానికి గురయ్యారు. వందలాది మంది శాశ్వతంగా వికలాంగులయ్యారు. గర్భిణులు మృత శిశువులను ప్రసవించారు. పదిహేను వేల పశువులు, ఇంకా వేల సంఖ్యలో పక్షులు కూడా చనిపోయాయి. ఈ విషవాయువు వల్ల సంభవించే దీర్ఘకాలిక ప్రభావాల వల్ల నేటికీ ప్రజలు వైద్యం చేయించుకోవాల్సి వస్తున్నది. ఈ దారుణమైన దుర్ఘటనకు కారకులెవరు? నిందితులను శిక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందా? బాధ్యులకు శిక్ష పడిందా? భోపాల్ ప్రజలకు తగిన విధంగా నష్టపరిహారం ఇచ్చారా? వారి వైద్య ఖర్చులు చెల్లించారా? ఇలాంటివి జరగకుండా అడ్డుకునేందుకు, జవాబు దారీతనం కల్పించేందుకు భారత ప్రభుత్వం గుణపాఠాలు తీసుకుందా? వీటన్నింటికీ ఒకే ఒక విషాదకరమైన సమాధానం 'లేదు' అని మాత్రమే. అణు ప్రమాదాల చరిత్రలోనే అతి పెద్దదైన ప్రమాదం జపాన్‌లోని ఫుకుషిమా ఘటన. దీనినుండి కూడా మన పాలకులు ఎటువంటి పాఠం నేర్చుకోలేదు. దీనికి మరో నిదర్శనం మన దేశంలో అణు ప్రమాదాలు సంభవించినప్పుడు అమెరికా కంపెనీలు బాధితులకు పరిహారం చెల్లింపు నుండి మినహాయింపు ఇవ్వటం. భోపాల్ ప్లాంట్‌లో భద్రతా చర్యలు లేవనే సమస్యను ఆ ప్లాంట్‌లోని కార్మిక సంఘాలు పదే పదే లేవనెత్తాయి. వాటిని యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ చివరకు బాధపడిందెవరు? కార్మికులు, భోపాల్‌లోని పేదలు మాత్రమే. ప్లాంట్ చుట్టూ ఉన్న కార్మికుల కాలనీలు, పేదల బస్తీలు, మురికివాడల్లో నివసించేవారే ఎక్కువగా నష్టపోయారు. అందువల్ల న్యాయం కోసం జరిగిన ఈ పోరాటం కూడా దోపిడీ చేసేవారికి, బహుళజాతి కంపెనీల అత్యాశకు, ప్రభుత్వంలోని వారి మద్దతుదార్లకు వ్యతిరేకంగా దోపిడీకి గురౌతున్న పేదలు జరిపిన పోరాటమే. ఈ మొత్తం విషాదగాథ కొన్ని కఠోర సత్యాలను మన ముందుంచాయి. దీనినుండి కూడా మన పాలకులు ఎటువంటి పాఠం నేర్చుకోలేదు. దీనికి మరో నిదర్శనం మన దేశంలో అణు ప్రమాదాలు సంభవించినప్పుడు అమెరికా కంపెనీలు బాధితులకు పరిహారం చెల్లింపు నుండి మినహాయింపు ఇవ్వటం. భోపాల్ ప్లాంట్‌లో భద్రతా చర్యలు లేవనే సమస్యను ఆ ప్లాంట్‌లోని కార్మిక సంఘాలు పదే పదే లేవనెత్తాయి. వాటిని యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ చివరకు బాధపడిందెవరు? కార్మికులు, భోపాల్‌లోని పేదలు మాత్రమే. ప్లాంట్ చుట్టూ ఉన్న కార్మికుల కాలనీలు, పేదల బస్తీలు, మురికివాడల్లో నివసించేవారే ఎక్కువగా నష్టపోయారు. అందువల్ల న్యాయం కోసం జరిగిన ఈ పోరాటం కూడా దోపిడీ చేసేవారికి, బహుళజాతి కంపెనీల అత్యాశకు, ప్రభుత్వంలోని వారి మద్దతుదార్లకు వ్యతిరేకంగా దోపిడీకి గురౌతున్న పేదలు జరిపిన పోరాటమే. ఈ మొత్తం విషాదగాథ కొన్ని కఠోర సత్యాలను మన ముందుంచాయి.యుపిఎ, ఎన్‌డిఎ కేంద్ర ప్రభుత్వాలు అమెరికా, భారత బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడుతూ వచ్చాయనేది మొదటిది. న్యాయవ్యవస్థలో కూడా ఈ వర్గ పక్షపాతం ప్రతిబింబించింది. ఇక రెండవ సత్యం మరణించిన 22 వేల మంది, గాయపడిన లక్షలాది మంది ప్రజలు పేదవారే. ప్రపంచంలో ఎక్కడా ఎవరూ ఉపయోగించ వీలులేని అధ్వాన్నమైన టెక్నాలజీని భోపాల్‌లో వాడినట్లు గ్యాస్ దుర్ఘటన సంభవించే వరకూ తెలియదు. ఇప్పటికీ భోపాల్ యు.సి.సి. ప్లాంట్‌లో వేలాది టన్నుల విషపూరిత పదార్థాలున్నాయి. ఆ విషపూరిత వ్యర్థాలు తీవ్ర పరిణామాలతో భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నా యి. వీటిని సక్రమంగా నిల్వ చేయకపోవడం వల్ల ప్రమాదం కొనసాగుతూనే ఉంది. కార్పొరేట్, ఎం.ఎన్.సి. శక్తివంత కంపెనీలు తమ చేష్టల వల్ల ప్రస్తుత తరంపైనా, రేపటి తరాలపైనా చూపే ప్రభావాల గురించి పట్టించుకోవు. తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు ఆర్జించే ఏక సూత్ర కార్యక్రమం వారిది. కాబట్టి మన దేశంలో పరిహారాలకు సంబంధించి కఠినమైన చట్టాలు తేవాలి. భోపాల్ దుర్ఘటనను ఎన్నడూ మరచిపోరాదు. దీనికి కారకులైనవారిని బోనులో నిలబెట్టాలి. యు.సి.సి.ని చేపట్టిన నేటి డోవ్ కెమికల్ లేదా కేంద్ర, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు భోపాల్ ప్లాంట్‌లోని వ్యర్థ పదార్థా లను తొలగించే బాధ్యత చేపట్టాలి. నష్ట పరిహా రం పెంచాలి. బాధితుల కోసం సక్రమ మైన వైద్య వ్యవస్థను ఏర్పాటుచేసి వారికి అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలి. లేవనెత్తాయి. వాటిని యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ చివరకు బాధపడిందెవరు? కార్మికులు, భోపాల్‌లోని పేదలు మాత్రమే. ప్లాంట్ చుట్టూ ఉన్న కార్మికుల కాలనీలు, పేదల బస్తీలు, మురికివాడల్లో నివసించేవారే ఎక్కువగా నష్టపోయారు. అందువల్ల న్యాయం కోసం జరిగిన ఈ పోరాటం కూడా దోపిడీ చేసేవారికి, ఈ మొత్తం విషాదగాథ కొన్ని కఠోర సత్యాలను మన ముందుంచాయి. యుపిఎ, ఎన్‌డిఎ కేంద్ర ప్రభుత్వాలు అమెరికా, భారత బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడుతూ వచ్చాయనేది మొదటిది. ఆ విషపూరిత వ్యర్థాలు తీవ్ర పరిణామాలతో భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నా యి. వీటిని సక్రమంగా నిల్వ చేయకపోవడం వల్ల ప్రమాదం కొనసాగుతూనే ఉంది. కార్పొరేట్, ఎం.ఎన్.సి. శక్తివంత కంపెనీలు తమ చేష్టల వల్ల ప్రస్తుత తరంపైనా, రేపటి తరాలపైనా చూపే ప్రభావాల గురించి పట్టించుకోవు. తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు ఆర్జించే ఏక సూత్ర కార్యక్రమం వారిది. కాబట్టి మన దేశంలో పరిహారాలకు సంబంధించి కఠినమైన చట్టాలు తేవాలి. భోపాల్ దుర్ఘటనను ఎన్నడూ మరచిపోరాదు. దీనికి కారకులైనవారిని బోనులో నిలబెట్టాలి. యు.సి.సి.ని చేపట్టిన నేటి డోవ్ కెమికల్ లేదా కేంద్ర, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు భోపాల్ ప్లాంట్‌లోని వ్యర్థ పదార్థా లను తొలగించే బాధ్యత చేపట్టాలి. నష్ట పరిహా రం పెంచాలి. బాధితుల కోసం సక్రమ మైన వైద్య వ్యవస్థను ఏర్పాటుచేసి వారికి అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలి. ఒక స్వతంత్రమైన, స్వయం పాలక మైన అణుభద్రతా నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయాలి.

భోపాల్ దుర్ఘటన నుండి గుణపాఠం నేర్చుకోకపోతే భవిష్యత్ తరాలు పాలక వర్గాలను క్షమించవు.

# ప్రతిభావంతుడైన దౌత్యవేత్త మాజీ ప్రధాని గుజ్రాల్

ఇందర్ కుమార్ గుజ్రాల్ భారతదేశ రాజకీయ రంగంలో తన శాంతియుత దృక్పథం, దౌత్య చాతుర్యం, పరిసర దేశాలతో సత్సంబంధాలను నెలకొల్పడంలో ప్రత్యేకమైన ఘనత సాధించిన నేత.



1997 నుండి 1998 వరకు భారతదేశ 12వ ప్రధాన మంత్రిగా పనిచేసిన ఆయన, తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో కీలక బాధ్యతలు నిర్వహించారు. ''గుజ్రాల్ సిద్ధాంతం'' అనే తన ప్రత్యేక దౌత్య విధానంతో దక్షిణాసియా దేశాల మధ్య శాంతి, సౌభ్రాతృత్వం, మరియు సహకారం పెంపొందించే ప్రయత్నం చేశారు. ఇందర్ కుమార్ గుజ్రాల్ 1919 డిసెంబర్ 4న, అప్పటి అవిభజిత పంజాబ్ లోని జీలం (ప్రస్తుత పాకిస్తాన్)లో ఒక దేశభక్తుల కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. చిన్ననాటి నుంచే గుజ్రాల్‌లో దేశభక్తి భావం కలిగింది. విద్యాభ్యాసం కోసం లాహోర్ ఫోర్మాన్ క్రిస్టియన్ కాలేజీలో చేరి, ఆ తర్వాత పంజాబ్ యూనివర్శిటీలో పట్టభద్రుడయ్యారు. విద్యార్థి దశలోనే స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి, 1942లో మహాత్మా గాంధీ నేతృత్వంలో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ కారణంగా ఆయన కొన్ని నెలలు జైలు శిక్ష అనుభవించారు. గుజ్రాల్ రాజకీయ జీవితం 1950లలో ప్రారంభమైంది. 1964లో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. సమాచార మరియు ప్రసార మంత్రిగా పనిచేసినప్పుడు, ప్రత్యేకించి 1971 పాకిస్తాన్–భారత్ యుద్ధ సమయంలో, దేశానికి మార్గదర్శకత్వం వహించారు.1975 ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీతో విభేదించి, జనతా పార్టీలో చేరారు.


1989లో గుజ్రాల్ విదేశాంగ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. పదవిలో ఉన్నప్పుడు, ఆయన భారతదేశం – సోవియెట్ సంబంధాలను మరింత బలపరిచారు. అలాగే, పాకిస్తాన్‌తోనూ శాంతియుత సంబంధాలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించారు. 1997లో దేవగౌడ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కూలిపోవడంతో, గుజ్రాల్ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రధానమంత్రి పదవిలో ఉన్న సమయంలో, భారతదేశం ఆర్థిక సమస్యలతో పాటు, రాజకీయ అస్థిరతను కూడా ఎదుర్కొంది. అయినప్పటికీ, ఆయన శాంతి, సహకారంపై దృష్టి సారించి, పొరుగు దేశాలతో సత్సంబంధాలను మెరుగు పరిచేందుకు కృషి చేశారు. గుజ్రాల్ సిద్ధాంతం అనే దౌత్య విధానం గుజ్రాల్ సిద్ధాంతంలో కేంద్రంగా ఉంది. ఇది ముఖ్యంగా భారతదేశం తన పొరుగు దేశాలతో శాంతి మరియు సౌభ్రాతృత్వాన్ని ఎలా మెరుగుపరచుకోవాలో చూపించే ఆచరణాత్మక దృక్పథం. ఈ సిద్ధాంతం ఐదు ముఖ్య సూత్రాలపై ఆధారపడి ఉంది: 1.భారతదేశం ఎప్పుడూ ఇతర దేశాలకు నష్టపరిచే విధంగా వ్యవహరించరాదు. 2. పొరుగు దేశాల సహకారం కోసం ఇండియా ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా కొన్ని రాయితీలు ఇవ్వాలి. 3. ఏ సమస్యలైనా శాంతియుతంగా పరిష్కరించుకోవడం ముఖ్యలక్ష్యం. 4. ఏ ఇతర దేశం వ్యతిరేకంగా జట్టు కట్టకుండా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం. 5.దక్షిణాసియా ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించేందుకు సహకారం అందించడం గుజ్రాల్ అత్యంత ప్రతిభావంతమైన దౌత్యవేత్త. ఆయన విదేశాంగ శాఖలో చేసిన కృషి అంతర్జాతీయ వేదికలపై ప్రశంసలు పొందింది. గుజ్రాల్ ప్రధాన ఉద్దేశ్యం భారత దేశం పొరుగు దేశాలతో శాంతి పరమైన సంబంధాలు కొనసాగించడం. కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేశారు. రాజకీయాలకు ఆపాదమానస్కుడిగా ఉంటూ, సామాజిక సేవలో కూడా తన సంతకం వేశారు. ఇందర్ కుమార్ గుజ్రాల్ 2012లో 92 సంవత్సరాల వయసులో మరణించారు. తన ఆత్మకథ 'వీ***వతీ శీ* ణఱమీతీవ*ఱశీఅ' ద్వారా ఆయన జీవితం, అనుభవాలను పంచుకున్నారు.

ఆయన గడిచిన కాలం శాంతి, సౌభ్రాతృత్వం మరియు సహకారం కోసం గుర్తుండి పోతుంది.

# తీర ప్రాంత పరిరక్షణలో నౌకాదళ అసమాన సేవలు

భారత దేశములో నౌకాదళ దినో త్సవం ప్రతి సంవత్సరం డిసెంబరు 4 వ తేదీన జరుపుతారు. 1971 డిసెంబరు 4న భారత నేవీ, పాకిస్తాన్ అతిపెద్ద నౌకాశ్రయం అయిన కరాచి పోర్టుపై మెరుపు దాడి చేసి మూడు ఓడలను ముంచి వేసింది. రాత్రి సమయంలో భారత్ చేసిన ఈ దాడిని ఆపరేషన్ ట్రైడెంట్ అని అంటారు. దాని జ్ఞాపకార్థం, భారత దేశంలో నౌకాదళ దినోత్సవం ను జరుపుకుంటారు. నౌకా దళాల విజయాలు, దేశ రక్షణలో వారి పాత్రను గుర్తుచేసు కోవటానికి జరుపుకుంటారు.భారత దేశంలో క్రి.పూ.2300లో ప్రస్తుత గుజరాత్ లోని మంగ్రోల్ దగ్గర మొట్ట మొదటి నౌకాతీరం నిర్మించబడినది. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మౌర్య సామ్రాజ్యంలో మొదటిసారి నౌకా విభాగాన్ని ఏర్పరిచారు. చంద్రగుప్త మౌర్యుడి ప్రధానమంత్రి అయిన చాణక్యుడు తాను రచించిన అర్థ శాస్త్రంలో నవాధ్యక్ష పేరుతో నదీ జలాల వినియోగం గురించి నిర్దేశించాడు. బ్రిటిషు ప్రభుత్వం భారత దేశాన్ని పాలిస్తున్నప్పుడు 1830లో రాయల్ ఇండియన్ నేవిని ఏర్పరిచారు. ఇది 1946 నాటికి 78 ఓడలు, 2000 మంది సిబ్బంది కలిగి ఉండేది. 26 జనవరి 1950 న భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిన రోజున నౌకా దళానికి ఇండియన్ నేవీగా, వాహకాలకు ఇండియన్ నావల్ షిప్ గా పేరు పెట్టారు.1961లో జరిగిన ఆపరేషన్ విజయ్ లోఇండియన్ నేవి మొట్ట మొదటి సారి యుద్ధంలో పాల్గొన్నది. 1965లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి ఎక్కువ పాల్గొనక పోయిన తీర ప్రాంతాల పరిరక్షణలో కీలకపాత్ర వహించింది. 1971లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి విశిష్టమైన పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో పాకిస్తాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన పి ఎన్ ఎస్ ఘాజి జలాంతర్గామిని ధ్వంసం చేసి సముద్రంలో ముంచి వేసిన ఘనత ఐ ఎన్ ఎస్ – రాజ్ పుత్ కు దక్కుతుంది. ఐ ఎన్ ఎస్ నిర్ఘాట్, ఐ ఎన్ ఎస్ నిపత్ లు కరాచీ పోరను చుట్టిముట్టి మిగిలిన పాకిస్తాన్ పోర్టులతో రాకపోకలను, పాక్ సైన్యానికి సహాయాన్ని అడ్డుకొని భారత దేశానికి విజయాన్ని అందించడంలో ముఖ్యపాత్ర వహించాయి.

భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల యొక్క సముద్ర విభాగం, భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. కేవలం దేశ రక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. 2004లో దక్షిణ భారత దేశాన సునామి సంభవించి నపుడు కొద్ది గంటల్లోనే నేవి 27 నౌకలు, 19 హెలీకాప్టర్లు, 06 యుద్ధ విమానా నౌకలు, 5000 మంది సిబ్బందితో ముందుగా సహాయ చర్యలు చేపట్టింది. నేవి చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున సహాయ చర్యలు చేపట్టడం ఇదే ప్రథమం.భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్ర పరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఉమ్మడి వ్యాయా మాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదలైనవి వారి కర్తవ్యాలు. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. ఈ నివేదిక



ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధ నౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్లెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికాదళంలో భాగం.భారత నావికా దళంలో తూర్పు కమాండ్ – విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ – ముంబాయి దక్షిణ కమాండ్ – కోచి, అండమాన్ నికోబార్ నావల్ – పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి.1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది.

# అజరామరం ఆ గానం

భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళుతూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు.

కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతా భ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్ర యించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయ నగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు. తర్వాత కళాశాలలో చేరి, 4ఏళ్ళ కోర్సును రెండేళ్లకే పూర్తి చేశారు. కొన్నాళ్ళు విజయ నగరంలో కచేరీలు చేసి స్వగ్రామం చౌటపల్లికి చేరుకుని, ఉత్సవాలలో, వివాహ తదితర సందర్భాలలో గాన కచేరీలు చేసి, పాఠాలు నేర్పారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, రెండేళ్ళు అలీపూర్ జైల్లో కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1944 మార్చి 4న తమ మేనకోడలు సావిత్రిని పరిణయమాడారు. తమ వివాహ సందర్భంలో స్వయంగా సంగీత కచేరీ చేశారు. అత్తవారి ఊరిలో సముద్రాల రాఘవాచారిని కలవగా, ఆయన సూచనపై, రెండు మాసాలు కచేరీలు చేసి, సమకూర్చుకున్న డబ్బుతో, అప్పు చేసి మద్రాసుకు చేరుకున్నారు. రాఘవాచారి ద్వారా నాటి సినీ ప్రముఖులైన చిత్తూరు నాగయ్య, బి.ఎన్.రెడ్డిల సమక్షంలో పాటలు పాడి, ప్రశంసాపాత్రు లైనారు. పానగల్ పార్కులో నిద్రిస్తూ సముద్రాల చొరవతో మద్రాసు రేడియో కేంద్రంలో లలిత సంగీత గాయకునిగా అవకాశం పొందారు. కొన్ని గీతాలు రచించి, స్వరకల్పన చేసి, స్టేషన్ ద్వారా పాడారు. తర్వాత కాలంలో భువన విజయం పేరుతో వాటిని గ్రంథస్థం గావించారు. సినిమాలలో చిన్నచిన్న వేషాలు వేసారు. ''స్వర్గసీమ'' చిత్రంలో తొలిసారి నాగయ్య, బి.ఎన్.రెడ్డిలు అవకాశం ఇవ్వగా, భానుమతితో పాడిన పాటకు 118 రూపాయల పారితోషికం పొందారు. భానుమతి రామకృష్ణలు తీసిన రత్నమాల చిత్ర సహాయ సంగీత దర్శకత్వ అవకాశం పొంది, తర్వాత బాలరాజు, మనదేశం లకు సంగీత దర్శకులైనారు. 1951లో విడుదలైన ''పాతాళ భైరవి'' ఘన విజయం ఘంటసాలకు ఎనలేని పేరు తెచ్చి పెట్టింది. మల్లీశ్వరి తర్వాత 1953లో దేవదాసు, 55లో అనార్కలి, 57లో మాయాబజార్ లాంటి హిట్ సినిమాలు ఘంటసాలను సాటిలేని మేటి గాయకునిగా నిలబెట్టాయి. 1970 వరకూ హీరో లకు, విలన్లకు, కమేడియర్లకు పాడిన ప్రతి పాటా మాస్టరుదే కావడంతో ఆయన సినీ సంగీత సామ్రాజ్యానికి మకుటం లేని మహారాజయ్యారు. 1970లో పద్మశ్రీ పురస్కారం గ్రహించారు. 71లో ఐరోపా, ఆమెరికాలలో ప్రదర్శనలు నిర్వహించారు. ఆరోగ్యం క్రమేపీ క్షీణించి చివరకు 1974 ఫిబ్రవరి 11న యావదాంధ్ర సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచి, స్వర్గస్తులైనారు. కరుణశ్రీ, జాషువా, మల్లాది రామకృష్ణశాస్త్రి వంటి వారి ప్రశంసలకు పాత్రులై, వారి రచనలను వీధి పాటలుగా, నూతన ఒరవడితో శైలితో పద్యాలుగా, సామాన్య జన బాహుళ్యానికి అందుబాటులోకి తెచ్చిన ఘనత మాస్టారుదే.

## తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి):**తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంతా చారి అని, తెలంగాణ నవ నిర్మాణంలో అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాగర్ కర్నూల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు, బుధవారం తెలంగాణ మలిదశ ఉద్యమం తొలి అమరవీరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా శ్రీకాంతాచారి చూపిన చొరవ ఉద్యమ స్ఫూర్తి పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జరుగుతున్న అడ్డంకులను ఉద్యమకారుడిగా గుర్తించిన శ్రీకాంత్ ఆచారి ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనకు బలిదానం చేసి అమరుడు అయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో శ్రీకాంతా చారి చిరస్థాయిగా నిలిచిపోతాడు అన్నారు.రాష్ట్ర సాధనలో శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాణ పోరాటానికి దిశా నిర్దేశంగా మారి ఎందరో ఉద్యమకారులను ముందుకు తీసుకు వెళ్లే విధంగా వాటర్ పడిందన్నారు. శ్రీకాంతాచారిని పూర్తిగా తీసుకొని యువత ఉద్యమంలో భాగస్వాములు కావడం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులుజెపి చారి, పాండు చారి, మన్యం చారి, ప్రతాప్ చారి, అరవింద్ చారి, కేశవా చారి, ప్రసాద్ చారి, సుగుణా చారి, వీర సత్యం చారి, కపిలవాయి శ్రీను, గోపి చారి, వేణు చారి, నరేందర్ చారి, రాజు చారి, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు, అభ్యర్థులు చట్టపరంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనండి

మీ భద్రత... మా బాధ్యత అండగా ఉంటాం!

జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు



అలంపూర్ ,డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి): మొదటి విడత నామినేషన్ ఉపసంహరణ నుంచి మూడో విడత నామినేషన్ ప్రారంభం వరకు కట్టుదిట్టమైన పర్యవేక్షణలో గద్వాల జిల్లా వున్నదని ఎస్పీ శ్రీనివాస రావు అన్నారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ, మూడో విడత నామినేషన్ ప్రారంభ ప్రక్రియ ఒకేరోజు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు జిల్లా ప్రజలను, అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శాంతియుతంగా, నమ్మకంగా, చట్టపరంగా ఎన్నికలలో పాల్గొనాల్సిందిగా కోరారు. ఇట్టి ప్రక్రియలో మీ భద్రత కు మాదే బాధ్యత ఎక్కడైనా ఎవరైనా ఒత్తిడికి గురి చేస్తే ఫిర్యాదు చేయండి అండగా ఉంటాము అని తెలిపారు.ఇటిక్యాల, ఎర్రవల్లి, అల్లంపూర్, మానవపాడు, ఉండవెల్లి గ్రామాల్లో మూడో విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కావడంతో ఎన్నికల వాతావరణం మరింత చురుకుగా మారింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఎర్రవల్లి పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, ఉద్రిక్తత లేమీ లేకుండా కొనసాగాలని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ అని, అభ్యర్థులు భయం లేకుండా – ఒత్తిడి లేకుండా – స్వేచ్ఛగా తమ హక్కులను వినియోగించుకోవడం పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా మొదటి విడత నామినేషన్ల ఉపసంహరణకు ఈరోజే చివరి తేదీ కావడంతో, ఎవరి మీదా ఒత్తిడి లేదా బలవంతం చేయరాదని పోలీసులు హెచ్చరించారు. ఎవరు అభ్యర్థులను బెదిరించడం, ఆపడం, ఒత్తిడి చేయడం వంటి చర్యలు చట్టపరంగా తీవ్రమైన నేరమని స్పష్టంగా చెప్పారు. అభ్యర్థులు లేదా వారి కుటుంబ సభ్యులపై ఎవరైనా ఒత్తిడి చేస్తే, బెదిరిస్తే లేదా ఉపసంహరణకు బలవంతం చేస్తే వారు తక్షణం సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు, వెంటనే చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఎస్పీ తెలిపారు.

# 6న అఖిలభారత పాపిస్టూ వ్యతిరేక సదస్సు

–సామాజిక, ప్రజా విద్యార్థి, సంఘాలు




హనుమకొండ, డిసెంబరు 03 (వుదయం జిల్లా ప్రతినిధి) : దేశం నేడు సంక్లిష్టమైన పరిస్థితుల్లో ఉంది, మోడీ పాలనలో కార్పొరేట్ అనుకూల నయా ఉదారవాద విధానాల కింద నలిగిపోతూ సి ఏ ఏ ఎన్ ఆర్ సి విధానాలను తీసుకువచ్చి ప్రజల మధ్య మత విద్వేష పూరిత కార్యాచరణను తీసు కు వస్తూ కార్యక్రమం తీసుకువస్తూ ఆర్ఎస్ఎస్ యొక్క సైదానిక మారదు కార్యక్రమం తీసుకువస్తూ ఆర్ఎస్ఎస్ యొక్క సైదానిక మారదుఆర్ఎస్ఎస్ యొక్క సైద్ధాంతిక మార్గదర్శకం ప్రవేశ పెట్టి మనస్మృతిని మను నియమాలని వారు అనుకున్న ప్రకారం భారతదేశంలో సాగిస్తుంది పేద ప్రజల్ని విభజిస్తూ పాలిస్తుంది కార్పొరేట్ ప్రపంచీకరణ విధానాలను తమకు అనుకూలంగా మనసుకుంటుంది ఇలాంటి సందర్భంలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉంది కావున ఈనెల డిసెంబర్ 6న హైదరాబాద్ ఎల్బీనగర్లో జరిగే అఖిలభారత ఫారెస్ట్ వ్యతిరేక సదస్సును విజయవంతం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో చారువాక రాష్ట్ర అధ్యక్షులు సైంటిఫిక్ స్టడీ ఫోరం, మండల కుమారస్వామి టీయూసీఐ అనుమకొండ కన్వీనర్, ప్రవీణ్ కుమార్ భారత్ బచావో నాయకులు, గద్దం శరత్ సి పి యు ఎస్ ఐ డి బి ఎస్ వి వరంగల్ జిల్లా కార్యదర్శి, సంపత్ కుమార్ పిడిఎస్యు జిల్లా కమిటీ సభ్యులు , రాచర్ల బాలరాజు సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ కార్యదర్శి మరియు,గురుమిళ్ల రాజు సామాజిక కార్యకర్త, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ: 3 డిసెంబర్ 03 (వుదయం జిల్లా ప్రతినిధి) : నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామినేషన్ల ప్రక్రియను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం రోజున పరిశీలించారు. హనుమకొండ జిల్లాలో మూడో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన దామెర క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో దామెర, ల్యాదెళ్ళ గ్రామ పంచాయతీలకు, ఒగ్లాపూర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఒగ్లాపూర్, దమ్మన్నపేట గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరిస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఉన్న ఎలక్షన్ నోటీస్, రిజర్వేషన్ల జాబితాలను పరిశీలించారు. ఆర్వోలు, ఏఆర్వోలతో నామినేషన్ల ప్రక్రియ గురించి కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఏర్పాట్లను, నామినేషన్ల ప్రక్రియను ఎంపీడీవో కల్పన జిల్లా కలెక్టర్ కు వివరించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది, పోలీస్ భద్రత గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగానిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## భవిత కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగ దినోత్సవం

అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 3: (వుదయం ప్రతినిధి) అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు భవిత కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డా ప్రియాంక, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేనరికం పెళ్లిళ్లు చేసుకోవడం ద్వారా కొన్ని అవయవ లోపాలు కలుగుతాయని తెలియజేశారు. దివ్యాంగులు అనేక విషయాలలో అద్భుత ప్రతిభ కలిగి ఉంటారని మండల విద్యాశాఖాధికారి పేర్కొన్నారు. ఎర్రగుంట ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్ మాట్లాడుతూ దివ్యాంగులైన స్టీఫెన్ హాకింగ్స్, నికివిచుస్కి, సీతా రామచంద్రన్ లాంటి వారు ఆయా రంగాలలో రాణించారని గుర్తు చేశారు. రెండు రోజులుగా నిర్వహించిన దివ్యంగా క్రీడల్లో పాల్గొని విజేతలైన పిల్లలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు విద్యాశాఖ అందించిన ప్రత్యేక అభ్యసన కోట్లను కూడా ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డా. కే. కుమారి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వసుంధర, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లకవతు జయరాం, పిల్లల ప్రత్యేక రిసోర్స్ పర్సన్ శ్రావణ్, సి.ఆర్.పి. కె. శిరీష, ఉపాధ్యాయులు, దివ్యంగా పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం లో పాల్గొన్నా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం



దమ్మపేట డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట లో హరిహరాత్మజ పీఠం (అయ్యప్ప ఆలయం) వద్ద నారపోగు రాఘవులు స్వామి ఆహ్వానం మేరకు యిరుముడి కార్యక్రమం పాల్గొని అయ్యప్ప మాలధారుల నుండి ఆశిస్సులు అంధుకున్న అశ్వరావుపేట నియోజకవర్గ బి, ఆర్, ఎస్, పార్టీ నాయకులు సోయం వీరభద్రం ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పసుమర్తి రామభద్రం ,గురు స్వామి, అయ్యప్ప స్వాములు ,ఎలికె శ్రీను తధితరులు పాల్గొన్నారు

### కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా..? గుంతలో పడిన కారు, బైక్



గద్వాల్,డిసెంబర్ 3(వుదయం ప్రతినిధి):జిల్లా కేంద్రంలోని గద్వాల - అయిజ రహదారి మెలచెర్వు చౌరస్తాలో రోడ్డు పనుల్లో భాగంగా తవ్విన రోడ్డులో పిల్లిగుండ్ల కాలనీకి వెళ్లే ప్రధాన తాగునీటి పైప్ లైన్ పగిలింది. తవ్విన లోతైన గుంతలో నీరంతా చేరి రోడ్డు కనిపించకుండా మారింది. దీంతో వాహనదారులు గమనించకుండా వెళ్లడంతో ఒక కారు, ద్విచక్ర వాహనదారుడు ఆ గుంతలో పడిపోయారు. అక్కడే ఉన్న జెసిబి సహాయంతో కారును బయటకు తీశారు. మరో వ్యక్తి ద్విచక్ర వాహనంపై రాగా గుంతలో పడిపోయాడు. ద్విచక్ర వాహనాన్ని ఆ వ్యక్తిని బయటకు లాగారు. రోడ్డు పనుల్లో ఎలాంటి నివారణ చర్యలు చేపట్టకపోవడంతో వాహనదారులు ఇలా ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మల్దకల్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉండడంతో ఈ రహదారి గుండా రాకపోకలు పెరిగిపోయాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి ప్రమాదాలు జరగకుండా చూడాలిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

### బీఆర్ఎస్ పార్టీ బండి వెంకన్న సస్పెండ్



.ఖానాపురం, డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి):మండలంలోని అశోకనగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు బండి వెంకన్నను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నియమ నిబంధనలను పాటించని వారు ఎంతటి నాయకుడైనా పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయబడునని పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలుపుతూ, గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రతి గ్రామంలో సర్పంచ్ వార్డు సభ్యులను గెలిపె లక్ష్యంగా ముందుకు వెళ్లాలని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు తెలిపారు.

# దివ్యాంగులు ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

అలరించిన దివ్యాంగుల సాంస్కృతిక ప్రదర్శనలు




హనుమకొండ, డిసెంబర్ 03 (వుదయం జిల్లా ప్రతినిధి) : దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో జిల్లా మహిళా, శిశు,దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దివ్యాంగుల నుండి నేర్చుకోవాల్సిన చాలా విషయాలు మనకెంతో ఉన్నాయని, ఇక్కడ మీరు చేసిన ప్రదర్శనలతో తెలుస్తుందని పేర్కొన్నారు. ఏదో కావాలి అనుకునే మిగతా వారి కంటే ఉన్నంతలోనే మీరంతా ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ కార్యక్రమం ద్వారా తెలుస్తుందన్నారు. మిగతా వారితో దయ, కరుణ, సహానుభూతి, ఆత్మ గౌరవం, ఆత్మవిశ్వాసంతో ఉంటారని అన్నారు. ఇలాంటి లక్షణాలు అందరిలో ఉంటే ఇంకా ఎక్కువగా పరస్పర గౌరవం సమాజంలో ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. పెన్షన్లు, భవిత కేంద్రాలు, స్కాలర్ షిప్పులు, ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు, విద్యా, ఉపాధి, గృహ కల్పనలో దివ్యాంగులకు ప్రత్యేక కోటా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మనమున్న ఈ సమాజంలో మీరు కూడా ఎంతో ముఖ్యమైన భాగం అని పేర్కొన్నారు. సమాన గౌరవం ఇస్తే అందరికన్నా చాలా వేగంగా ముందుకు వెళ్తారనే ఉద్దేశంతోనే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చాలామంది ఎన్నో నైపుణ్యాలు కనబరిచారని, మంచి చిత్రకారులు, డాన్సర్లు సింగర్లు ఉన్నారని చెప్పారు. దివ్యాంగులు కృషి పట్టుదలతో రాణిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. దివ్యాంగుల సౌకర్యార్థం కోసం అంబేద్కర్ భవన్, కలెక్టరేట్ లో ర్యాంపు సౌకర్యం ఏర్పాటు చేయుటకు తక్షణ చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటామని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో దివ్యాంగ బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొంటారని తెలిపారు. దివ్యాంగులకు బ్యాంకు రుణాలు మంజూరు ఉంటుందన్నారు. దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలన్నారు. వేడుకలలో భాగంగా బన్ను, వికాస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, స్పందన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ముగింపు సందర్భంగా వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలతో పాటు మెడల్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో మేన శ్రీను, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఇసంపెల్లి జోనా, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ కె.అనిత రెడ్డి, విద్యా ఫౌండేషన్ చైర్మన్ బిల్ల మహేందర్, దివ్యాంగ సంఘం ప్రతినిధులు రాజు, శ్రీనివాస్, సిడిపివో విశ్వజ, ఎఫ్ఆర్వో రవి కృష్ణ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ సుమలత, తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ తో జరిగిన నష్టానికి కేంద్రం తక్షణ సహాయం అందించాలి

★ అమృత్ 2.0 కింద ప్రత్యేక నిధులు విడదల చేయాలి

★ రోడ్లు–డ్రైనేజ్ పునరుద్ధరణకు ప్రత్యేకంగా 100 కోట్లు మంజూరు చేయాలి

★ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

– వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



హనుమకొండ, డిసెంబరు 03 (వుదయం జిల్లా ప్రతినిధి) :వరంగల్ నగరంలో అక్టోబర్‌లో మొంథా తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలు, తుఫాను వల్ల కలిగిన భారీ నష్టంపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో జీరో అవర్‌లో గళమెత్తారు . గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 200 మిల్లీమీటర్లకు పైగా వర్షం కురవడంతో శివనగర్, ఎన్ఎన్‌నగర్, డీకేనగర్ సహా 45 కాలనీలు తీవ్రంగా మునిగిపోయాయని ఎంపీ వివరించారు.పోతన రోడ్, భద్రకాళి–పాలిటెక్నిక్ రోడ్, ములుగు రోడ్, బొండివాగు, పోచమ్మమైదాన్ 80 అడుగుల రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలతో నిండిపోయాయని, కొన్నిచోట్ల రహదారులు నదులుగా మారాయని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. ఆ సమయంలో ఒక గర్భిణిని ట్రాక్టర్‌లో తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. భారీ వర్షాల సమయంలో 1,200 మందిని 12 రిలీఫ్ క్యాంపులకు తరలించాల్సి వచ్చిందని ఎంపీ వెల్లడించారు. అమృత్–స్మార్ట్ సిటీల కింద చేపట్టిన డ్రైనేజీ పనులు 66% మాత్రమే పూర్తికావడంతో ఈ దుర్ఘటన మరింత పెరిగిందన్నారు. ఇది పూర్తిగా ప్రణాళికా వైఫల్యం అని వ్యాఖ్యానించారు. అమృత్ 2.0 కింద ప్రత్యేక నిధులు మార్చి 2026లోగా విడుదల చేయాలని, GWMC మౌలిక వసతులపై ఉన్నత స్థాయి ఆడిట్ ఆదేశించాలని, రహదారి పునర్నిర్మాణానికి 100 కోట్లు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కేంద్రాన్ని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు.హెరిటేజ్, స్మార్ట్ సిటీ అయిన వరంగల్ ప్రతి సంవత్సరం వర్షాలతో విధ్వంసం కాకుండా, కేంద్ర ప్రభుత్వం శాశ్వత పరిష్కార దిశగా మౌలిక వసతులు కల్పించాలని ఎంపీ డా.కడియం కావ్య కోరారు.

# కాసోజు శ్రీకాంతాచారి ఘన నివాళులు అర్పించిన ఉద్యమకారులు

అమరుల తగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి



పెద్దపల్లి డిసెంబర్ 03–(వుదయం ప్రతినిధి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి గారి 16వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఫోటోకి పూలమాల వేసి , కోవత్తులతో ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన త్యాగధనులు ఎందరో అని మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంతచారి మరణం యావత్ దేశాన్ని ఆలోచింపజేసింది అని అన్నారు... తెలంగాణ ఉద్యమం అనగానే మొదట గుర్తుకొచ్చేది అమరుల త్యాగం అని ప్రపంచ చరిత్రలో ఎక్కడా జరుగని విధంగా ఈ తెలంగాణ ప్రాంత విముక్తి కోసం ,తమ ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటం చేసిన చరిత్ర ఈ తెలంగాణ గడ్డది అని కొనియాడారు... గౌరవ ముఖ్యమంత్రి అరి రేవంత్ రెడ్డి గారు ఉద్యమకారులను గుర్తించి , ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి అని విధాల ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని కోరారుఈ కార్యక్రమంలో సబ్బెడ చంద్రకళ , గోగుల రాజిరెడ్డి ,డా.మంద భాస్కర్ యాదవ్ ,తాడూరి శ్రీమన్ , దామ సదయ్య , సిలివేరి సుధాకర్ ,బొర్ల ధనంజయ్ , తీట్ల మల్లేశం ,ములుగురి నర్సయ్య ,చంటి నరసక్క , ఎండి ఖతిజ , గడ్డం లక్ష్మి , పద్మ తదితరులు పాల్గొన్నారు...

## పొనకల్ సర్పంచ్ బరిలో త్రిముఖ పోటీ



జన్నారం, డిసెంబర్ 3(వుదయం విలేకరి) పొనకల్ సర్పంచ్ బరిలో ముగ్గురు అభ్యర్థులు నిలిచారు. స్థానిక ఎన్నికలకు సంబంధించి బుధవారం నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులు మిగిలారని అధికారులు తెలిపారు.సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేసిన జక్కు సుష్మ భూమేష్, సులువ లక్ష్మీ జనార్ధన్,దర్శనాల అనసూయ బరిలో మిగలగా,పలువురు అభ్యర్థులు వార్డు స్థానాలలో పోటీపడుతున్నారు.దీంతో సర్పంచ్ బరిలో త్రిముఖ పోటీ జరిగే అవకాశం ఏర్పడింది. కాగా పొనకల్ పీఠంపై కూర్చునే మహారాణి ఎవరో 11వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.

## బిజెపిలో చేరిన మాజీ ఎంపీటీసీ కుమారుడు



జన్నారం, డిసెంబర్ 3(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని ఇంధనపల్లి మాజీ ఎంపీటీసీ కుమారుడు బిజెపి పార్టీ లో చేరారు.ఆ గ్రామ బిజెపి అధ్యక్షులు బుద్దే రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రోజున మాజీ ఎంపీటీసీ కుమారుడు మంతుర్తి హనుమండ్లు కు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బుద్ధే రాజకుమార్, మెంగాణీ రాజమద్లు, కొండా మల్లేష్, వంగపల్లి సురేష్,చుంచు వినయ్,వి.శ్రీకాంత్, కంటెమ్ సాయి, కల రాజు, గడ్డం పవన్, మల్యాల తిరుపతి, కాల్వ శివ, వి.అరవిందు,నల్లెపు కృష్ణ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు...



కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల మున్సిపాలిటీలో దివ్యాంగుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ జి రవీందర్ విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు వికలాంగుల కొత్త సంఘాలు ఏర్పాటు చేయడం జరిగింది బ్యాంకు లోన్ స్ట్రీట్ వెండర్స్ లోన్ ముద్ర లోన్స్ అందజేశారు ఇందుకు వివిధ వార్డుల నుండి దివ్యాంగులు విచ్చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో పాటు టిఎంసి సీఈవోలు ఆర్పీలు దివ్యాంగులు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సైబర్ సెక్యూరిటీ పై అవగాహన సదస్సు




హనుమకొండ, డిసెంబరు 03 (వుదయం జిల్లా ప్రతినిధి) :స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండలో సైబర్ జాగరూకత దివస్ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి హన్మకొండ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏ. సి. పి.) పి. నరసింహ రావు ముఖ్య అతిథి గా విచ్చేసి విద్యార్థినులకు వివిధ రకాల సైబర్ నేరాల ను ఉదహరిస్తూ సెక్యూరిటీ అప్రమత్తత పై చాలా విలువైన సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సుబేదారి సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ టి. మహేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ టి. సుమన్ , సబ్ ఇన్స్పెక్టర్ డి.వి.ఫణి, సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణవేణి పాల్గొని విద్యార్థినులకు రోజువారి జీవితం లో సైబర్ నేరస్థుల వల లో చిక్కుకోకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి మరియు అనుకోని సంఘటనలు సంభవిస్తే పోలీస్ అధికారులను ఎలా సంప్రదించాలి మరియు సైబర్ సెక్యూరిటీ హెల్ప్ లైన్ ఎలా వినియోగించుకోవాలి మొదలైన విషయాల పై విలువైన సమాచారం అందించారు. కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ పింగిళి కళాశాల విద్యార్థినులు సైబర్ సెక్యూరిటీ కి సంబంధించిన జాగ్రత్తలు తాము తీసుకుంటూ సామాజిక బాధ్యత గా తమ కుటుంబ సభ్యులకు మరియు చుట్టుపక్కల ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే తమ కళాశాల కు వచ్చి విద్యార్థినులకు సైబర్ సెక్యూరిటీ అప్రమత్తత పై అమూల్యమైన అవగాహన కల్పించిన ఏసీపి పి. నరసింహ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. సుహాసిని ఎన్ సి సి కేర్ టేకర్ ఆఫీసర్ డా. సువర్ణ, కళాశాల అధ్యాపక బృందం, ఎన్ సి సి క్యాడెట్స్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సునీత



ఖానాపురం, డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి) మండలంలోని బుధరావుపేట గ్రామ శివారులోని మోడల్ స్కూల్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పెరక సునీత తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దివ్యాంగులను ప్రేమ అనురాగాలతో చేరదీయాలని దివ్యాంగులను చూసి అసహ్యించుకోవద్దని విద్యార్థులకు ప్రజలకు ఉపాధ్యాయ బృందానికి ప్రిన్సిపల్ తెలుపుతూ, చదువుకున్న దివ్యాంగులను ఉపాధ్యాయులుశాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందము విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తీర్మాలయపల్లి గ్రామంలో పశువుల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



రాయపర్తి డిసెంబర్ 3(వుదయం ప్రతినిధి) :మండలం తీర్మాలయపల్లి గ్రామంలో పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో, జాతీయ సేవా పథకం ఎన్ ఎస్ ఎస్ భాగస్వామ్యంతో తీర్మాలయపల్లిలో నిర్వహించిన బృహత్తర ఉచిత పశువైద్య చికిత్స శిబిరం రైతులకు చేయూతగా నిలిచింది. పశుసంవర్ధక శాఖ వరంగల్, కారస్, సంస్థలు ఈ కార్యక్రమానికి కీలక సహకారం అందించాయి.ఈ శిబిరంలో మొత్తం 240 పశువులకు ప్రత్యేక వైద్య సేవలు అందించబడ్డాయి.40 ఆవులు, 75 గేదెలు, 105 మేకలు మరియు గొర్రెలు మరియు 20 కోళ్లకు శిబిరంలో చికిత్స మరియు నట్టల నివారణ మందులు , గర్భ నిర్ధారణ పరీక్షలు, అవసరమైన మందుల పంపిణీ పూర్తిగా ఉచితంగానిర్వహించారు.అనిస్ట్రస్, రిపీట్ బ్రీడింగ్, జనన సంబంధిత సమస్యలు, గాయాలు, సంక్రామక వ్యాధుల వంటి అనేక సమస్యలకు నిపుణులు సమర్థవంతమైన సేవలు అందించారు.ఈ శిబిరంలో గేదెలల్లో రిల్లా ఆపరేషన్లు నిర్వహించబడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ శస్త్రచికిత్సల ద్వారా గేదెల ఆరోగ్య సమస్యలకు తక్షణ మరియు సమర్థవంతమైన పరిష్కారం అందింది., అధిక పాల దిగుబడి కోసం రైతులు పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులపై నిపుణులు విలువైన సూచనలు అందించారు.శిబిరంలో మామునూరు పశువైద్య కళాశాల నుండి మొత్తం 31 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొని, పశువైద్య సేవలలో విలువైన ప్రాక్టికల్ అనుభవాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. ఎం. శ్రీనివాస్ రెడ్డి . మండల పశువు వైద్యాధికారి డాక్టర్ శృతి . సాగి రాజు. జ్యోతి. అనిల్ కుమార్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ఆఫీసర్లు. ఎస్. వంశీ కృష్ణ, .రాజశ్రీ,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పశు వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# ధర్నా కు తరలిన జర్నలిస్టు నాయకులు




హనుమకొండ, (వుదయం జిల్లా ప్రతినిధి) : జర్నలిస్టుల సమస్యల సాధనకు టీయుడబ్ల్యూజె (ఐజేయూ) ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన మహా ధర్నాకు బుధవారం హనుమకొండ జిల్లా నుండి భారీగా జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఉదయం 7 గంటలకు హనుమకొండ హరిత కాకతీయ హోటల్ నుండి బయలుదేరి హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల కార్యాలయంకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. హనుమకొండ జిల్లా నుండి తరలి వెళ్లిన వారిలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ) రాష్ట్ర హౌసింగ్,వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్,కంకనాల సంతోష్, జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య,కోశాధికారి బోళ్ల అమర్, యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నల్లాల బుచ్చిరెడ్డి,నార్లగిరి యాదగిరి డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్,సిహెచ్ సోమనర్సయ్య, ఎం. రాజేంద్ర ప్రసాద్, సాయిరాం,వలిశెట్టి సుధాకర్,కె.దుర్గా ప్రసాద్, ఎండి నయీం పాషా,శ్రీహరి రాజు, బి. విజయ్ రాజ్,యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనందొరికిన సొమ్మును అప్పగించిన విద్యార్థులు




హనుమకొండ, డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) : హనుమకొండనగరంలోని పెగడపల్లి డబ్బాలు జంక్షన్ లో నిజాయితీకి ప్రతీకగా ఇద్దరు విద్యార్థులు నిలిచారు. ఏకశిల ఉన్నత పాఠశాలలో చదువుతున్న పూజిత, లిథివిక్ అనే బాలబాలికలు తాము బడికి వెళ్లే ప్రాంతములోని రహదారిపై రూ. 400 నగదును గుర్తించారు. ఆ మొత్తాన్ని ఏమాత్రం ఆలోచించకుండా అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రమేష్ గంగాధర్ కు అప్పగించారు. డబ్బు చిన్నదైనా, పెద్దదైనా నిజాయితీగా ఉండడమే ముఖ్యమని గుర్తించిన విద్యార్థుల ధర్మాన్ని కానిస్టేబుల్ అభినందించారు. విద్యార్థులు అప్పగించిన సొమ్మును పోలీసు స్టేషన్‌లో జమ చేస్తానని ఆయన తెలిపారు. విద్యార్థులు పూజిత, లిథివిక్‌ల నిజాయితీని అందరూ ప్రశంసిస్తున్నారు.

# ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం




జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 03(వుదయం జిల్లా ప్రతినిధి):మహాదేవపూర్ మండల కేంద్రంలోని భావిత కేంద్రంలో బుధవారం మండల విద్యాధికారి బాల్య ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ వైకల్యం శరీరానికి కానీ మనసుకు కాదని అన్నారు. శారీర వైకల్యం కలిగిన ప్రోత్సహిస్తే అందరిలా ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని వారిలో నినైపర్ణాలను గుర్తించి మెరుగుపరచడం మన బాధ్యతగా భావించాలని అన్నారు. అనంతరం ఐ ఈ ఆర్ పి నరేష్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ వైకల్యం అభివృద్ధికి అడ్డు కాదని పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నతంగా ఎదగవచ్చని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి మహేష్ తిరుపతి కళ్యాణి సుధారాణి తదితరులు పాల్గొన్నారు

## కొండూరులో కాంగ్రెస్ పార్టీ కి షాక్..



రాయపర్తి డిసెంబర్ 3( వుదయం ప్రతినిధి): మండలం కొండూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ చిర్ర. ఉపేంద్ర, ప్యాక్స్ డైరెక్టర్ ఆవుల కేశవరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కర్ర ప్రవీణ్ రెడ్డి, వడ్డెర సంఘం నాయకుడు రాపోలు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి,ఉపేందర్ మండల, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీసీ చే పింగళి కళాశాలకు చెందిన అంతర్జాతీయ పరిశోధన గ్రంథావిష్కరణ



హనుమకొండ, డిసెంబరు 03 (వుదయం జిల్లా ప్రతినిధి) : పింగళి కళాశాలలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సుకు సంబంధించిన పరిశోధన పత్రాలను అంతర్జాతీయ పీర్–రివ్యూడు జర్నల్‌లో ప్రచురించిన ప్రత్యేక గ్రంథాన్ని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పింగళి ప్రభుత్వ కళాశాలను ఆయన అభినందించారు.మొదటి వాల్యూమ్‌ను 65 పరిశోధన పత్రాలతో సెప్టెంబర్ నెలలో ఆవిష్కరించగా, రెండవ వాల్యూమ్‌ను 55 పరిశోధన పత్రాలతో అంతర్జాతీయ పీర్–రివ్యూడు జర్నల్‌లో తాజాగా విడుదల చేసినట్లు చీఫ్ ఎడిటర్ డాక్టర్ పెండ్యాల రాజిరెడ్డి తెలిపారు.వాణిజ్యం మరియు నిర్వహణ రంగాల్లో రూపురేఖలను పునర్నిర్మించడంలో కృత్రిమ మేధస్సు పోషించే పాత్రను అర్థం చేసుకోవడంలో ఈ పరిశోధన పత్రాల సంకలనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు వినియోగం వాణిజ్యం–నిర్వహణ రంగాల్లో సృష్టించే అవకాశాలు, సవాళ్లు, అలాగే విధాన పరమైన నిర్ణయాల రూపకల్పనలో దాని ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ ప్రచురణల ప్రధాన లక్ష్యమని చీఫ్ ఎడిటర్ డాక్టర్ పెండ్యాల రాజిరెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. సుహాసిని, IQAC కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, అడిషనల్ కంట్రోలర్ డాక్టర్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు.

# బాలునాయక్ తండ గ్రామ సర్పంచ్ గా భూక్య శ్రీదేవి సమ్మయ్య నాయక్



రాయపర్తి డిసెంబర్ 3: వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని బాలు నాయక్ తండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య శ్రీదేవి సమ్మయ్య నాయక్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భూక్య లక్ష్మణ్ పార్టీ నుండి విత్ డ్రా చేసుకోగా ప్రత్యర్థి నీ గ్రామస్తులంతా కలిసి గ్రామ సర్పంచ్ గా భూక్య శ్రీదేవి సమ్మయ్య నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామములో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తూ గ్రామములో మంచి పేరు సంపాదించుకున్న భూక్య శ్రీదేవి సమ్మయ్య నాయక్ గా సేవ కార్యక్రమాలు చేపడుతుండగా గ్రామస్తులంతా ఏకమై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని విత్ డ్రా చేయించి గ్రామాభివృద్ధికి తండావాసులందరూ సర్పంచ్ శ్రీదేవి సమ్మయ్య నాయక్ మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా శ్రీదేవి సమ్మయ్య నాయక్ మాట్లాడుతూ తండాలో మంచినీటి సౌకర్యం రోడ్లు పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తూ మండలంలో ఆదర్శ తండాగా నిర్మాణం చేపడతానని ప్రజలకు హామీ ఇచ్చారు. నాకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఓటర్కి ప్రజలకి నాయకులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

# పోలీస్ చెక్ పోస్ట్ ను సందర్శించిన ఎన్నికల అబ్జర్వర్ మాయాదేవి



ఖానాపురం, డిసెంబర్ 3 వుదయం ప్రతినిధి గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భం గా మండలంలోని వేపచెట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను ఎన్నికల అబ్జర్వర్ బాల మాయదేవి సందర్శించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎన్నికల అధికారి ఆర్డీవో ఉమారాణి, మండల ఎన్నికల అసిస్టెంట్ అధికారి ఎంపీడీవో వనపర్తి అద్వైత, మండల ఎన్నికల నోడల్ ఆఫీసర్ తాహసిల్దార్ నంగునూరి రమేష్, ఎస్ఐ రఘుపతి, ఎంపీఓ సునీల్ కుమార్ తోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 03 (వుదయం జిల్లా ప్రతినిధి): రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మహాదేవపూర్ పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి అన్నారు బుధవారం వుదయం పత్రికలో ధాన్యం కొనుగోలులో దళారులదే హవా అనే కథనం ప్రచురణ కావడంతో స్పందించిన మహాదేవపూర్ పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ మహాదేవపూర్, పలిమెల మండలాల రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలంగాణ ప్రభుత్వం వరిధాన్యంకు మద్దతు ధర సన్న రకానికి : రూ 2389/– దొడ్డు రకానికి : రూ 2369 చెల్లిస్తుందని సన్న రకం వరి ధాన్యమునకు రూ 500 బోనస్ కూడా చెల్లిస్తుందని అన్నారు రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రములలో మాత్రమే ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం చెల్లిస్తున్న మద్దతు ధర పొందాలని అన్నారు ఈ ప్రాంతంలో దళారుల ఆగడాలు అరికట్టేందుకు సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునే విధంగా కార్యచరణ చేపడతామని అన్నారు.

# గర్భిణీ స్త్రీలకు నమ్మకం కలిగించేలా సేవలందించాలి



హనుమకొండ, డిసెంబరు 03 (వుదయం జిల్లా ప్రతినిధి) : గర్భిణీ స్త్రీలకు నమ్మకం కలిగించేలా వారికి సేవలందించాలని హనుమకొండ డీఎంహెచ్ఓ ఏ అప్పయ్య అన్నారు.ప్రతి బుధవారం నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల కేంద్రాలలో గర్భిణీస్త్రీలు ,పిల్లలకు టీకాలు ఇప్పించడంతోపాటు గర్భిణీ స్త్రీలు పిల్లలకు సంబంధించి పోషకాహారం ఇతర జాగ్రత్తలు వివరించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ,హనుమకొండ డాక్టర్ ఏ అప్పయ్య సూచించారు.ఈ రోజు లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎనిమిది సెంటర్లకు గాను గాంధీనగర్ అంగన్వాడి సెంటర్,గోపాలపూర్ వార్డ్ ఆఫీస్ , గణేష్ నగర్ అంగన్వాడి సెంటర్ లో నిర్వహిస్తున్నటువంటివ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. ప్రతి సెంటర్లో వ్యాక్సినేషన్ కోసం ఉన్నటువంటివద్యూ లిస్టును, అలాగే అందులో ఎంత మందికి వ్యాక్సినేషన్ చేశారు , వారికి తెలియజేయవలసిన ఫోర్ కీ మెసేజెస్, ఏ ఈ ఎఫ్ ఐ కిట్ లను , కోల్డ్ చైన్ మెయింటైన్ చేస్తున్నారా పరిశీలించడం జరిగింది. ఈ సెంటర్లలో 26 మందికి గాను 35 జోకులు ఇవ్వడం జరిగింది. గర్భిణిగా నమోదు అయిన పుటి నుంచి వారికి అన్ని జాగ్రత్తలు వివరించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా గర్భిణీ స్త్రీలకు నమ్మకం కలిగించేలా వారికి సేవలందించడంతోపాటు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా తమకు కొత్త హబ్ కట్టర్లు మరియు వ్యర్థాల నియంత్రణ కోసం రెడ్, బ్లాక్ బ్యాగులను అందజేయాలని డి ఎం హెచ్ ఓ కు విజ్ఞప్తి చేయగా త్వరలోనే అందిచేలా చూస్తానన్నారు. గోపాల్పూర్ లో ప్రైవేట్ క్లినిక్ తనిఖీ గోపాల్పూర్ లోని మహి మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ను స్థానిక వైద్యాధికారి డాక్టర్ హైదర్ తో కలిసి తనిఖీ చేశారు. ఆసుపత్రికి ఉన్నటువంటి అనుమతి పత్రాలను తనిఖీ చేశారు. అలాగే కంట్రోల్ అథారిటీ వారు జారీ చేసిన ఆదేశాల మేరకు మెడికల్ షాపులలో ఎంటీపి కిట్లను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మకూడదని, వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు.

# సర్పంచ్ అభ్యర్థిగా తెర పైకి వచ్చిన చల్ల రమణ తిరుపతి రెడ్డి పేరు.?



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 03(వుదయం జిల్లా ప్రతినిధి):చాలాకాలం తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో మూడో విడతలో ఎన్నికలు జరిగే విధంగా అభ్యర్థుల వద్ద నుండి అధికారులు నామినేషన్ దరఖాస్తులను బుధవారం స్వీకరించే కార్యక్రమం చేపట్టారు ఇదిలా ఉంటే మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ గా జనరల్ మహిళ రిజర్వేషన్ కావడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ జెడ్పిటిసి లు హసీనా భాను అక్బర్ ఖాన్, గుడాల అరుణ శ్రీనివాస్, మహాదేవపూర్ సర్పంచ్ గా పోటీ చేసేందుకు గత వారం రోజుల నుండి ముమ్మరంగా ప్రచారం చేసుకుంటూ ప్రజలను కుల సంఘ నాయకులను పార్టీ పార్టీ కార్యకర్తలతో సర్పంచ్ గా పోటీ చేసేందుకు బరిలో ఉన్నానని సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రచారంలో నిమగ్నమయ్యారు ఇదిలా ఉంటే హసీనాబాను అక్బర్ ఖాన్, గుడాల అరుణ శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ని ఆశిస్తూ ఉండడంతో స్థానిక ప్రజలతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులు ఎవరికో అనే చర్చలు జరుగుతున్నాయి. మాజీ ఎంపిటిసి చల్ల రమణ తిరుపతి రెడ్డి పేరు తెరపైకి రావడంతో మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులు ఎవరికి వరించునో నని స్థానికంగా చర్చలు జరుగుతున్నాయి మహాదేవపూర్ సర్పంచ్ టికెట్ కోసం ఇద్దరు అభ్యర్థులు పోటాపోటీగా ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండే చల్ల రమణ తిరుపతి రెడ్డి కు ఆదేశాలు రావడంతోనే తన అనుచరులు కార్యకర్తలతో చర్చించి అభిప్రాయాలు స్వీకరించి గ్రామంలో మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు.

# హిందువులకు బేషరతుగా సీఎం క్షమాపణ చెప్పాలి.. బిజెపి నేత కొయ్యల ఏమాజి డిమాండ్



వుదయం, డిసెంబర్3 (బెల్లంపల్లి ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ హిందువులను హిందు దేవుళ్లను అవమానించే కార్యాచరణగా పెట్టుకొన్నట్లుందని బీజేపీ నేత కొయ్యాల ఏమాజి విమర్శించారు. హిందూ దేవుళ్ళను కించ పరుస్తూ ఎగతాళి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్ హైందవ జాతికి క్షమాపణ చెప్పాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. బుధవారం బెల్లంపల్లిలో ఆయన వ్యాఖ్యలకు నిరసనగా సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. తాండూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా కొయ్యల ఏమాజి మాట్లాడుతూ.. పెళ్లి కాని వారికి ఒకరు, తాగే వారికి ఒకరు, పప్పు అన్నం తినే వారికి ఒకరు ఇలా ఎంత మంది దేవతలు ఉంటారని అవమాన పరుస్తూ ఎగతాళి చేయడం తన స్థాయిని మరిచి మాట్లాడారని అన్నారు. హిందువుల ఓట్లతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదని విమర్శించారు. గతంలో హిందుగాల్లు బొందుగాళ్లు అని నోరు జారిన కేసిఆర్ ను ప్రజలు బొంద పెట్టారని, నీకు కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి, తాండూరు మండల అధ్యక్షులు భరత్ కుమార్, సీనియర్ నాయకులు పులగం తిరుపతి, శేషగిరి, కృష్ణదేవరాయలు, జిల్లా కౌన్సిల్ శ్రవణ్ కుమార్, పుట్ట కుమార్, నర్సింగ్, సంగీత, కళావతి, సుమ, నవీన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# అంగవైకల్యం శారీరకమే కానీ మానసికం కాదు అదనపు కలెక్టర్



పెద్దపల్లి , డిసెంబర్ -03(వుదయం ప్రతినిధి) అంగవైకల్యం శారీరకమే కానీ మానసికం కాదు అని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలో అదనపు కలెక్టర్ డి. వేణు పాల్గొన్నారు. అదనపు రెవిన్యూ కలెక్టర్ డి.వేణుమాట్లాడుతూ దివ్యాంగులు మనో ధైర్యంతో జీవితంలో ఉన్నత శిఖరాలు సాధించే దిశగా పని చేయాలని, జీవితంలో ఎదిగేందుకు అంగవైకల్యం అడ్డం కావద్దని, పట్టుదలతో, ఆత్మస్థైర్యంతో అంగవైకల్యాన్ని జయించాలని, దానికి అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాలలో రిజర్వేషన్లు, వసతులను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, దివ్యాంగులకు న్యాయపరమైన సహాయం అందించేందుకు జిల్లా లీగల్ సెల్ అథారిటీని ఉపయోగించుకుని న్యాయ సహాయం పొందాలని, ప్రతి దివ్యాంగులు సదరం క్యాంప్ హాజరై క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.దివ్యాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మానసికంగా దివ్యాంగులు అనే భావన నుంచి దూరంగా ఉండాలని, సామాన్యులతో పాటు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నారని, ప్రపంచ అందుల క్రికెట్ కప్ పోటీలలో విజయం సాధించి భారతదేశానికి ప్రపంచ క్రికెట్ కప్ అందించారని, పారాలింపిక్ ఒలంపిక్స్ క్రీడలలో కూడా రాణిస్తున్నారని అన్నారు.దివ్యాంగులు ఏకాగ్రతతో ఓపికతో పనులు సాధించే దిశగా కృషి చేయాలని విఫలం చెందితే నిరాశ చెందకుండా మళ్లీ కృషి చేయాలని తెలిపారు.లోపాన్ని మరిచి పట్టుదలతో దివ్యాంగులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని , పట్టుదలతో ఉండాలని ఎవరికి తీసుపోకుండా మంచి నైపుణ్యంతో దివ్యాంగులు ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ లీగల్ లీడ్, ఎన్. శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్, భాను ,జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ ,డి.ఎం హెచ్. ఓ. డాక్టర్ వాణిశ్రీ, అడిషనల్ డిఆర్డిఏ శ్రీనివాస్, సూపరిండెంట్ రాజయ్య, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణ లత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు, బాలింతలకు వరంగా అమ్మఒడి 102 వాహనాలు



జగిత్యాల డిసెంబర్ 03(వుదయం విలేఖరి):గర్భిణులకు, బాలింత మహిళలకు వరంగా అమ్మఒడి వాహనాలు పనిచేస్తున్నాయి.జిల్లా వ్యాప్తంగా 6 వాహనాల ద్వారా సేవలు అందిస్తున్నాయి.గర్భిణులు ఇంటి నుండి ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు,చికిత్స అనంతరం వారి గమ్య స్థానాలకు చేర్చడం ప్రధాన ఉద్దేశంతో ప్రభుత్వం అమ్మఒడి పథకాన్ని తీసుకొచ్చింది. ఇందులో భాగంగానే జిల్లాకు 6 అమ్మఒడి వాహనాలను ప్రభుత్వం కేటాయిం చింది.ఈ వాహనాలు జిల్లాలోని మాతా శిశు ఆసుపత్రి,సహా వివిధ కమ్యూనిటీ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అనుసంధానంగా నిర్వహి స్తున్నారు. 102 ద్వారా అందించే సేవలుమహిళలు గర్భం దాల్చిన నుండి ప్రసవం అయ్యే వరకు ప్రతి నెల వారి ఇంటి నుండి దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లడం, వైద్య పరీక్షల అనంతరం వారి ఇంటి వద్ద దిగబెట్టడం,అలాగే ప్రసవం అయ్యాక తల్లి,బిడ్డలను క్షేమంగా ఇంటికి చేర్చడం,పుట్టిన పిల్లలకు వివిధ నెలలలో టీకాల కోసం ఆసుపత్రి కి తీసుకెళ్లడం ద్వారా మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుంది. 102 సేవలపై మరింత దృష్టి జిల్లా వ్యాప్తంగా అమ్మఒడి పథకం ద్వారా 102వాహనాల సేవలను గర్భిణులు, బాలింతలను సురక్షి తంగా ఇంటి వద్ద నుండి ఆసుప త్రికి తీసుకెళ్లి ఇంటి వద్ద దిగపెట్ట డం జరుగుతుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. డా.ప్రమోద్ కుమార్ జిల్లా వైద్యాధికారిజిల్లా వ్యాప్తంగా 6 వాహనాల ద్వారా ఎంతో మంది గర్భిణులను, బాలింతలకు వారి గమ్య స్థానాలకు చేర్చడం జరిగింది. ప్రజలు అమ్మఒడి ఉచిత 102వాహనాలను సద్వినియోగం చేసుకోవాలి. ఎన్ జనార్ధన్ 102 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయి, గర్భిణులు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోకుండా అమ్మఒడి 102 ఉచిత రవాణా సేవలనుఅందిస్తున్నాయి.తద్వారా మాత శిశు మరణాల రేటును తగ్గించడం ఈ సేవ ముఖ్య ఉద్దేశం ఆశోద ఐలయ్య 102 జిల్లా మేనేజర్జగిత్యాల జిల్లాలో అమ్మఒడి వాహన సిబ్బంది ఫోన్ చేసిన వెంటనే అంబులెన్స్ వాహనం తో వచ్చి గర్భిణీలను జాగ్రత్తగా పరీక్షలకు ఆసుపత్రికి తీసుకెళ్లి సురక్షి తంగా ఇంటివద్ద వదిలి వస్తున్నారని సిబ్బంది పనితీరుపై సుముఖత వ్యక్తం చేశారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ వ్యక్తి మృతి

ధర్మపురి డిసెంబర్ 03(వుదయం విలేకరి): రెండు ద్విచక్ర వాహనాలు ఢీ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలం లోని తిమ్మపూర్ గ్రామ శివార్లలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం రెబ్బనపల్లి గ్రామానికి చెందిన కుసనపల్లి మురళి(48) అను వ్యక్తి జగిత్యాలలో సుతారి పని చేసుకుంటూ జీవిస్తాడు. డిసెంబర్ 1 న సుతారీ మీటింగ్ నిమిత్తము రెబ్బనపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపంలోకి రాగానే పొలాల నుండి ఒక వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో అతివేగంగా జాగ్రత్తగా వచ్చి మురళి వాహనమైన బజాజ్ డిస్కవరీ బండికి ఢీకొన్నాడు. వెంటనే మురళిని హుటాహుటిగా చికిత్స నిమిత్తం జగిత్యాలకు తరలించారు. అక్కడనుండి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ డిసెంబర్ 3 న మృతి చెందాడు. మురళి భార్య కుసున పల్లి గంగ ఫిర్యాదు మేరకు ధర్మ పురి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైజి మహేష్ తెలిపారు.

# ఎన్నికల భద్రతపై జిల్లా పోలీసుల సిద్ధతను పరిశీలించిన డి.ఐ.జి. చౌహాన్



గద్వాల డిసెంబర్ 3 (వు దయం ప్రతినిధి)రాష్ట్రవ్యాప్తంగా జరుగుచున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా జోగులాంబ గద్వాల్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షిస్తూ, జోగులాంబ జోన్ డి.ఐ.జి. ఎల్.ఎస్. చౌహాన్ బుధవారం గద్వాల్ జిల్లాను విసిట్ చేశారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధికారులు ఇచ్చిన వివరాలను విశ్లేషించి, పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకూడదనే దృక్పథంతో స్పష్టమైన సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “ఎన్నికల సమయం ప్రజాస్వామ్యంలో అత్యంత కీలక దశ. ప్రతి ఓటరు భయపడకుండా, స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం కల్పించడం పోలీసుల ప్రాధాన్య బాధ్యత.”అని చెప్పారు. జిల్లాలోని సున్నితమైన, అతి సున్నిత బూత్‌ల పరిస్థితిని అధ్యయనం చేసిన డి.ఐ.జి. ప్రత్యేక పహారా బృందాలు, రాత్రి నిఘా, ఇంటెలిజెన్స్ సేకరణపై మరింత దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, ద్వేషపూరిత పోస్టులు లేదా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే కార్యకలాపాలను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా పెండింగ్ వారెంట్లు, బైండోవర్ కేసులు, దుర్మార్గుల కదలికలపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని, చట్టవిరుద్ధ చర్యలపై కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన బందోబస్తు ప్రణాళికలను డి.ఐ.జి. కి వివరించిన జిల్లా ఎస్పీ, శాంతి భద్రతలను విషయంలోను అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు.సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, అదనం ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, గద్వాల, అలంపూర్, శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ ఎసిబి.. ఆధ్వర్యంలో వారోత్సవాలు



మహబూబ్ నగర్, 3డిసెంబర్ (వుదయం ప్రతినిధి)ఆంటి-కరప్షన్ వీక్–2025 సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.వారాంతం పాటు జరగనున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా సిద్ధం చేసిన ఆంటి-కరప్షన్ అవగాహన పోస్టర్ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలందరి మధ్య అవినీతిని నిర్మూలించేందుకు అవసరమైన అవగాహన, బాధ్యత పారదర్శకతను పెంపొందించడానికి ఇటువంటి కార్య క్రమాలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. నిరంతర అవగాహన, నైతిక విలువలు, ప్రజల భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ వ్యవస్థల్లో నిజాయితీ, సమగ్రత మరింత బలపడుతుందని తెలిపారు.ఆంటి-కరప్షన్ బ్యూరో, మహబూబ్‌నగర్ రేంజ్ ఈ వారంలో అనేక కార్యక్రమాలు చేపట్టింది. అవగాహన డ్రైవ్ లు,పోస్టర్ల పంపిణీ, ప్రభుత్వ కార్యాలయాల్లో అవుట్‌రీచ్ కార్యక్రమాలు, సిబ్బంది ప్రజలకు అవగాహన సెషన్లు నిర్వహించడం వంటివి ఇందులో భాగం. అవినీతి చర్యలను అరికట్టడం, ప్రజల్లో అప్రమత్తతను పెంచడం, అవినీతి రహిత పరిపాలన సమాజ ఆర్థికాభివృద్ధికి కీలకమని తెలియజేయడం ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం.కలెక్టరేట్‌కు చెందిన పలువురు అధికారులు,బాలకృష్ణ, Dy.SPఆంటి-కరప్షన్ బ్యూరో, మహబూబ్‌నగర్ రేంజ్ అలాగే ACB ఇన్స్పెక్టర్లు ఎస్.ఎ. ఖాదర్ జిలాని, పి. లింగస్వామి మరియు ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నామినేషన్ పత్రాలను నిబంధనలకు లోబడి పరిశీలించాలి: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



వుదయం, డిసెంబర్ 3, (బెల్లంపల్లి ప్రతినిధి)రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ పత్రాలను నిబంధనలకు లోబడి పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలంలోని బూదకుర్ద్, చాకేపల్లి గ్రామాలకు బూదకుర్ద్ గ్రామపంచాయతీలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులో జాగ్రత్త వహించాలని, విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.అంతకు ముందు బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యాలయం పరిధిలో చేపట్టిన అదనపు గదుల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం విద్యాసంస్థలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలి



వుదయం, డిసెంబర్ 3, (బెల్లంపల్లి ప్రతినిధి)రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కన్నెపల్లి మండలంలోని జనకాపూర్ గ్రామపంచాయతీలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులో జాగ్రత్త వహించాలని, విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.

అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మండల తహసిల్దార్ రామ్ చందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి సందర్శించారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, ఈ క్రమంలో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హార్వెస్టర్ ఢీకొని వ్యక్తి మృతి



లక్షెట్టిపేట, డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి): లక్షెట్టిపేట మండలం దౌడేపల్లి శివారులోని ముత్తే బుచ్చయ్య పల్లె గ్రామ సమీపం వద్ద నిన్న సాయంత్రం హార్వెస్టర్ ఢీకొని బలరావుపేట గ్రామానికి చెందిన దుర్గం మల్లేష్ (55) అనే వ్యక్తి మృతి చెందగా మధుకర్ అనే వ్యక్తికి గాయాలయ్యాయని ఎస్సై సురేష్ బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... మృతుడు మల్లేష్ మధుకర్ ను బైక్ పై ఎక్కించుకొని కొరివి చల్మా గ్రామానికి బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా ముత్తే బుచ్చయ్య పల్లె గ్రామ సమీపంలో హార్వెస్టర్ వెనుక వైపు నుంచి బైక్ ను ఢీ కొట్టిందన్నారు. తలకు తీవ్ర గాయాలైన మల్లేష్ అక్కడికక్కడే చనిపోయాడన్నారు. మృతుని కొడుకు దుర్గం సాయికిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన హరికృష్ణ చారిట్రబుల్ ట్రస్ట్



వుదయం, డిసెంబర్3 (బెల్లంపల్లి ప్రతినిధి) మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గొడ్పుర్ గ్రామానికి కంబాల రాజేష్ గత నెలలో యాక్సిడెంట్ కావడంతో చికిత్సపొందుతూ మృతి చెందారు. వీరిది నిరుపేద కుటుంబం కావడం వల్ల బాధిత కుటుంబానికి హరికృష్ణ చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ కంబాల నర్సయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి యాభై కిలోల బియ్యం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహంకాళి త్రివేణి, లింగంపల్లి రాజేష్, కంబాల చందు, వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలో గుండేటి ఐలయ్య యాదవ్



పెద్దపల్లి డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి) తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఫోటోకి పూలమాల వేసి ,కోవత్తులతో ఘనంగా నివాళులర్పించారు . పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన త్యాగధనులు ఎందరో అని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంతచారి మరణం యావత్ దేశాన్ని ఆలోచింపజేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సబ్బెడ చంద్రకళ , గోగుల రాజిరెడ్డి ,డా.మంద భాస్కర్ యాదవ్ ,తాడూరి శ్రీమన్ , దామ సదయ్య , సిలివేరి సుధాకర్ ,బోర్ల ధనంజయ్ , తీట్ల మల్లేశం ,ములుగురి నర్సయ్య ,చంటి నరసక్క , ఎండి ఖతిజ , గడ్డం లక్ష్మి , పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల క్షేత్రం..రక్షణ ఛత్రం..



ధర్మపురి డిసెంబర్ 03(వుదయం విలేకరి):స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వాహనేలక్ష్యంగా పోలీస్ సిబ్బంది పని చేయాలని సీఐ రాం నరసింహా రెడ్డి అన్నారు. 2025 పంచాయతీ ఎన్నికలలో భాగంగా ధర్మపురి మండలంలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలలో పోలీసులపటిష్ట నిఘా ఉంటుందని, నామి నేషన్ కేంద్రాల్లో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా కొరడా వేశారని,దీనిలో భాగంగా నెరేళ్ల గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సీఐ రాం నరసింహా రెడ్డి, ఎస్సై మహేష్ సందర్శించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల నామినేషన్లలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ విభాగం పర్యవేక్షణను మరింత బలోపేతం చేసిందన్నారు. నామినేషన్ ప్రక్రియలో శాంతి భద్రతల కు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు.సోషల్ మీడియా గ్రూపుల లో ఉద్రిక్తతలకుదారి తీసే,ప్రజలను రెచ్చగొట్టి,మనోభావాలను దెబ్బతినే విధమైన పోస్టులు పెట్టరాదని హెచ్చరించారు. ఎన్నికలనియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఉల్లంఘన జరిగినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలను ప్రశాంతంగా,పారద ర్శకంగా సాగేందుకు ప్రజలు, అభ్యర్థులు, కార్యకర్తలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# భారత రూఫ్‌టాప్ సోలార్ విస్తరణకు రూ. 5,780 కోట్ల రుణాన్ని ఆమోదించిన ఏడీబీ



భారత ప్రభుత్వం రూఫ్‌టాప్ సోలార్ అడాప్షన్‌ను వేగవంతం చేసేందుకు ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ) 650 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 5,780 కోట్లు) పాలసీ ఆధారిత రుణాన్ని ఆమోదించింది. ఈ రుణం ద్వారా 2027 నాటికి దేశంలోని కోటి ఇళ్లకు క్లీన్, సరసమైన విద్యుత్ అందుబాటులోకి తీసుకురావడానికి వీలవుతుంది. యాక్సిలరేటింగ్ అఫర్డబుల్ అండ్ ఇన్‌క్లూజివ్ రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఫైనాన్సింగ్ ద్వారా ప్రభుత్వ ప్రధాన పథకం ప్రధాన్ మంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన (పీఎమెస్‌జీఎంబీవై)కు సహకారం అందిస్తుందని ఏడీబీ వెల్లడించింది. ఈ పథకం రూఫ్‌టాప్ సౌర వ్యవస్థలను దేశవ్యాప్తంగా విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రారంభించారు. పరిమిత నిధులు, నియంత్రణ సవాళ్లతో సహా రూఫ్‌టాప్ సోలార్ విస్తరణకు దీర్ఘకాలంగా ఉన్న అడ్డంకులను తొలగించడం ద్వారా దేశ క్లీన్ ఎనర్జీ పరివర్తనను ఈ కార్యక్రమం వేగవంతం చేస్తుందని ఏడీబీ ఇండియా కంట్రీ డైరెక్టర్ మియో ఓకా అన్నారు. ఈ రుణ సౌకర్యం గ్రీన్ ఉద్యోగాలను సృష్టించడం, మహిళలకు సాధికారత కల్పించడం, విద్యుత్ రంగం ఆర్థిక ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తూ లక్షలాది గృహాలకు రూఫ్‌టాప్ సోలార్‌ను సరసమైన, అందుబాటులో ధరలో లభిస్తుందని ఆమె పేర్కొన్నారు.

# పీఎస్‌యూ బ్యాంకుల్లో ఎఫ్‌డీఐ పరిమితిని పెంచే ప్రతిపాదన లేదు




ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) పరిమితిని ప్రస్తుత 20 శాతం నుంచి 49 శాతానికి పెంచే ప్రతిపాదనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మంగళవారం తెలిపారు.ప్రస్తుతం ఎఫ్‌డీఐ వాటా పరిమితి పీఎస్‌బీల్లో 20 శాతం, ప్రైవేట్ రంగ బ్యాంకులలో 74 శాతంగా ఉంది. ప్రైవేట్ రంగ బ్యాంకుల విషయంలో ఎఫ్‌డీఐ 49 శాతం వరకు ఆటోమేటిక్ రూట్ ద్వారా, 49 శాతం దాటి 74 శాతం వరకు ప్రభుత్వ అనుమతితో వర్తిస్తుంది. పీఎస్‌బీలలో ఎఫ్‌డీఐ పరిమితిని 49 శాతానికి పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించిందా లేదా అనే దానిపై రాజ్యసభలో అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు సమాధానంగా, పంకజ్ చౌదరి అలాంటి ఆలోచన లేదని సమాధానం ఇచ్చారు. మరో ప్రశ్నకు సమాధానమిస్తూ, 2020 నుంచి 12 ప్రభుత్వ రంగ బ్యాంకులలో (పీఎస్‌బీ) కేంద్ర ప్రభుత్వ వాటా తగ్గలేదని అన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వ వాటాల సంఖ్య తగ్గకపోయినా, బ్యాంకులు కొత్త షేర్లను జారీ చేయడం ద్వారా మూలధనాన్ని సేకరించడం కోసం ఈ బ్యాంకుల్లోని కొన్నింటిలో కేంద్ర ప్రభుత్వ వాటాల శాతం తగ్గిందని ఆయన తెలిపారు. వ్యాపార వృద్ధికి, నియంత్రణ అవసరాలను నిర్వహించడానికి బ్యాంకులు కొత్త నిధులను సేకరిస్తాయి. ఆ మూలధన నిధులు ప్రభుత్వంపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తాయి, బ్యాంకుల బ్యాలెన్స్ షీట్‌నూ బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

# దేశంలో ఎక్కువగా అమ్ముడవుతున్న కారు

ఏంటంటే.. ఒక్క నెల కాదు.. వరుసగా మూడో నెలా ఇండియాలో ఇదే టాప్‌లో



నవంబరులోనూ కార్ల విక్రయాలు పెరిగాయి. జీఎస్టీ తగ్గింపు జోష్ సహా పండగ ఆఫర్లు కలిసొచ్చాయి. కార్ల విక్రయాల్లో ఈ నెలకు సంబంధించి.. మారుతీ సుజుకీ ఇండియా టాప్ ప్లేస్‌లో నిలిచింది. ఎగుమతులతో కలిపి నవంబర్ నెలలో ఏకంగా 2,29,021 యూనిట్లను విక్రయించడం విశేషం. అంతకుముందు ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 26 శాతం వృద్ధి కనబరిచింది. స్మాల్ కార్ పోర్ట్‌ఫోలియోలో ప్రధానంగా ఉన్న ఎస్ ప్రెస్సో, ఆల్టో కే10, సెలెరియో, వ్యాగన్‌– ఆర్ వంటివి 37 శాతం వృద్ధి నమోదు చేశాయి. తర్వాత టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్.. 57,436 కార్ల విక్రయాలతో రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ కూడా 22 శాతం వృద్ధి కనిపించింది. మహీంద్రా అండ్ మహీంద్రా.. 56,336 కార్ల విక్రయాలు జరిపి మూడో స్థానంలో నిలిచింది. అయితే వీటన్నింటిలో అసలు ఏ కారు ఎక్కువగా అమ్ముడుపోయిందో మీకు తెలుసా.. అసలు జనం ఎక్కువగా ఏ కారు కొంటున్నారు.. ఏ కారు కోసం చూస్తున్నారు.. ఇలాంటిది తెలుసుకోవాలని మీకు ఆసక్తిగా ఉందా..? సాధారణంగా మారుతీ సుజుకీ నుంచి ఎక్కువ మోడల్స్, వేరియంట్స్ ఉంటాయి.. దేశంలో ఎక్కువ సేల్స్ ఆ కంపెనీ నుంచే ఉన్నాయని.. బెస్ట్ సెల్లర్ అదే కంపెనీ నుంచి ఉంటుందని అనుకుంటే మీరు పొరబడ్డట్లే. అవును.. టాప్ సెల్లర్ కారు టాటా గ్రూప్‌కు చెందిన టాటా మోటార్స్ నుంచి ఉంది. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్‌కు చెందిన టాటా నెక్సాన్ కాంపాక్ట్ ***.. దేశవ్యాప్తంగా నవంబర్ నెలలో అత్యధికంగా అమ్ముడుపోయిన కారుగా నిలిచింది. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ ఇండియా, హ్యుందాయ్ మోటార్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా.. ఇలా దిగ్గజ ప్రత్యర్థుల్ని తట్టుకొని ఈ ఘనత సాధించింది. ఓవరాల్‌గా ఇప్పటివరకు చూస్తే మారుతీ సుజుకీ ఆల్టో కారు అత్యధికంగా అమ్ముడుబోయింది. నవంబర్ నెలలో టాటా మోటార్స్.. ఏకంగా 22,434 యూనిట్ల టాటా నెక్సాన్ కార్లను విక్రయించింది. ఇక్కడే మరో విశేషం

నిలిచింది. అక్టోబర్‌లో 22,083 యూనిట్లు.. సెప్టెంబర్ నెలలో 22,573 యూనిట్లను విక్రయించింది. ఇలా వరుసగా 3 నెలల్లో 22 వేల మార్కును దాటింది. ఈ కారు విషయానికి వస్తే.. వరుసగా మూడు ఆర్థిక సంవత్సరాల్లోనూ దేశంలో ఇదే టాప్‌లో ఉంది. 2021-22లో 1.24 లక్షల టాటా నెక్సాన్ కార్లను సేల్ చేసింది. 2022-23లో 1.72 లక్షలు, 2023-24లో 1.71 లక్షలు, 2024-25లో 1.63 లక్షల యూనిట్లను విక్రయించగా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 1.30 లక్షల కార్లను సేల్ చేసింది. టాటా నెక్సాన్ ఆన్ రోడ్ ప్రైస్ కనీసం రూ. 9 లక్షల నుంచి (బేస్ మోడల్).. గరిష్టంగా రూ. 18 లక్షల వరకు (టాప్ మోడల్) ఉంది.

# చరిత్రలోనే తొలిసారిగా కుప్పకూలిన రూపాయి..

మంగళవారం ముగింపు 89.96తో పోలిస్తే.. ఈరోజు భారత రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే 90.16కి పడిపోయింది. రూపాయి తొలిసారిగా 90 స్థాయిని దాటడం మార్కెట్‌లో ఆందోళన కలిగించడమే కాకుండా.. రాబోయే నెలల్లో ఆర్థిక ఒత్తిడి పెరిగే అవకాశం ఉందనే సంకేతాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ఈ పతనం భారత కరెన్సీపై కొత్త ఒత్తిడిని సూచిస్తుండగా.. దిగుమతి ఖర్చులు, ఇంధన ధరలు, విదేశీ విద్య, ప్రయాణాల వంటి అనేక రంగాల్లో ప్రభావం తక్షణమే కనిపించనుంది. ఈ సంవత్సరం భారత రూపాయి అమెరికా డాలర్‌తో పోలిస్తే దాదాపు ఐదు శాతం క్షీణించింది. ఆసియాలో అత్యంత దారుణంగా మారిన కరెన్సీలలో ఒకటిగా రూపాయి నిలవడానికి ప్రధాన కారణాలు ఏంటంటే.. రికార్డు స్థాయికి పెరిగిన వాణిజ్య లోటు, విదేశీ పోర్ట్‌ఫోల◌ియో పెట్టుబడుల ఉపసంహరణ, అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం ముగియడంలో జాప్యంతో పాటుగా బలమైన అమెరికా డాలర్. భారత విదేశీ వాణిజ్యంలో దిగుమతులు, ముఖ్యంగా బంగారం, వెండి, భారీగా పెరుగుతుండగా, ఎగుమతి పనితీరు తగ్గుముఖం పట్టడం వలన వాణిజ్య లోటు 41.68 బిలియన్ డాలర్లకు విస్తరించింది. ఈ లోటును సమకూర్చడానికి మరిన్ని డాలర్లు అవసరం కావడం =బజూవవ విలువపై మరింత ఒత్తిడిని పెంచుతోంది. విదేశీ పెట్టుబడిదారులు ఈ ఏడాది ఇప్పటివరకు భారత ఈక్విటీ మార్కెట్ల నుండి దాదాపు 17 బిలియన్ డాలర్లను ఉపసంహరించుకోవడంతో కరెన్సీపై అదనపు భారం పడింది. రూపాయి పడిపోతుందనే అంచనాల కారణంగా ఎగుమతిదారులు తమ డాలర్ ఆదాయాలను అమ్మడానికి ఉత్సాహం చూపకపోవడం, మరోవైపు దిగుమతిదారులు అత్యవసరంగా డాలర్లను కొనుగోలు చేయడం కూడా డాలర్ డిమాండ్‌ను పెంచి రూపాయిని మరింత బలహీనపర్చింది. మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నట్టుగా.. డాలర్ ప్రవాహాలు ప్రస్తుతం చాలా మందగించిన దశలో ఉన్నాయని, ఇది కరెన్సీ స్థిరత్వాన్ని కష్టతరం చేస్తోందని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో రూపాయి విలువ ఇంకా పడిపోతుందా అనే ప్రశ్నపై ఆర్థిక వర్గాల్లో పెద్ద చర్చ జరుగుతోంది. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. స్వల్పకాలంలో అయితే రూపాయి పతనం కొనసాగవచ్చు. వాణిజ్య లోటు విస్తరణ, విదేశీ పెట్టుబడి అవుట్‌ఫ్లోలు అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న అనిశ్చితి రూపాయి పతన దిశను నిర్ణయించే కీలక అంశాలు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ స్థిరీకరణ కోసం చురుకుగా జోక్యం చేసుకుంటున్నప్పటికీ.. ప్రపంచవ్యాప్తంగా బలపడుతున్న డాలర్ ప్రభావంతో %=దీ×% చర్యల ఫలితం పరిమితమే అయ్యే ప్రమాదం ఉంది.



# బంగారం-వెండి ధరల్లో భారీ ఉద్ధృతి

హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, డాలర్ బలహీనత, భూస్థిర రాజకీయ ఒత్తిళ్లతో కలిసి ఈ ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా వెండి ధర గత కొన్ని రోజులుగా అనూహ్యంగా ఎగసి, ఇప్పుడు చారిత్రాత్మక స్థాయికి చేరింది. ఇది పెట్టుబడిదారులను, నగల ప్రియులను ఆలోచనలో పడేస్తోంది. వెండి మార్కెట్‌లో అతి పెద్ద షాక్ నమోదైంది. ఒక్క కిలో సిల్వర్ ధర ఒక్క రోజులోనే రూ.5,000 పెరిగి రూ.2,01,000కు చేరింది. చాలా రోజుల తర్వాత వెండి కిలో రూ.2 లక్షల మార్కును దాటడం గమనార్హం. ఈ పెరుగుదలతో పారిశ్రామిక వినియోగం, పెట్టుబడి డిమాండ్ మరింత బలపడుతున్నట్టు కనిపిస్తోంది. బంగారం విషయంలోనూ పరిస్థితి భిన్నంగా లేదు. 24 క్యారెట్ ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ.710 పెరిగి రూ.1,30,580కు చేరింది. అదే సమయంలో 22 క్యారెట్ బంగారం ధర రూ.650 ఎగసి 10 గ్రాముల రూ.1,19,700గా నమోదైంది. ఈ ధరలు పెళ్లిళ్ల సీజన్‌లో నగల కొనుగోళ్లను ప్రభావితం చేయబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే ధరలు అమలవుతున్నాయి. రాష్ట్రంలోని పలుచోట్ల బంగారం-వెండి షాపుల్లో కస్టమర్ల సందడి కొనసాగుతూనే ఉన్నా, ఈ భారీ పెరుగుదలతో కొందరు వేచి చూడాలని నిర్ణయించుకుంటున్నారు. రానున్న రోజుల్లో ధరలు మరింత ఎగసాయేదా లేక స్థిరపడతాయా అన్నది మార్కెట్ నిపుణులు గమనిస్తున్న ముఖ్య అంశం.



# విజయ్ హజారే ట్రోఫీలో ఆడనున్న విరాట్ కోహ్లీ


టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత దేశవాళీ క్రికెట్‌లో అడుగుపెట్టనున్నాడు. త్వరలో ప్రారంభం కానున్న విజయ్ హజారే ట్రోఫీలో అతను ఢిల్లీ జట్టు తరపున బరిలోకి దిగనున్నాడు. ఈ విషయాన్ని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రోహన్ జైట్లీ ధృవీకరించారు.''విజయ్ హజారే ట్రోఫీలో ఆడేందుకు విరాట్ కోహ్లీ తన అంగీకారాన్ని మాకు తెలియజేశాడు'' అని రోహన్ జైట్లీ ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ స్పష్టం చేశారు. ఈ టోర్నమెంట్ డిసెంబర్ 24 నుంచి జనవరి 18 వరకు జరగనుంది. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో కోహ్లీ సెంచరీతో రాణించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అతని రాక, దేశవాళీ టోర్నీలలో పేలవ ప్రదర్శనతో సతమతమవుతున్న ఢిల్లీ జట్టుకు పెద్ద ఊరటనివ్వనుంది.విరాట్ కోహ్లీ దశాబ్దానికి పైగా విరామం తర్వాత విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతుండటం విశేషం.చివరిసారిగా 2008-2010 మధ్య కాలంలో అతను ఈ టోర్నీలో ఢిల్లీకి ప్రాతినిధ్యం వహించాడు. ఆ సమయంలో 13 మ్యాచ్‌లలో



68.25 సగటుతో 4 సెంచరీలు, 3 అర్ధసెంచరీలతో కలిపి 819 పరుగులు సాధించాడు.జమ్మూ కశ్మీర్, త్రిపుర వంటి జట్ల చేతిలో కూడా ఓటమి పాలైన ఢిల్లీకి కోహ్లీ అనుభవం, నాయకత్వ పటిమ ఎంతో మేలు చేయనుంది. ప్రస్తుతం కోహ్లీ టెస్టు, టీ20 ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించి, కేవలం వన్డేల్లోనే జాతీయ జట్టుకు అందుబాటులో ఉన్నాడు. అతని చేరిక ఢిల్లీ యువ ఆటగాళ్లలో స్ఫూర్తి [illegible] సన్నద్ధత అవసరం లేదని, తాను ఫిట్‌గానే ఉన్నానని కోహ్లీ ఇటీవల విజయ్ హజారే ట్రోఫీలో ఆడేందుకు నిరాకరించినట్టు వార్తలు వచ్చాయి.

# ఐపీఎల్ నుంచి వైదొలగిన మ్యాక్స్‌వెల్

ఆస్ట్రేలియా ఆటగాడు గ్లెన్ మ్యాక్స్‌వెల్ వచ్చే ఐపీఎల్ వేలం నుంచి వైదొలిగాడు. 37 ఏళ్ల మ్యాక్స్‌వెల్ 2019లో తప్ప 2012 నుంచి ప్రతి ఐపీఎల్‌లోనూ ఆడాడు. పేరుకు స్టార్ బ్యాటరే అయినా అతడు పెద్దగా రాణించలేకపోయాడు. మ్యాక్స్‌వెల్ 141 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 24 లోపు సగటు, 155 స్ట్రైక్‌రేట్‌తో 2819 పరుగులు మాత్రమే చేశాడు. 41 వికెట్లు పడగొట్టాడు. ''ఎన్నో మరిచిపోలేని సీజన్ల అనంతరం ఈ ఏడాది ఐపీఎల్ వేలంలో నా పేరును ఉంచకూడదని నిర్ణయించుకున్నా. ఇది చాలా పెద్ద నిర్ణయం. ఐపీఎల్ నాకెంతో ఇచ్చింది. క్రికెటర్‌గా, వ్యక్తిగా ఎదగడానికి ఉపయోగపడింది. మేటి ఆటగాళ్లతో కలిసి ఆడడం, గొప్ప ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించడం నా అదృష్టం'' అని తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో మ్యాక్స్‌వెల్ పేర్కొన్నాడు. తన నిర్ణయానికి మ్యాక్స్‌వెల్ కారణాలు చెప్పలేదు. కానీ తన వైఫల్యాల నేపథ్యంలో తనపై ఐపీఎల్ ఫ్రాంచైజీలు ఆసక్తిగా లేవని గ్రహించే మ్యాక్స్‌వెల్ ఈ నిర్ణయం తీసుకున్నాడని భావిస్తున్నారు. 13 ఐపీఎల్ సీజన్లు ఆడిన మ్యాక్స్‌వెల్.. ఒక్కసారి (2021) మాత్రమే 500 పరుగులు దాటాడు. గత రెండు (2024, 2025) సీజన్లలో కలిపి 17 మ్యాచ్‌ల్లో 100 (52, 48) పరుగులు మాత్రమే చేశాడు. దక్షిణాఫ్రికా ఆటగాడు డుప్లెసిస్, ఇంగ్లాండ్ క్రికెటర్ మొయిన్ అలీ కూడా ఐపీఎల్‌కు దూరమైన సంగతి తెలిసిందే. వేలంలో అతడే ఆకర్షణ: ఈ నెల 16న అబుదాబిలో జరిగే ఐపీఎల్ 2026 మినీ వేలంలో 1355 మంది ఆటగాళ్లు పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ.. సోమవారం ఫ్రాంచైజీలతో అధికారికంగా పంచుకోనుంది. వేలం ద్వారా గరిష్టంగా 77 మంది ఆటగాళ్లను ఫ్రాంచైజీలు కొనడానికి వీలుంది. ఈసారి వేలంలో భారత్ నుంచి స్టార్ ఆటగాళ్లు పెద్దగా లేరు. వేలంలో ప్రధాన ఆకర్షణ ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీనే. చేతిలో అత్యధిక డబ్బున్న కోల్‌కతా నైట్‌రైడర్స్ (రూ.64.3 కోట్లు), చెన్నై సూపర్‌కింగ్స్ (రూ.43.4 కోట్లు) అతడి కోసం గట్టిగా పోటీపడతాయని అంచనా వేస్తున్నారు. పతిరన, లివింగ్‌స్టన్‌లకు కూడా మంచి ధర పలికే అవకాశముంది. భారత్ నుంచి వెంకటేశ్ అయ్యర్, రవి బిష్ణోయ్ మాత్రమే కనీస ధర రూ.2 కోట్లుగా ఉన్న ఆటగాళ్ల జాబితాలో ఉన్నారు. కిందటి వేలంలో రూ.23.75 కోట్లు పొందిన వెంకటేశ్ ఈసారి ఎంత పలుకుతాడన్నది ఆసక్తికరం.



# ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో ఆకస్మికంగా మృతి చెందిన స్మిత్

ఇంగ్లండ్ క్రికెట్ జట్టు మాజీ దిగ్గజ బ్యాటర్ రాబిన్ స్మిత్ కన్నుమూశాడు. ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో ఉన్న తన అపార్ట్‌మెంట్‌లో సోమవారం ఆయన ఆకస్మికంగా మరణించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఫాస్ట్ బౌలింగ్‌ను అత్యంత సమర్థంగా ఎదుర్కొనే కొద్దిమంది ఇంగ్లండ్ ఆటగాళ్లలో ఒకరిగా రాబిన్ స్మిత్ కు పేరుంది. అభిమానులు అతడిని ముద్దుగా 'ది జడ్జ్' అని పిలుచుకుంటారు.దక్షిణాఫ్రికాలో జన్మించిన రాబిన్ స్మిత్, ఇంగ్లండ్ తరపున 62 టెస్టులు, 71 వన్డే మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించాడు. టెస్టుల్లో 43.67 సగటుతో 9 సెంచరీలు సహా 4,236 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మొత్తం 6,500కు పైగా పరుగులు సాధించాడు. 1992 ప్రపంచకప్ ఫైనల్ చేరిన ఇంగ్లండ్ జట్టులో స్మిత్ కీలక సభ్యుడు. దేశవాళీ క్రికెట్‌లో సుదీర్ఘకాలం హాంప్‌షైర్ కౌంటీకి ఆడి, 30,000కు పైగా పరుగులు సాధించాడు.రాబిన్ స్మిత్ మరణ వార్తను ఆయన కుటుంబం ఒక ప్రకటనలో ధృవీకరించింది. ఇది తమకు అత్యంత బాధాకరమైన సమయమని, తమ ప్రైవసీకి భంగం కలిగించవద్దని కోరింది. గతంలో రాబిన్ స్మిత్ మానసిక రుగ్మతలు, మద్యపానం వంటి సమస్యలతో పోరాడినప్పటికీ, వాటి ఆధారంగా మరణానికి గల కారణాలపై ఊహాగానాలు చేయవద్దని విజ్ఞప్తి చేసింది. పోస్ట్‌మార్టం తర్వాతే మరణానికి కారణం తెలుస్తుందని స్పష్టం చేసింది.స్మిత్ మృతి పట్ల ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు , హాంప్‌షైర్ కౌంటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన బౌలర్లను చిరునవ్వుతో ఎదుర్కొన్న ధైర్యశాలి రాబిన్ స్మిత్ అని ఈసీబీ ఛైర్మన్ రిచర్డ్ థాంప్సన్ కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని పలువురు మాజీ క్రికెటర్లు సంతాపం తెలుపుతున్నారు



## మరో మైలురాయికి చేరువలో హిట్ మ్యాన్..

[illegible] మరో మైలురాయికి చేరువయ్యాడు. ఇవాళ సౌతాఫ్రికాతో జరగబోయే రెండో వన్డేలో మరో 41 పరుగులు చేస్తే.. 20,000 అంతర్జాతీయ రన్స్ చేసిన ఆటగాళ్ల జాబితాలో నాల్గవ ఆటగాడిగా చరిత్ర పుటల్లోకి ఎక్కనున్నాడు. తన ఇంటర్నేషనల్ కెరీర్‌లో 503 మ్యాచ్‌లు ఆడిన హిట్‌మ్యాన్ కెరీర్ మొత్తంలో 19,959 పరుగులు చేశాడు. టెస్టులలో 67 మ్యాచ్‌లు ఆడి 4,301 పరుగులు, వన్డేల్లో 11,427, టీ20ల్లో 4,231 పరుగులు చేశాడు. అందులో 50 సెంచరీలు, 110 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2025లో 12 వన్డేలు ఆడిన రోహిత్ 51 సగటుతో 561 పరుగులు చేశాడు. అందులో 2 సెంచరీలు, 3 అర్ధ శతకాలు ఉన్నాయి. కాగా, రోహిత్ ఈ మైలురాయిని ఈరోజు సౌతాఫ్రికాతో రాయ్‌పూర్ వేదికగా జరగబోయే రెండో వన్డేలోనే అందుకునే అవకాశం ఉంది. ఇప్పటికే మొదటి వన్డేలో హిట్‌మ్యాన్ 51 బంతుల్లో 57 పరుగులు చేసిన విషయం తెలిసిందే. 20 వేల ఇంటర్నేషనల్ రన్స్ క్లబ్‌లో 34,357 పరుగులతో సచిన్ టెండూల్కర్ ఫస్ట్ ప్లేస్‌లో ఉండగా.. రెండో స్థానంలో 27,808 పరుగులతో విరాట్ కోహ్లీ, 24,064 పరుగులతో మూడో స్థానంలో రాహుల్ ద్రావిడ్ ఉన్నారు.



# సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో పంజాబ్‌పై హార్దిక్ పాండ్యా మెరుపు ఇన్నింగ్స్



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా గాయం నుంచి కోలుకుని ఘనంగా పునరాగమనం చేశాడు. సుమారు మూడు నెలల విరామం తర్వాత బరిలోకి దిగిన తొలి మ్యాచ్‌లోనే విధ్వంసక ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా మంగళవారం పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో బరోడా తరపున ఆడిన హార్దిక్.. కేవలం 42 బంతుల్లోనే 77 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని మెరుపు ఇన్నింగ్స్ కారణంగా 223 పరుగుల భారీ లక్ష్యాన్ని బరోడా సునాయాసంగా ఛేదించింది. అంతకుముందు హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో ఏమంతగా ఆకట్టుకోలేకపోయాడు. 4 ఓవర్లలో 52 పరుగులిచ్చి కేవలం ఒక వికెట్ తీశాడు.ఆసియా కప్ సూపర్ ఫోర్స్ మ్యాచ్‌లో శ్రీలంకతో తలపడినప్పుడు హార్దిక్ గాయపడిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి క్రికెట్‌కు దూరంగా ఉన్న అతను, ఆస్ట్రేలియాతో వన్డే, టీ20 సిరీస్‌లతో పాటు ప్రస్తుతం దక్షిణాఫ్రికాతో జరుగుతున్న వన్డే సిరీస్‌కు కూడా అందుబాటులో లేకుండా పోయాడు. ఇటీవల బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కోలుకున్న పాండ్యా, బోర్డు నుంచి 'రిటర్న్ టు ప్లే' క్లియరెన్స్ పొందిన తర్వాత తన సోదరుడు కృనాల్ పాండ్యా కెప్టెన్సీలోని బరోడా జట్టుతో కలిశాడు.ఇక మ్యాచ్ విషయానికొస్తే, మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 222 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో హార్దిక్ పాండ్యా 7 ఫోర్లు, 4 సిక్సర్లతో చెలరేగి మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ అద్భుత ప్రదర్శనకు గాను హార్దిక్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. త్వరలో దక్షిణాఫ్రికాతో జరగనున్న టీ20 సిరీస్‌కు భారత జట్టును ప్రకటించనున్న నేపథ్యంలో ఈ ఇన్నింగ్స్ అతని పునరాగమన అవకాశాలను మరింత బలోపేతం చేసింది.

# చలికాలంలో ముఖంపై నిమ్మరసం అప్లై చెయ్యొచ్చా ?

నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది . ఇది కొల్లాజెన్‌ను పెంచుతుందనేది నిజమే. అయితే, ఇందులో ఆమ్లత్వం కూడా ఉంటుంది. కొల్లాజెన్ ఉత్పత్తి కోసం మీరు నిమ్మకాయ తీసుకుంటుంటే, మీరు దానిని మీ ఆహారంలో తీసుకోవాలి. అయితే ముఖంపై నేరుగా అప్లై చేయవచ్చా.? నిమ్మకాయ చర్మానికి రాయవచ్చా?: ఈ ప్రశ్న మన మనసులో తలెత్తినా, మనం దానిని వాడుతూనే ఉంటాము. మనం అలా చేయకూడదు. కొంతమంది దీనిని చాలా సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నా మని, తమకు ఏమీ జరగలేదని చెప్పవచ్చు. కానీ దాని వల్ల చర్మంపై కలిగే సమస్యలు వారికి తెలియదు. మరి కొందరు నిమ్మకాయను సగానికి కోసి దాని రసాన్ని నేరుగా ముఖంపై రుద్దుతారు. ఇది అస్సలు చేయకూడదు. దీన్ని నేరుగా అప్లై చేయడం వల్ల నీరు, పాలు లేదా మీ ఫేస్ ప్యాక్‌తో కలిపిన దానికంటే ఎక్కువ ప్రభావాలు ఉంటాయి. నిమ్మరసం లేకుండా చర్మాన్ని ఎలా కాపాడుకోవాలి?: మీ చర్మం ఆరోగ్యంగా, మెరుస్తూ ఉండాలని మీరు కోరుకుంటే, మీరు మీ చర్మ సంరక్షణ దినచర్యను క్రమబద్ధీకరించుకోవాలి. ముఖ్యంగా, మీరు చర్మ సమస్యలను నివారించాలనుకుంటే, సూర్యకాంతి, అతినీలలోహిత కిరణాల వల్ల దెబ్బతినకుండా ఉండటానికి ప్రతిరోజూ సన్‌స్క్రీన్‌ను అప్లై చేయడం మర్చిపోకూడదు . ఇది పిగ్మెంటేషన్, డార్క్ స్పాట్స్, సన్‌బర్న్ మొదలైన వాటిని నివారిస్తుంది. నిమ్మరసానికి బదులుగా ఏమి అప్లై చేసుకోవచ్చు?: చర్మ సమస్యలకు చికిత్స చేయడానికి, చర్మాన్ని ప్రకాశవంతం చేయడానికి విటమిన్ సి అధికంగా ఉండే నిమ్మరసాన్ని ఉపయోగిస్తారు. కానీ బదులుగా, మీరు అదే ప్రయోజనాలను, మరిన్ని పొందాలనుకుంటే, విటమిన్ సి సీరం వేయడం ప్రారంభించండి. విటమిన్ సి సీరం యాంటీఆక్సిడెంట్లతో రూపొందించబడింది. నిమ్మరసం మొటిమలను తొలగిస్తుందా?: నిమ్మరసం చర్మానికి పూసుకుంటే మొటిమలు తొలగిపోతాయి. ఇది నయం అవుతుందని ప్రజలు చాలా కాలంగా నమ్ముతారు. కానీ నిమ్మరసంలో సిట్రిక్ యాసిడ్, ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్ ఉంటాయి. ఈ రెండూ నేరుగా పూసినప్పుడు చర్మానికి హానికరం.నిమ్మరసాన్ని నేరుగా పూయడం వల్ల చర్మం ఉత్పత్తి చేసే సహజ నూనె తగ్గుతుంది. ఇది తేమను తగ్గిస్తుంది. చర్మాన్ని పొడిగా చేస్తుంది. మీకు ఇప్పటికే మొటిమలు ఉంటే, అది వాటిని మరింత తీవ్రతరం చేస్తుంది. బొబ్బలు, పూతలకి కూడా కారణమవుతుంది. స్కిన్ ఎక్స్‌పెర్ట్ సలహా తీసుకోండి: మీ ముఖం మీద నిమ్మరసం రాసుకుని సమస్యను మరింత తీవ్రతరం చేయకండి. మొటిమలు వస్తూనే ఉంటాయి. చర్మంపై దురద సమస్య ఉంటుంది. పిగ్మెంటేషన్ సమస్య ఉంటే, మీరు చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించడం మంచిది. బదులుగా, నిమ్మరసం, టమోటా రసం, పెరుగు వంటి ఆమ్ల ఉత్పత్తులను మీరు మీ సొంతంగా ఇంటి నివారణలుగా అనుసరిస్తే, అది చర్మ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది.



# అరటి పండును అలుసుగా చూడొద్దు..!

అరటి పండ్లలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె సమస్యలను తగ్గిస్తుంది. అరటిపండులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. కాబట్టి దీనిని తినడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. దీనితో పాటు, అరటిపండులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది కీళ్లను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అరటిపండు తినడం వల్ల శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. ఆకలి నియంత్రణలో ఉండటంతో బరువు పెరగదు. పొటాషియం అధికంగా ఉండి గుండె ఆరోగ్యానికి మంచిది. మనసు హాయిగా ఉండేలా సిరోటోనిన్ పెరుగుతుంది. కండరాలకు అవసరమైన పోషకాలు లభిస్తాయి. రోజూ అరటిపండు తినడం పూర్తిగా ఆరోగ్యానికి మంచిది. అనేక పోషకాలతో నిండిన అరటిపండు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఖాళీ కడుపుతో ఒక అరటిపండు తినడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో మీకు తెలుసా? నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఖాళీ కడుపుతో ఒక అరటిపండు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటిపండులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అరటిపండ్లలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె సమస్యలను తగ్గిస్తుంది. అరటిపండులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. కాబట్టి దీనిని తినడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. దీనితో పాటు, అరటిపండులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది కీళ్లను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అరటిపండులోని ఫైబర్, చక్కెర రక్తంలో కలిసే పక్రియను నెమ్మదిస్తుంది. దీని ద్వారా ఆరోగ్యకరమైన రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. అరటిపండ్లలో పొటాషియం, మెగ్నీషియం అనే రెండు ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పొటాషియం శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. దీర్ఘకాలంలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.



# మెంతులు.. ఆరోగ్యానికి అద్భుతం కానీ!

మెంతులు తెలుగు ఇంటి వంటల్లో దాదాపు తప్పనిసరి పదార్థం. జీర్ణక్రియ మెరుగుపరచడం, రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడం, జుట్టు ఆరోగ్యం, చర్మ సౌందర్యం – ఇలా అనేక ఆయుర్వేద గుణాలకు ప్రసిద్ధి చెందిన ఈ చిన్న గింజలు రోజువారీ ఆహారంలో భాగమే. కానీ ఇటీవలి అధ్యయనాలు, నిపుణుల హెచ్చరికలు ఈ మెంతుల వాడకం గురించి కొత్త కోణాన్ని చూపుతున్నాయి. గర్భిణీ స్త్రీలు మెంతులను అధికంగా తీసుకుంటే గర్భస్థ శిశువుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మొదటి త్రైమాసంలో మెంతుల్లోని కొన్ని సమ్మేళనాలు గర్భాశయ సంకోచాలను ప్రేరేపించి అకాల గర్భస్రావం రిస్క్‌ను పెంచుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. అంతేకాదు, అతి తక్కువ సందర్భాలలో అరుదైన జన్యు వ్యాధి అయిన మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ బిడ్డకు వచ్చే ప్రమాదం కూడా లేదని అనిపించదు. ఇక రొమ్ము క్యాన్సర్ ఉన్న లేదా రిస్క్‌లో ఉన్న మహిళల విషయంలో మెంతులు మరింత జాగ్రత్త అవసరం చేస్తాయి. మెంతుల్లో ఫైటోఈస్ట్రోజెన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి, ఇవి శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్‌ను అనుకరిస్తాయి. ఈస్ట్రోజెన్ రిసెప్టర్ పాజిటివ్ రొమ్ము క్యాన్సర్ ఉన్నవారిలో ఈ గింజలు కణితుల పెరుగుదలను వేగవంతం చేసే అవకాశం ఉందని ఆంకాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి మెంతులను 'సూపర్ ఫుడ్'గా భావించి అనుమానం లేకుండా ఎక్కువ మోతాదులో తీసుకోవడం సురక్షితం కాదు. ముఖ్యంగా గర్భిణీలు, స్తన క్యాన్సర్ చరిత్ర ఉన్నవారు, హార్మోన్ సంబంధిత సమస్యలు ఉన్నవారు తప్పనిసరిగా వైద్యుడి సలహా తీసుకుని, మోతాదును నిర్ణయించుకోవాలి. ఆరోగ్యం కోసం అని తీసుకున్న మందు హాని చేయకూడదు కదా!



# చలికాలం స్నానం మానేస్తే ఏం జరుగుతుంది..?



చలికాలంలో స్నానం మానేయాలా? చల్లని వాతావరణం వల్ల చాలామంది స్నానం చేయలేక పోతున్నారు. స్నానం చేయకపోతే అలర్జీలు, దుర్వాసన వస్తాయని కొందరు, అతిగా చేస్తే సహజ నూనెలు పోయి చర్మం పొడిబారుతుందని నిపుణులు చెబుతున్నారు. స్నానం మానేస్తే ఆయుష్షు పెరుగుతుందనే వాదన జంతువులపై చేసిన పరిశోధనలే కానీ, మానవులకు వర్తించదని స్పష్టం చేశారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యం. చలికాలం స్నానం చేయడానికి చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. చల్లటి గాలులు, శీతల వాతావరణం కారణంగా నీళ్లు ముట్టుకోవాలంటేనే వణుకు పుడుతుంది. అందుకే స్నానం చేయాలంటే చాలా మందికి భయం. వేడి నీటితో స్నానం చేసినా చలి ఎక్కువ అవుతుంది. అయితే, స్నానం చేయకపోతే ఏం జరుగుతుంది..? చెమట శరీరంపై అలాగే పేరుకుంటుంది. ఇది రానురాను అలర్జీలకు దారితీస్తుంది. శరీరం నుంచి దుర్వాసన వస్తుంది. అందుకే తప్పనిసరిగా స్నానం చేయడమే మంచిది. అయితే, ప్రత్యేకంగా శరీరాన్ని తరచూ కడుగుతూ స్నానం చేయడం వల్ల బయట నుంచి వచ్చే జీవాణువులకు నిరోధకంగా పనిచేసే సహజ నూనె తగ్గిపోతుందని మరికొందరు నిపుణులు చెబుతున్నారు. పైగా చలికాలంలో చర్మం మరింత పొడిబారే అవకాశం ఉంటుందని అంటున్నారు. అయితే.. చలికాలంలో స్నానం మానేస్తే ఆయుష్షు పెరుగుతుందని చెబుతూ ఓ పరిశోధన వార్త గతంలో సోషల్ మీడియాలో వైరల్ మారింది. దీని ప్రకారం శరీర ఉష్ణోగ్రత తగ్గితే జీవక్రియ నెమ్మదిస్తుందని, ఆక్సీకరణ ఒత్తిడి తక్కువ అవుతుందని చెబుతున్నారు. దీని వల్ల వృద్ధాప్యం ఆలస్యం అవుతుందని కొన్ని ప్రయోగాలు సూచించాయి. కానీ.. ఇందులో నిజం లేదంటున్నారు నిపుణులు.. ఈ పరిశోధనలన్నీ జంతువులపై చేసిన అధ్యయనలు మాత్రమే అంటున్నారు. మానవులపై ఇదే ప్రభావం ఉంటుందని ఇంకా ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లేవని స్పష్టం చేశారు. అయితే అతిగా స్నానం చేయడం వల్ల చర్మంలోని సూక్ష్మజీవులు దెబ్బతింటాయని సహజ రక్షణ, కానీ పూర్తిగా స్నానం చేయకపోవడం పరిశుభ్రత సమస్యలు ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని తెలిపారు.

# పసుపు ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలు, కాలేయం దెబ్బతింటాయా?



భారతీయ వంటకాలు, ఆయుర్వేద వైద్యంలో పసుపును ఒక ముఖ్యమైన మసాలా దినుసు. అలాగే ఔషధంగా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం ఈ సుగంధ ద్రవ్యం అనేక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఇందులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది పసుపులో అత్యంత శక్తివంతమైనది. ఇది రోగనిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు కూడా ప్రసిద్ధి చెందింది. అందుకే గాయం తర్వాత పసుపు పాలు తాగడం మంచిది. అయితే, అధికంగా తీసుకుంటే, పసుపు కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా హాని కలిగిస్తుంది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం.. పసుపులో ఆక్సలేట్లు ఉంటాయి. వీటిని అధిక మొత్తంలో తీసుకుంటే మూత్రంలో ఆక్సలేట్ పరిమాణం పెరుగుతుంది. ఇది కాల్షియం ఆక్సలేట్ మూత్రపిండాల్లో రాళ్ల ప్రమాదాన్ని పెంచుతుంది. గతంలో మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారిలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. మరొక నివేదిక ప్రకారం.. ఇతర మందులు లేదా అనారోగ్యాలతో పాటు పసుపు లేదా కర్కుమిన్ సప్లిమెంట్లను అధిక మోతాదులో తీసుకోవడం వల్ల కూడా కొంతమందిలో ఆక్సలేట్ నెఫ్రోపతి (మూత్రపిండాల నష్టం) కేసులు వస్తున్నాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం.. సాధారణ ఆహారంలో పసుపు సాధారణంగా సురక్షితమైనదని, కొన్నిసార్లు కాలేయ వాపుకు కూడా ప్రయోజనకరంగా ఉంటుందని గుర్తించింది. అయితే ఇటీవలి సంవత్సరాలలో ప్రజలు అధిక మోతాదులో పసుపు లేదా కర్కుమిన్ సప్లిమెంట్లను తీసుకోవడం ప్రారంభించారు. తీవ్రమైన ఔషధ–ప్రేరిత కాలేయ గాయం, కాలేయ వైఫల్యం, కొన్నిసార్లు హెపాటో–మూత్రపిండ సిండ్రోమ్ 1–4 నెలల్లో గమనించినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. పసుపులో పైపెరిన్ (నల్ల మిరియాలు సారం) ఉన్నప్పుడు ఈ సమస్యలు తీవ్రమవుతాయి. ఇది శోషణను గణనీయంగా పెంచుతుంది. తీవ్రమైన మూత్రపిండ/కాలేయ వ్యాధి లేకపోతే వంటలో రోజుకు సగం లేదా ఒక టీస్పూన్ పసుపు (సుమారు 2–3 గ్రా) తీసుకోవడం సాధారణంగా సురక్షితమేనంటోంది. ఇప్పటికే మూత్రపిండాల వ్యాధి, మూత్రపిండాల్లో రాళ్లు, కాలేయ వ్యాధి (కొవ్వు కాలేయం, హెపటైటిస్, మొదలైనవి), పిత్తాశయ రాళ్లు ఉన్నవారు లేదా రక్తాన్ని పలుచబరిచే మందులు, రోగనిరోధక శక్తిని తగ్గించే మందులు, టాక్రోలిమస్ మొదలైనవి తీసుకుంటున్నవారు వైద్యుడిని సంప్రదించకుండా సూచించిన మోతాదుకు మించి పసుపు తీసుకోకూడదని చెబుతోంది. పసుపు/కర్కుమిన్ సప్లిమెంట్లను తీసుకున్న తర్వాత కామెర్లు, ముదురు రంగు మూత్రం, తీవ్రమైన అలసట, కుడి పొత్తికడుపు పైభాగంలో నొప్పి లేదా ఆకస్మిక మూత్రపిండాల సమస్యలు వంటి లక్షణాలను మీరు ఎదుర్కొంటే మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని తిరిదిని సూచిస్తోంది.

# ఒక్కో రోజు పళ్లు తోముకోకపోతే ఇంత డేంజరా..

పళ్లు తోముకోకపోవడం కేవలం దంత సమస్యలే కాదు..ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. నోటిలోని బ్యాక్టీరియా గుండె జబ్బులు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, నోటి క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్యాలకు కారణమవుతుంది. రోజుకు ఒక్కసారి పళ్లు తోముకోకపోవడం కూడా ప్రమాదకరం. మీ మొత్తం శరీర ఆరోగ్యం కోసం రోజూ రెండుసార్లు బ్రష్ చేయడం తప్పనిసరి. చలికాలంలో చల్లటి నీళ్లకు భయపడి చాలా మంది పళ్లు తోముకోవడానికి బద్ధకిస్తారు. ఒక రోజు తోముకోకపోతే ఏమవుతుందిలే అని అనుకుంటారు. కానీ ఈ చిన్న అలవాటు ప్రాణాపాయానికి కూడా దారితీసే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు, అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ప్రకారం.. మీరు తిన్న 20 నిమిషాల్లోనే నోటిలోని బ్యాక్టీరియా చక్కెర, స్టార్చ్‌ను ఆమ్లంగా మారుస్తుంది. ఈ ఆమ్లం దంతాల బయటి పొర అయిన ఎనామిల్‌ను దెబ్బతీయడం ప్రారంభిస్తుంది. తిన్న 4–6 గంటల తర్వాత దంతాలపై ప్లేక్ అనే జిగట పొర ఏర్పడటం మొదలవుతుంది. 12 గంటల తర్వాత ఈ ప్లేక్ గట్టిపడి టార్టార్‌గా మారుతుంది. 24 గంటల తర్వాత చిగుళ్ళు ఉబ్బడం, రక్తస్రావం కావడం, నోటి నుండి దుర్వాసన రావడం ప్రారంభమవుతుంది. ఎయిమ్స్‌కి చెందిన దంతవైద్యుల అభిప్రాయం ప్రకారం.. మీరు ఒక రోజు పళ్లు తోముకోకపోతే మీ నోటిలో ఒక మిలియన్ బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది. పళ్లు తోముకోకుండా ఈ అలవాటును కొనసాగించడం అనేది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు, చివరికి మరణానికి కూడా దారితీయవచ్చు. మరణ ప్రమాదం పెరుగుదల: లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం.. రోజూ పళ్లు తోముకోని వ్యక్తులకు మరణ ప్రమాదం 25 శాతం పెరుగుతుంది. గుండె జబ్బుల ముప్పు: మీరు ఒక సంవత్సరం పాటు పళ్లు తోముకోకపోతే మీ గుండె జబ్బుల ప్రమాదం మూడు రెట్లు పెరుగుతుంది. నోటిలోని బ్యాక్టీరియా రక్తప్రవాహంలోకి ప్రవేశించి ధమనులలో వాపును కలిగిస్తుంది. ఇది గుండె సమస్యలకు దారితీస్తుంది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు: ఇదే బ్యాక్టీరియా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, న్యుమోనియాకు కూడా కారణమవుతుంది. నోటి క్యాన్సర్: పొగాకు వాడకపోయినా, పళ్లు తోముకోని వారికి నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దంత క్షయం: ఒక సంవత్సరం పాటు పళ్లు తోముకోకపోతే దంతాలు పూర్తిగా కుళ్ళిపోయి, కుహరాలు, చీము, విపరీతమైన నొప్పికి దారితీస్తాయి. ఇది చిగుళ్ల వ్యాధికి కారణమై, దంతాలు వదులై ఊడిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఒక రోజు పళ్లు తోముకోకపోవడం చిన్న విషయమేమీ కాదు. మీ మొత్తం శరీర ఆరోగ్యాన్ని రక్షించడానికి రోజుకు రెండుసార్లు పళ్లు తోముకోవడం తప్పనిసరి.



# టెన్షన్ పెడుతున్న దృశ్యం 3 స్పీడు



ఫ్యామిలి థ్రిల్లర్ అనే కొత్త జానర్ సృష్టించిన దృశ్యం నుంచి మూడో భాగం కోసం అభిమానులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. దర్శకుడు జీతూ జోసెఫ్ మలయాళ వెర్షన్ పూర్తి చేసే పనిలో ఉన్నారు. నిన్నటితో మోహన్ లాల్ టాకీ పార్ట్ ఫినిష్ కావడం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. ఇంత వేగంగా అవుతుందని ఎవరూ అనుకోలేదు. ఇప్పుడీ పరిణామం ఇద్దరు హీరోల నిర్మాణ సంస్థలను, ఫ్యాన్స్ ని టెన్షన్ పెడుతోంది. హిందీలో అజయ్ దేవగన్ ఎప్పుడెప్పుడు దీన్ని తీద్దామాని వెయిట్ చేస్తున్నాడు. కానీ జీతూ జోసెఫ్ టీమ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వెళ్ళలేదు. దీంతో కొత్త కథని కూడా రిజర్వ్ లో పెట్టి ఉంచారట. అయితే అదే పేరుతో తీస్తే లీగల్ గా సమస్యలు వస్తాయి కాబట్టి ఏం చేయాలనే దాని మీద అజయ్ బృందం తర్జన భర్జన పడుతోందని ముంబై టాక్. ఇక వెంకటేష్ తో తీయాల్సిన తెలుగు రీమేక్ పనులు ఇంకా మొదలవ్వలేదు. మన శంకర వరప్రసాద్ గారు కోసం డిసెంబర్ దాకా డేట్లు ఇచ్చిన వెంకీ నెక్సట్ త్రివిక్రమ్ శ్రీనివాస్ సెట్స్ లోకి అడుగు పెట్టేస్తారు. ఇది వేసవిలో రిలీజ్ చేసేలా ప్లానింగ్ జరుగుతోంది. అప్పటి దాకా ఈయన అందుబాటులోకి రావడం అనుమానమే. దృశ్యం 3ని దీంతో సమాంతరంగా తీద్దామంటే లుక్స్ సమస్య రావొచ్చని ఆ ప్రతిపాదన పెండింగ్ పెట్టారట. సో కొంచెం ఎక్కువ టైం పట్టేలా ఉంది. ఇదంతా ఎలా ఉన్నా మోహన్ లాల్ దృశ్యం 3 ముందు రిలీజైపోవడం ఖాయం. మూవీ లవర్స్ ఉండబట్టలేక ఏదోలా దాన్ని చూసేస్తారు. ట్విస్టులు స్పాయిలర్స్ రూపంలో సోషల్ మీడియాలో వచ్చేస్తాయి. వీటిని కంట్రోల్ చేయడం అసాధ్యం. పైగా ఓటిటి డీల్ కూడా నూటా ముప్పై కోట్లకు జరిగిందని మల్లువుడ్ టాక్.

# సుధీర్‌ను నమ్మాను ఇలా చేస్తాడనుకోలేదు

సుడిగాలి సుధీర్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'గోట్'. ఇందులో దివ్య భారతి హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. జైశ్నవ్ ప్రొడక్షన్ , మాహాతేజ క్రియేషన్స్ లో అద్భుతం, టేనంట్ వంటి అద్భుతమైన చిత్రాలని నిర్మించిన మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మొట్ట రాజేంద్రన్, సర్వదమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, పృథ్వీ, అడుకులం నరైన్, ఆనందరామరాజు, పమ్మి సాయి, చమ్మక్ చంద్ర, నవీన్ నేని కీలక పాత్రలో కనిపించబోతున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మూవీ వరుస అప్డేట్స్ రిలీజ్ చేస్తున్నారు. తాజాగా, టీజర్ విడుదల చేయగా.. ఇక ఈ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న నిర్మాత చంద్రశేఖర్ షాకింగ్ కామెంట్స్ చేశాడు. ఒ ఒక హీరో నా రెండు మూవీస్‌లో వేలు పెట్టాడు... వాడి పని తర్వాత చెబుతాను. అతన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నా ఫస్ట్ మూవీ ఫిల్మ్ ఛాంబర్ దాకా వెళ్లింది. కానీ నేను మాత్రం వెళ్లలేదు. నా సినిమాకు రూ.1.6కోట్ల బడ్జెట్ అని చెప్పి.. రూ.4.8 అయ్యేలా చేశారు. మాకు ఈ విషయం చెప్పకుండానే హీరోయిన్‌ని ఎడిటింగ్‌లో 15 నిమిషాలు లేపేశారు. హీరోను డామినేట్ చేసేలా సలు సీన్స్ పెట్టారు. ఈ చిత్రంలో జీవిత రాజశేఖర్ కూతురు శివానీ హీరోయిన్‌గా నటించింది. ఆ తర్వాత సినిమా నుంచి డైరెక్టర్ తప్పుకున్నారు. ఇదంతా చూసిన జీవిత రాజశేఖర్ గారు ఊరుకుంటారా..?'' అని చెప్పుకొచ్చారు. కానీ ఆ హీరో పేరును మాత్రం రివీల్ చేయలేదు. అయితే అతను తెలుగు హీరోని అని తెలుస్తోంది. ప్రస్తుతం చంద్రశేఖర్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అంతా షాక్ అవుతున్నారు. అలాగే ఆ టాలీవుడ్ హీరో ఎవరా? అనే ఆలోచనలో పడ్డారు. కాగా.. 'గోట్' సినిమా రిలీజ్ డేట్ ఇంకా ఫిక్స్ కాలేదు. త్వరలోనే ప్రకటించనున్నట్లు టాక్. అయితే ఈ టీజర్ లాంచ్‌కు డైరెక్టర్‌తో పాటు సుడిగాలి సుధీర్ డుమ్మా కొట్టారు. ఎందుకంటే గతంలో.. డైరెక్టర్ 'గోట్' హీరోయిన్ దివ్య భారతిని చిలుక అని సంభోధించడంతో అది కాస్త వివాదాస్పద మైంది. ఇక ఈ విషయంపై హీరోయిన్ ట్వీట్ చేయడంలో అంతా చర్చకు దారితీసింది. అంత జరుగుతున్నప్పటికీ ఈ విషయంపై సుధీర్ స్పందించకపోవడం గమనార్హం. టీజర్ లాంచ్‌కి వస్తే.. మీడియా పలు ప్రశ్నలు అడుగుతుందని భావించి రాలేదు కావచ్చని నెటిజన్లు గుసుగుసలాడుకుంటున్నారు. ఇక సుధీర్ గురించి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సుధీర్ చాలా రెస్పాన్సిబుల్ పర్సన్ అనే ఈ సినిమా చేశాను. కింది నుంచి కష్టపడి పైకి వచ్చాడు. ఎప్పుడూ లేనంత బడ్జెట్ పెడుతున్నాం కాబట్టి, సినిమాకి న్యాయం చేస్తాడని హీరోగా సెలెక్ట్ చేశాం.



# అలా చేస్తే ఫస్ట్ బిగ్గెస్ట్ మూవీగా అఖండ -2

నిర్మాతలకు సేఫ్ సైడ్ గా మారిన ఓటీటీలు గత నెలలో షాకిచ్చాయి. సినిమా హిట్, ఫ్లాప్ ఆధారంగా ఓటీటీలు సినిమాను కొనుక్కోవడం స్టార్ట్ చేశాయి. గతంలో అయితే హిట్టా , ఫట్టా అన్నది సంబంధం లేకుండా అగ్రిమెంట్ చేసుకున్న అమౌంట్ కు సినిమా కొనేవాళ్లు. కానీ.. ఇప్పుడు ఆ రూల్ మారింది. థియేటర్లలో సినిమా బాగా ఆడితేనే అగ్రిమెంట్ అమౌంట్ పై 25 శాతం అదనంగా చెల్లించనున్నాయి ఓటీటీలు. ఒకవేళ బాగా ఆడకపోతే అగ్రిమెంట్ అమౌంట్ నుంచి 25 శాతం తగ్గించనున్నాయి. అయితే ఈ కొత్త నెట్ ఫ్లిక్స్ మోడల్ ను ఫాలో కానున్న తొలి భారీ చిత్రంగా అఖండ – 2



తాండవం నిలవనుంది. రిలీజుకు రెడీ అయిన ఈ బిగ్గెస్ట్ మూవీ.. కొత్త ఓటీటీ రూల్స్ ను పాటించనుంది. కాగా.. చిన్న సినిమాలైతే 2–3 వారాలకు, కంటెంట్ ఉన్న సినిమాలు, పెద్దసినిమాలైతే గరిష్టంగా నాలుగు వారాలకు ఓటీటీల్లో రిలీజవుతున్నాయి. దీంతో థియేటర్లలో సినిమాలు చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తి చూపడం లేదు. కారణం ఏంటో అందరికీ తెలుసు. సినిమాల టికెట్ల రేట్లతో పాటు వాటర్ బాటిల్, పాప్ కార్న్, ఇతర స్నాక్స్ రేట్లు భారీగా ఉండటమే. నలుగురు ఫ్యామిలీ మెంబర్స్ కలిసి సినిమా చూడాలంటే కనీసం రూ.2000 ఖర్చు చేయాల్సిన పరిస్థితి. ఇక అఖండ –2 సినిమా విషయానికొస్తే.. బోయపాటి శ్రీను – బాలయ్యల క్రేజీ కాంబినేషన్లో తెరకెక్కిన సినిమ. మరో రెండ్రోజుల్లా సినిమా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ తో భారీ హైప్ క్రియేట్ అయింది. థియేటర్లలో అఖండగా బాలకృష్ణ రుద్రతాండవం కన్ఫర్మ్ అంటూ.. ఫ్యాన్స్ నెట్టింట పోస్టులు పెడుతున్నారు.

# దీపికాకు అర్చన స్ట్రాంగ్ కౌంటర్

కొణె గత కొద్ది కాలంగా నిత్యం వార్తల్లో నిలుస్తోంది. చాలా రోజులు గ్యాప్ తీసుకున్న ఆమె ఇటీవల మళ్లీ ఇండస్ట్రీకి రీఎంట్రీ ఇచ్చింది. ఈక్రమంలోనే దీపికాకు పలు భారీ ప్రాజెక్టస్‌లో నటించే అవకాశం వచ్చింది. కానీ ఆమె 8 గంటల పని దినాలు ఉండాలని దర్శకనిర్మాతలకే కండిషన్స్ పెట్టడంతో సెలెక్ట్ చేసిన ప్రాజెక్టస్ నుంచి తొలగించడంతో వివాదం కాస్త మరింత ముదిరింది. ఇక 'స్పిరిట్, కల్కి వంటి సినిమాల్లో దీపికాను సెలెక్ట్ చేసి తొలగించేశారు. కేవలం 8 గంటలు మాత్రమే పని చేస్తానని చెప్పడమే దీనికి కారణం అనే ప్రచారం జరుగుతోంది. ఇక కొందరు ఆమెకు సపోర్ట్‌గా నిలుస్తుండగా.. మరికొందరు మాత్రం వ్యతిరేకంగా ఉన్నారు. తాజాగా, ప్రొడ్యూసర్ అర్చన ఓ ఇంటర్వ్యూలో భాగంగా పని గంటల ఇష్యూపై స్పందించి అసలు నిజాలు బయటపెట్టింది. ఉ9నుంచి 5 గంటల వరకు షూటింగ్ అనేది జరగని పని. ఎందుకంటే డిఫరెంట్ టైమ్స్ ఆఫ్ కాల్ షీట్స్ ఉంటాయి. కొన్ని సందర్భాల్లో సన్‌రైజ్ కాల్ షీట్ ఉంటే.. ఇంకొన్ని సార్లు సన్సెట్ కాల్ షీట్ ఉంటుంది. ఒకవేళ ఆధివారం షూటింగ్ చేశామంటే.. కాల్ షీట్స్ కాస్ట్ డబుల్ అవుతుంది. ఒక సినిమాకు సంబంధించిన ఒక టైం ఫ్రేమ్ పెట్టుకున్నప్పుడు దానిలో కచ్చితంగా ఫినిష్ చేయాల్సి వస్తుంది. ఒకవేళ అలా ఫినిష్ చేయకుంటే.. చాలా ప్రాజెక్టస్‌పై ఇంట్రెస్ట్‌లు పెరిగిపోతాయి. మేము ప్రొడక్షన్ హౌస్ పరంగా కరెక్ట్ సమయానికి శాలరీస్ ఇవ్వాలి. అలా చేయాలంటే టైమ్ పాటిస్తే సరిపోదు.. పని కూడా ముఖ్యమే. నేను నిజంగా చాలా సంతోషంగా ఉన్నాను. ఎందుకంటే ఇటీవల ఓటీటీల వలన.. అవే రిలీజ్ డేట్ కరెక్ట్‌గా పెట్టడం వల్ల షూటింగ్స్ కూడా పూర్తవుతున్నాయి. కొన్న మాత్రం విడుదల వాయిదా పడుతున్నాయి'' అని చెప్పింది. ఇక ఇందుకు సంబంధించిన వీడియో చూసిన వారంతా అర్చన చెప్పింది నిజమని అంటున్నారు. దీపికాలాగా ఉంటే.. చాలా ఇబ్బందులు వస్తాయని అంతా అభిప్రాయపడుతున్నారు.



# నా కెరీర్‌లో దీ బెస్ట్ చాన్స్ ఇది

ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే హీరో, హీరోయిన్‌గా నటించిన మూవీ 'ఆంధ్ర కింగ్‌తాలూకా'. మహేష్ బాబు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా విడుదలకు ముందే నుంచి భారీ బజ్ క్రియేట్ అయింది. నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ఆంధ్రకింగ్ తాలూకా' పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. బాక్సాఫీసు వద్ద సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోంది. ఈక్రమంలో.. తాజాగా, మూవీ మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఇక ఇందులో హీరోయిన్‌గా చేసి భాగ్యశ్రీ.. తన నటనకు మంచి రెస్పాన్స్ దక్కినందుకు సంతోషంగా ఉన్నట్లు తెలిపింది. అలాగే మహాలక్ష్మి పాత్ర చేయడం గర్వంగా ఫీల్ అవుతున్నట్లు వెల్లడించింది. సక్సెస్ మీట్‌లో భాగశ్రీ ఈ సినిమా తనకు ఎంత ముఖ్యమో మాట్లాడుతూ.. ఉనిజం చెప్పాలంటే నేను ఈ సినిమాలో నటించకపోయి ఉంటే చాలా బాధపడేదాన్ని. నా కెరీర్‌లోనే నాకు దొరికిన మంచి చాన్స్ ఇది. ఇంత మంచి పాత్రను వదులుకుని ఉంటే కచ్చితంగా ఫీల్ అయ్యేదాన్ని. ఇందులో నా పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. నేను అలాంటి పాత్రలో కనిపించినందుకు చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాను. నేను నిజజీవితంలో మహాలక్ష్మిగా లేనని రిగ్రెట్‌గా ఫీల్ అవుతున్నా. 'ఆంధ్ర కింగ్ తాలూకా' టీమ్ లేకపోతే.. నేను లేను. ఈ బ్యూటిఫుల్ స్టోరీలో నన్ను భాగం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను'' అని చెప్పింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక ఆమె పాత్రపై సినీ ప్రముఖులు, ప్రశంసలు కురిపిస్తున్నారు. క్రిటిక్స్ కూడా ఆమె నటనను మెచ్చుకుంటున్నారు. హిట్స్ సొంతం చేసుకోలేకపోయినా భాగ్యశ్రీ ప్రేక్షకుల మనసులు కొల్లగొడుతోంది.



# యూత్‌కి బాగా కనెక్ట్ అయ్యే సినిమా

హీరో శ్రీ నందు నటిస్తున్న నూతన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ సినిమాకి బ్యాకింగ్. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందు నెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు.



ఈ చిత్రంలో యామిని భాస్కర్ కథానాయికగా నటించగా, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రీ, మౌనిక కీలక పాత్రలు పోషించారు. ఈనెల 12న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. హీరో శ్రీ నందు మాట్లాడుతూ' ఈ సినిమాకి మీలాంటి యువకుడి కథ అనే ట్యాగ్లైన్ పెట్టాం. ఈ కథ కూడా ఇప్పుడున్న సొసైటీకి రిలేట్ అయ్యేలాగా యూత్‌కి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు, డైరెక్టర్ సాయి రాజేష్, అనుదీప్ ఈ సినిమా చూసి చాలా అ భిన ందించారు. సురేష్ బాబు చూసి వెంటనే సైన్ చేశారు. నిర్మాతగా నేను ప్రాఫిట్‌లో ఉన్నాను. ఈ సినిమాని తీసుకున్న సురేష్ బాబు కూడా చాలా హ్యాపీగా ఉన్నారు. ఇది టేబుల్ ప్రాఫిట్ ఫిలిం. ఇప్పుడు చాలా కాన్ఫిడెంట్‌గా చెప్తున్నా. ఈసారి విజయం మనదే. సినిమా చూడండి. ఫస్ట్ ఆఫ్ కొందరికి నచ్చుతుంది. సెకండాఫ్ అందరికీ నచ్చుతుంది. సినిమా మీకు నచ్చకపోతే ప్రెస్ మీట్ పెట్టి మరి మీకు క్షమాపణలు చెప్తాను. ఇది పొగరుగా చెప్పడం లేదు చాలా వినయంగా చెప్తున్నాను. ఒకవేళ ఫెయిల్ అయినా ఇక్కడే ఉంటా, సినిమాలు చేస్తాను. గెలిచే వరకు ప్రయత్నిస్తూనే ఉంటాను. అందరూ థియేటర్స్‌కి వచ్చి సినిమా చూడండి' అని తెలిపారు. 'ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. నందు కసితో వర్క్ చేయడం వల్లనే ఇంత అద్భుతంగా వచ్చింది' అని డైరెక్టర్ వరుణ్ రెడ్డి చెప్పారు.

# 'మోగ్లీ' ట్రైలర్ రిలీజ్

హీరో రోషన్ కనకాల తన రెండవ చిత్రంగా 'మోగ్లీ 2025'లో నటిస్తున్నారు. సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. మంగళవారం కథానాయిక రష్మిక మందన్న ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ విలన్ పాత్రను పోషించిన బండి సరోజ్ కుమార్ పరిచయంతో ప్రారంభమవుతుంది. కథనం మోగ్లీ ప్రశాంతమైన ప్రపంచానికి మారుతుంది. అతని గర్ల్ ఫ్రెండ్, చెవిటి–మూగ డ్యాన్సర్, అడవిలో షూటింగ్ చేస్తున్న ఫిల్మ్ యూనిట్‌లో భాగం. దర్శకుడు ఆమెతో ఫ్లిర్ట్ చేయడానికి ప్రయత్నించినప్పుడు, మోగ్లీ వార్నింగ్ ఇస్తాడు. సరోజ్ కుమార్ ఆ ప్రాంతంలో పోస్టింగ్ కావడం, ఆ అమ్మాయి పట్ల అతనికి ఉన్న ఆసక్తితో ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయి. ఆమెను రక్షించాలని నిశ్చయించుకున్న మోగ్లీ యుద్ధానికి సిద్ధమవుతాడు. ఈనెల 12న విడుదల కానున్న ఈ చిత్రంపై ట్రైలర్ అంచనాలని భారీగా పెంచింది అని చిత్ర యూనిట్ తెలిపింది.





## చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

### రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలి

**కర్నూలు డిసెంబర్ 3 వుదయం న్యూస్ ప్రతినిధి :**2023 వ సంవత్సరం సమ్మె కాలపు మినిట్స్ కాపీని కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు అయినప్పటికీ వేతనాల పెంపు సంక్షేమ పథకాల అమలు ఈ రెండిటిని నేటి వరకు అమలు చేయకపోక రోజు రోజుకు రెండు యాపులలో ఆధార్లు ఆపార్,అభ, మొదలగు పనులన్నింటినీ పెంచి టీచర్లను హెల్పర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేయిస్తూ స్ట్రైక్ చేసి డిసెంబర్ 12వ తేదీ నాటికి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో శాఖ మంత్రివర్యులు అనేక పర్యాయములు కలిసినప్పటికీ పరిష్కరించకపోగా పని భారం పెరుగుతున్న సందర్భంలో ఇచ్చే గౌరవ వేతనాలతో కుటుంబ నిర్వహణ అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ చాలా ఇబ్బందులు పడుతూ చేతి డబ్బులు పెట్టి పని చేస్తున్నారు. 2జీబీ మొబైల్స్ లో ఈ పనులన్నింటినీ చేయలేక, సంబంధిత అధికారులు తీవ్రవతులకు గురి చేస్తున్నారు. పై సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 12వ తేదీన అన్ని కలెక్టర్ కార్యాలయాల ముందు ఒకరోజు నిరసన ప్రదర్శన చేయుటలో భాగంగా మన కర్నూలు కలెక్టరేట్ నందు కూడా నిరసన ప్రదర్శనలు చేస్తున్నామని సంబంధిత ప్రాజెక్ట్ డైరెక్టర్ రెండు యూనిట్లకు సంబంధించినటువంటి ప్రతినిధుల బృందం, జె. లలిత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం, సీఐటీయూ రాష్ట్ర నాయకులు పి నిర్మలమ్మ.చంద్రశేఖర్ ఏఐటీయూసీ సిటీ సెక్రెటరీ,కె. చౌడేశ్వరి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, టీ.కాంతమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి, సిఐటియు నాయకులు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షులు దర్గా. సిఐటియు న్యూ సిటీ నగర కార్యదర్శి నరసింహులు కలిసి పిడి వినతిపత్రం ఇవ్వడం జరిగినది.



## పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయండి

### జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు

**ఎర్రగుంట్ల, డిసెంబర్ 03, (వుదయం ప్రతినిధి)** స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులన్నీ త్వరగా పూర్తిచేయాలని జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కేసులకు సంబంధించి పలు రికార్డులను పరిశీలించారు. రాత్రిళ్లు అనుమానంగా తిరిగే వారిని పూర్తిస్థాయిలో విచారించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా ఉంచాలని, అలాగే పాత నేరస్తుల కదలికలపై కూడా ఎప్పటికప్పుడు అరాతీస్తూ ఉండాలని ఆదేశించారు. సమస్యలపై పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారితో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీఐ విశ్వనాథ్ రెడ్డి, ఎస్సై నాగ మురళి, సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీల రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టత నివ్వాలి

### రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ నాయకుల డిమాండ్

**కర్నూలు డిసెంబర్ 3 వుదయం న్యూస్ ప్రతినిధి :**ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లపై ప్రభుత్వం వెంటనే స్పష్టతనివ్వాలని కర్నూలు బిర్లా కాంపౌండ్‌లోని సాయి వసంత్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశాన్ని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆనంద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించగా, బీసీ రిజర్వేషన్ల పోరాట సమితి జాతీయ కార్యదర్శి బత్తుల లక్ష్మీకాంతయ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు అయ్యన్న యాదవ్, బిసి ఫెడరేషన్ అధ్యక్షుడు ధనుంజయ ఆచారి, అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు సింధూ నాగేశ్వరరావు, మహిళా సంఘం అధ్యక్షురాలు చంద్రిక, సీనియర్ మహిళా నాయకురాలు నాగేశ్వరి నాయుడు, బీసీ సంఘాల చైర్మన్ టీజీ శ్రీనివాసులు, బీసీ యువ నాయకులు శ్రీరామ్ యాదవ్, వెంకటేశ్వర్లు, రవి, రాము యాదవ్, భరత్ భూషణ్, లక్ష్మన్న, ప్రియాంక యాదవ్, రాము, సవారన్న తదితరులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "జనాభాలో సగం భాగం ఉన్న బీసీ వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్యాయం ఎదుర్కొంటున్నాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం 50% రిజర్వేషన్లు ఇవ్వాలనే విషయంపై ప్రభుత్వం తక్షణం స్పష్టతనివ్వాలి. శాస్త్రీయ పద్ధతిలో కుల గణన నిర్వహించి బీసీల నిజమైన జనాభా సంఖ్యను ప్రకటించాలి. వివిధ బీసీ కులాల కార్పొరేషన్లకు తగిన బడ్జెట్ కేటాయించాలి. బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి. బీసీ విద్యార్థులకు 100% ఫీజు రీయింబర్స్మెంట్‌ను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. బీసీల హక్కుల కోసం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కోసం దశల వారీగా రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.



## ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు మండలం సమిశ్ర గూడెంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి దుర్గేష్

**నిడదవోలు డిసెంబర్ 3 వుదయం న్యూస్** ఓ వైపు ఓ ప్రజల ఆరోగ్యం, మరోవైపు నిడదవోలు నియోజకవర్గం అభివృద్ధి, ఇంకోవైపు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం నిడదవోలు మండల కేంద్రంలోని సమిశ్రగూడెం ఎంపీడీవో కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా నిడదవోలు నియోజకవర్గంలో అనారోగ్యం బారిన పడిన 58 మంది బాధితులకు రూ.31,91,914 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ పంపిణీ చేశారు. అందులో 54 మందికి రూ.25,66,914 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, నలుగురికి రూ.6.25 లక్షల విలువైన ఎల్ వోసీ పత్రాలను అందించామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని , ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి క్రింద 495 మందికి రూ.3,64,37,367 మేర లబ్ధి చేకూర్చామని వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు మంత్రి దుర్గేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# దీర్ఘకాలిక ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు

- నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి
- పెండింగ్ భూ సమస్యల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి





**కడప, డిసెంబర్ 03, (వుదయం ప్రతినిధి)** జిల్లాలో దీర్ఘకాలికంగా రెవెన్యూ డివిజన్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి వై ఎస్ ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారు.ఇందులో భాగంగా బుధవారం కలెక్టరేట్ లోని సభాభవన్ లో ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ను నిర్వహించారు.ఈ ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తో కలసి ప్రజా పిర్యాదులను పునఃపరిశీలన చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోంది. ప్రభుత్వం అందించే సేవలో రెవెన్యూ సేవలు ప్రధానమైనవి ఇందులో భాగంగా దీర్ఘకాలికంగా పరిష్కారం కాని భూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించారు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి. ఇందుకు ఆర్ డిఓ లు వారి పరిధి లో గల మండలాల వారీ గా అధికారులు, రికార్డులతో సహా హాజరు అయ్యారు.ప్రజా ఫిర్యాదులలో రెవెన్యూ,భూ సమస్యలు, కోర్టు వ్యవహారాలు, కుటుంబ భాగ పరిష్కారాలు తదితర అంశాలకు సంబంధించిన అందిన అర్జీలపై ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి పలు సూచనలు, సలహాలు అందించారు. వీటితో పాటుగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వారికి ఈ జిల్లా కు సంబంధించి అందిన పిర్యాదులను మరియు రెండు సార్లు కన్నా ఎక్కువ సార్లు ఫిర్యాదు చేసిన వారి పిర్యాదుల పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టర్ ప్రతి అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడుతూ రెవెన్యూ కు సంబంధించి గ్రామస్థాయి రికార్డులు తో సరిచూసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. ప్రజా ఫిర్యాదుల పెండెన్సీ నమోదు శాతం "0" స్థాయి లోకి వచ్చేలా ఫిర్యాదులన్నింటినీ పునఃపరిశీలించి అర్జీదారులకు సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తున్నారు. దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతూటి కుటుంబ తగాదాల నేపథ్యంలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అర్జీదారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు వారి వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు ఎలాంటి కొరత లేకుండా సీటింగ్,భోజన సదుపాయాలను కల్పించారు.వై ఎస్ ఆర్ కడప జిల్లాలో ప్రజా పిర్యాదుల పరిష్కారం నకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చేస్తున్న కృషి కి అర్జీదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ ప్రత్యేక ఫిర్యాదుల కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప,జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, సర్వే ల్యాండ్స్ ఏడీ మురళీ కృష్ణ,అన్ని మండలాల తహశీల్దార్లు, ఆర్ఐ లు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.




## అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేయాలి

- ఇంటి స్థలాల కోసం 16న ఆందోళన
- స్థానిక సమస్యలపై ఆర్ సీపీ యాత్రలు.
- 16న చలో కార్పోరేషన్
- ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

**కడప, డిసెంబర్ 03, (వుదయం ప్రతినిధి)** అర్హులైన పేదలందరికీ కూటమి ప్రభుత్వం ఇంటి స్థలాలను, ఇళ్లను, రేషన్ కార్డులను, పింఛన్లను, మంజూరు చేయాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి కోరారు.బుధవారం తన కార్యాలయం నందు నగరంలోని స్థానిక సమస్యలపై, పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలంటూ, కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి పేదలకు ఎక్కడ కూడా ఇంటి స్థలాలను ఇవ్వలేదని, ఎప్పుడో నిర్మించిన ఇల్లు మాత్రమే ఇప్పుడు ప్రారంభించి గొప్పలు చెప్పుకుంటున్నారని, కూటమి ప్రభుత్వం కొత్తగా ఇంటి స్థలాలను ఇళ్లను ఇవ్వలేదన్నారు. దీనితోపాటు నగరంలో స్థానిక సమస్యలు పరిష్కరించడంలో పాలక అధికారులు పూర్తిగా విఫలం చెందారని, రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మంచినీరు, వీధిదీపాల సమస్యలు, నగర శివారు ప్రాంతాలలో అధికంగా దర్శనమిస్తున్నాయని, వాటన్నిటిని గుర్తించి అధికారులకు తెలియచెప్పే పనిలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ, నేటి నుండి 12 రోజులపాటు నగరంలో విస్తృతంగా పర్యటనలు చేయనుందని ఆయన తెలిపారు. ఈనెల 16వ తేదీన స్థానిక సమస్యలు, ఇంటి స్థలాలు, ఇల్లు రేషన్ కార్డులు, పింఛన్ల కోసం చలో కార్పొరేషన్ కార్యాలయం నందు పెద్ద సంఖ్యలో జన సమీకరణ చేసి ఆందోళన నిర్వహించనున్నామని తెలిపారు.కార్యక్రమంలో ఆర్టియు రాష్ట్ర కార్యదర్శి సిద్దిరామయ్య, ఆర్ సి పి నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, తస్లీమ్, బాల చెన్నయ్య, డి జి హెచ్ పిఎస్ నాయకులు వెంకటేష్, ఓబులేసు, నగర కమిటీ సభ్యులు,రవి, శంకరయ్య, చినసుబ్బయ్య, నూర్ భాషా పాల్గొన్నారు.

## డాక్టర్ వేధింపులు.. మహిళ ఆత్మహత్యాయత్నం



**జమ్మలమడుగు, డిసెంబర్ 03, (వుదయం ప్రతినిధి)** మొరగుడి ప్రాథమిక చికిత్స కేంద్రంలో డాక్టర్ సఫియా వేధింపులు తాళలేక అదే ఆసుపత్రిలో అటెండర్ గా పనిచేసే సుజాత ఒంటికి నిప్పంటించుకుని ఆత్మహత్యయత్నం చేసింది. సుజాత దళిత మహిళ అనే భావంతో వైద్యురాలను వేధించేది. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వైద్యురాలని సస్పెండ్ చేయాలి అని బాధితులు భర్త వేడుకుంటున్నాడు.



## అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 03, (వుదయం ప్రతినిధి)** స్థానిక ప్రొద్దుటూరు పట్టణం నందు బుధవారం మున్సిపల్ అనీబిసెంట్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉన్న " స్త్రీ శక్తి భవనం నందు" పట్టణ పేదరిక నిర్మూలన మెప్మా ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ- వేడుకను నిర్వహించారు.ఈ సమావేశంలో ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ మాట్లాడుతూ దివ్యాంగులు జీవనోపాధి పొందడానికి (మెప్మా) ద్వారా దివ్యాంగుల డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారు.దివ్యాంగులు జీవనోపాధి లేదా స్వయం వ్యాపారం చేసుకోవడానికి సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు. పట్టణ పట్టణ మెప్మా టీ ఈ మహాలక్ష్మి గమాట్లాడుతూ అమ్మ దివ్యాంగుల డ్వాక్రా సంఘానికి 10 లక్షల రూపాయల లోన్ మంజూరు అయిందని ఈ సమావేశంలో చెక్ చెక్కును దివ్యాంగులకు అందించారు. ఈ సమావేశంలో దివ్యాంగులు కోఆర్డినేటర్స్ విమల, రసూలమ్మ, ఎనాక్, ఆర్పీలు విజయలక్ష్మి , సరస్వతి పాల్గొన్నారు.



## రైతన్న మీకోసం పై అవగాహన కార్యక్రమం

### హాజరైన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

**చీరాల డిసెంబర్ 3, వుదయంవుదయం ప్రతినిధి** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతన్న మీ కోసం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మంగళవారం స్థానిక వేటపాలెం మండలం, పాపాయి పాలేంలోని రైతు భరోసా కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సదస్సుకు హాజరైన రైతులకు వ్యవసాయ అధికారులు, అగ్రికల్చర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు వివిధ అంశాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా కేంద్రాల సేవలు, పంటల బీమా, పెట్టుబడి సాయం వంటి పథకాలు రైతులకు ఎలా అండగా ఉన్నాయో వివరించారు. రైతుల సమస్యలను ఆలకించిన ఎమ్మెల్యే ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, రైతులకు పూర్తి భరోసాగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.ఈనాటి అవగాహన సదస్సుకు టిడిపి యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, ఏ ఎం సి చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల మున్సిపల్ ఛైర్మన్ మీంచాల సాంబశివరావు, పాపాయిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు పులి వెంకటనారాయణ, అధికారులు, స్థానిక తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, రైతులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

### రైతన్నా– మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే వరద




**ప్రొద్దుటూరు, డిసెంబర్ 03, (వుదయం ప్రతినిధి)** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి బుధవారం మండల పరిధిలోని ఉప్పరపల్లె గ్రామంలో జరిగిన రైతన్నా! మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని, పాడిపంటల పై అధికంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజానీకం ఆదారపడి వుందని వివరించారు. కాగా ప్రస్తుతం వ్యవసాయం గతంతో పోల్చితే ఆశాజనకంగా లేదని, పెట్టుబడి అధికమవ్వడంతో పాటు రాబడి తగ్గిందని వివరించారు. కావున రైతాంగం పురుగు మందుల వాడకం తగ్గించి, ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుతం ప్రజల వద్దకే వ్యవసాయాధికారులు విచ్చేసి వారు సమస్యలు తెలుసుకుని వాటిని ప్రభుత్వానికి చేరవేసి పరిష్కారం కోసం కృషి చేస్తారని, అదేవిధంగా గ్రామాల్లో వ్యవసాయాధికారులు అందుబాటులో వుంటారని, వారి సలహాలు, సూచనలు పాటించాలని వివరించారు. ప్రస్తుతం సాంకేతి పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిందని ఆ టెక్నాలజీ సహాయంతో, వ్యవసాయాధికారుల సలహాలు పాటిస్తూ రైతులు కూడా వ్యవసాయం ఆధునిక పద్దతులలో నిర్వహించి, పెట్టుబడి తగ్గించుకొని రాబడి పెంచుకొని, ఆరోగ్యకరమైన పంటలను ప్రజలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేడిఏ చంద్రానాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వద్ది సురేఖ, ఏడి అనిత, ఉప్పరపల్లె సుధాకర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, బొజ్జవారి పల్లె లక్ష్మయ్య, ఏఓ వరహరి, లింగాపురం ఏజిఆర్ బ్యాంకు చైర్మన్ సిద్దారెడ్డి నాగముని రెడ్డి, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.






## ఆంక్షలు విధిస్తే
# ఆ దేశాలే నష్టపోతాయి..

- సమస్యను సృష్టించిన వాళ్లే పరిష్కరించుకోవాలి
- నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం
- విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు



**న్యూ ఢిల్లీ :** అమెరికా, ఐరోపా దేశాల్లో వలసల ఆంక్షలపై విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే.. వాటి సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందన్నారు. చివరకు ఆ దేశాలే నష్టపోతాయని హెచ్చరించారు. ఢిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈమేరకు మాట్లాడారు. చాలా సందర్భాల్లో వాళ్లే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ''నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఈ సంక్షోభానికి ఎటువంటి సంబంధం లేదు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే.. అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే. గత రెండు దశాబ్దాల్లో ఉద్దేశపూర్వకంగా, అన్ని తెలిసే తమ వ్యాపారాలను విదేశాలకు విస్తరించాయి. ఇది వారి వ్యూహం. కాబట్టి.. ఈ సమస్యలకు స్వయంగా పరిష్కార మార్గాలు కనుగొనాలి. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలనేవి ఇరుపక్షాలకు ప్రయోజనమని పాశ్చాత్య దేశాలు గుర్తించాలి. ఒకవేళ పెద్దఎత్తున ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి. ప్రపంచం అధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ.. నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుంది. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదు'' అని జైశంకర్ పేర్కొన్నారు. ఈ ఒత్తిళ్లను సమతుల్యం చేసుకునేందుకు పాశ్చాత్య దేశాలు చివరకు ఓ మార్గాన్ని కనుగొంటాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇన్‌స్టాల్ చేయడం తప్పనిసరేం కాదు

- సంచార్ సాథీ యాప్‌పై కేంద్ర ప్రభుత్వం
- గతంలోని ఆదేశాలు ఉపసంహరించుకున్న కేంద్రం
- అయినా వేగంగా పెరుగుతున్న యాప్ యూజర్లు
- ఒక్కరోజులో ఆరు లక్షల మంది యాప్‌లో రిజిస్టర్




**న్యూ ఢిల్లీ :** కొత్తగా వచ్చే సెల్‌ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను ముందుగానే ఇన్‌స్టాల్ చేయడం తప్పనిసరేం కాదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు గతంలో జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకుంటున్నట్లు టెలికాం విభాగం బుధవారం ప్రకటించింది. సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం కొత్తగా వచ్చే సెల్‌ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే చర్యని విపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఎవరితో సంప్రదించకుండా నియంతృత్వంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆరోపించాయి.

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల తర్వాత స్వచ్ఛందంగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న వారి సంఖ్య పదింతలు పెరిగింది. తమ లక్ష్యం కూడా ఇదేనని కేంద్రం తాజా ప్రకటనలో అభిప్రాయపడింది. ''సంచార్ సాథీ యాప్ యూజర్లు వేగంగా పెరుగుతున్నారు. తప్పనిసరి చేయడం వెనక ఉద్దేశం కూడా ఇదే. తద్వారా దీని గురించి తెలియని వాళ్లకు అవగాహన కల్పించాలి అనుకున్నాం. గడిచిన ఒక్కరోజులో ఆరు లక్షల మంది యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నారు. ఇది దాదాపు పదింతల పెరుగుదల. సంచార్ సాథీకి ఆదరణ పెరిగిన నేపథ్యంలో ముందస్తు ఇన్‌స్టలేషన్‌ను తప్పనిసరి చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయించింది'' అని టెలికాం విభాగం తమ ప్రకటనలో పేర్కొంది.

# రాష్ట్రాన్ని మోడల్ స్టేట్‌గా తీర్చిదిద్దుతా




**మొదటి పేజీ తరువాత..**

కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు. చరిత్రలో ఎప్పుడు లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**వ్యవసాయం ద్వారా ఆరు శాతం ఆదాయం..**


'వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం.. ఈ రంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**నదులను అనుసంధానం చేస్తాం..**

'జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థితుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.




## పారదర్శకంగా ఉండేలా
# చూసుకోవాలి



**మొదటి పేజీ తరువాత..**

బీజేపీ ఎంపీలకు హితబోధ చేశారు. అంతేగాకుండా ఆ రాష్ట్రంలో బీజేపీ ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని గుర్తుచేశారు. 2021లో ఆ సంఖ్య 65కు చేరింది. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలతో పేర్కొన్నారు. కాగా.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందన వచ్చింది.

ఇదిలాఉంటే.. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'బీజేపీ కమిషన్'గా మారిందని, ఢిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఎన్ని కేంద్ర సంస్థలను రాష్ట్రంలోకి తీసుకువచ్చినా.. ఎంత ఖర్చుపెట్టినా తనను రాజకీయపరంగా ఓడించలేరని గతంలో విరుచుకుపడ్డారు. ''మీరు నన్ను లక్ష్యంగా చేసుకుని బెంగాల్‌లో రాజకీయంగా దెబ్బకొట్టాలని చూస్తే... దేశవ్యాప్తంగా మీ పార్టీ పునాదులను కదిలిస్తా. గాయపడిన పులి మరింత ప్రమాదకరమైనది'' అని బీజేపీపై ధ్వజమెత్తారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితా బయటకు వచ్చిన తర్వాత.. ఈసీ, బీజేపీ సృష్టించిన గందరగోళాన్ని ప్రజలు గుర్తిస్తారని తెలిపారు. ఈ ఎస్ఐఆర్‌ను ఈ ప్రక్రియను రెండు, మూడేళ్లపాటు నిర్వహిస్తే సహకరిస్తామని చెప్పారు.

# అమరావతి అభివృద్ధి పనులు వేగవంతం



**మొదటి పేజీ తరువాత..**

అయ్యారు. ఈ సమావేశానికి తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ కుమార్, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, గుంటూరు కలెక్టర్ తమీమ్ అన్సారియా, పల్నాడు కలెక్టర్ కృతికా శుక్లా హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడారు. రెండో విడత భూ సమీకరణపై ఎమ్మెల్యేలు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు. అమరావతికి రెండో విడత భూ సమీకరణపై చర్చించామని తెలిపారు. రాజధానిలో స్మార్ట్ పరిశ్రమలు పెట్టడంతో భూముల విలువ పెరుగుతుందని చెప్పుకొచ్చారు. స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు కోసం చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. భూ సమీకరణపై ఎమ్మెల్యేలు శ్రావణ్, ప్రవీణ్ రైతులతో మాట్లాడుతున్నారని గుర్తుచేశారు. భూ సమీకరణ కోసం రైతులు గ్రామసభల్లో సమ్మతి తెలిపారని అన్నారు.

రెండోవిడత భూసేకరణ కోసం గ్రామాల్లో ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 5వ తేదీ తర్వాత రెండో విడత భూ సేకరణ ప్రారంభవుతోందని తెలిపారు. భూసమీకరణలో అనుభవం ఉన్న అధికారులను నియమించాలని కలెక్టర్లను ఆదేశించామని పేర్కొన్నారు. జరీబు భూములు, గ్రామ కంఠాల సమస్యలపై జిల్లా కలెక్టర్లు దృష్టి సారించారని చెప్పుకొచ్చారు. కొంతమందికి వాస్తు ప్రకారం ప్లాట్స్ రాలేదనే ఆరోపణలు ఉన్నాయని.. రైతుల అపోహలు తొలగించటం కోసమే త్రిసభ్యకమిటీ పనిచేస్తోందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# వీధి కుక్కల దాడి ఘటనపై స్పందించిన సీఎం రేవంత్

- మెరుగైన వైద్యం.. తక్షణ సాయం అందించాలని ఆదేశం
- వీధి కుక్కల కట్టడిపై అధికారులు చర్యలు చేపట్టాలని అదేశం



**వుదయం, హైదరాబాద్**

హైదరాబాద్ లోని హయత్ నగర్‌లో మూగ బాలుడు ప్రేమ్ చంద్ పై వీధి కుక్కలు దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఢిల్లీలో ఉన్న ఆయన ఉదయం పేపర్లలో ఈ ఘటన వార్త చూసి చలించిపోయారు. బాలుడి పరిస్థితిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సీఎంఓ అధికారులతో మాట్లాడారు. బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని అదేశించారు. బాలుడు త్వరగా కోలుకోవాలని ఆ కాంక్షించారు. బాలుడికి అవసరమైన తక్షణ సాయం అందించాలని సూచించారు. కమిషనర్ స్వయంగా బాలుడిని పరామర్శించటంతో పాటు, కుటుంబాన్ని కూడా కలవాలని వారి బాగోగులు పరిశీలించి, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఆదేశించారు. వీధికుక్కల దాడులు.. గతంలో జరిగిన సంఘటనలు అనుభవాల ను దృష్టిలో పెట్టుకొని... తక్షణం వీధి కుక్కల కట్టడిపై అధికారులు చర్యలు చేపట్టాలని అదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి
# మెరుగైన వ్యవస్థ తీసుకువస్తున్నాం



**మొదటి పేజీ తరువాత..**

అధికారులు బాధ్యులు అవుతారని సూచించారు. స్వయంగా ఫిర్యాదుదారుతో తాము మాట్లాడామని తెలిపారు. ప్రతి సమస్యను సమగ్రంగా పరిశీలిస్తున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబు ఆదేశాలతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గుర్తుచేశారు. తమపై నమ్మకంతోనే ఎక్కువ అర్జీలు వస్తున్నాయని తెలిపారు. సమస్యలను కేటగిరీల వారీగా విభజించి ప్రయత్నిస్తున్నామని వివరించారు. గ్రీవెన్స్ వ్యవస్థ రొటీన్‌గా జరిగేది కాకూడదని సూచించారు. ఈ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సుమారు 34 వేల అర్జీలు పరిష్కరించామని గుర్తుచేశారు.

తమ ప్రభుత్వం మామిడి రైతులకు గిట్టుబాటు ధరతో కొన్నామని చెప్పుకొచ్చారు. బార్లీ, పొగాకు కొన్నామని.. ప్యాడీ కొనుగోలు చేశామని... తాజాగా మొక్కజొన్న సమస్య తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అరటి కొనుగోళ్లపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పుకొచ్చారు. మార్కెట్ అవకతవకలపై ప్రభుత్వం మానిటరింగ్ చేస్తున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను రెండేళ్లలో పునర్నిర్మించాం



**మొదటి పేజీ తరువాత..**

కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మార్గదర్శకంలో రెండేళ్లలో సామాన్యులకు రెవెన్యూ సేవలను చేరువ చేశామని పొంగులేటి తెలిపారు. భూ హక్కుల నుంచి రిజిస్ట్రేషన్ల వరకు ప్రతి పౌరుడికి మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ధరణీ దరఖాస్తులకు మోక్షం కల్పించాం. అధికారం చేపట్టిననాటికి 2.45 లక్షల ధరణీ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ తర్వాత మరో నాలుగు లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటినీ పరిష్కరించి ప్రజల సంతృప్తికి తొలి అడుగు వేశాం. ధరణి పోర్టల్ బాధ్యతలను ప్రభుత్వ సంస్థలకు అప్పగిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ధరణి పోర్టల్ నిర్వహణను టెరాసిస్ అనే విదేశీ సంస్థ నుంచి కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసికి అప్పగించడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల తెలంగాణ రైతుల కోటీ 56 లక్షల ఎకరాల భూమి వివరాలు ఇప్పుడు సురక్షితమైన స్వదేశీ సంస్థ పరిధిలోకి వచ్చాయి. రాష్ట్రంలో రెవెన్యూ సేవలను సరళీకృతం చేయడం, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు దశల వారీగా భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలపై దరఖాస్తులను తీసుకోవడం జరిగిందని పొంగులేటి చెప్పారు.

ఏప్రిల్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు మూడు విడతలుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించగా దాదాపు 9 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని మంత్రి పేర్కొన్నారు. వీరందరికీ నోటీసులు జారీ చేసి దరఖాస్తులు పరిష్కరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి వస్తే గ్రామాలలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్దరిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని 10,954 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్ వారీగా విభజించి జీపీవోలను నియమించామని వివరించారు. అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకునే ప్రక్రియలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టులను భర్తీకి చర్యలు చేపట్టడంతోపాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చాం. భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6గురు లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తున్నాం. ఇప్పటికే దాదాపు నాలుగు వేల మందికి శిక్షణ ఇచ్చి లైసెన్స్‌లు జారీ చేశాం. డిసెంబర్ నెల నుంచి మరో మూడు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి గంటల తరబడి చెట్లకింద నిరీక్షించే పరిస్థితికి స్లాట్ బుకింగ్ ద్వారా తెరదించాం. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మూడు దశల్లో ఈ స్లాట్ బుకింగ్‌ను ప్రవేశపెట్టడమే గాక ఆధార్ –ఈ సంతకం కూడా అమలు చేసి ప్రజల డబ్బు, సమయం ఆదా చేశాం. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా కార్పొరేట్ స్థాయిలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను దశల వారీగా నిర్మిస్తామని వెల్లడించారు.

హిల్ట్ పాలసీపై స్పందిస్తూ నోరుందని ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ఆనాడు ప్రభుత్వంలో ఎమ్ ఎ యూ డీ మంత్రిగా ఆయనకు నచ్చిన వారికి ముడుపులు చెల్లించిన వారికి ల్యాండ్ కన్వర్షన్ చేశారని పొంగులేటి విమర్శించారు. వారికి అవసరమైన ప్రాంతాలను రెసిడెన్షియల్ ప్రాంతాలుగా మార్చారు. మేం అలా చేయలేదు. పారదర్శకంగా క్యాబినెట్ తీర్మానం చేశాం. ఆనాడు కన్వర్షన్ చేసిన ల్యాండ్ వివరాల చిట్టాను విప్పుతామని హెచ్చరించారు. సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.




## 23న సచివాలయ
# ఉద్యోగుల సంఘం ఎన్నికలు

**మొదటి పేజీ తరువాత..**

కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 29వ తేదీతో ప్రస్తుత అప్సా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ప్యానెల్ పదవీ కాలం ముగియనుంది. ఈ క్రమంలో ఎన్నికలను ఈ నెల (డిసెంబరు) 23వ తేదీన నిర్వహించాలని అప్సా కార్యవర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎన్నికల షెడ్యూల్‌ను అప్సా కార్యవర్గం ప్రకటించింది. తొమ్మిది కేటగిరీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సచివాలయం, అసెంబ్లీతో కలిపి 1200 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు.

**ఎన్నికలు జరిగే తొమ్మిది కేటగిరీలు ఇవే..**

1) అధ్యక్షుడు

2) ఉపాధ్యక్షుడు

3) ఉపాధ్యక్షుడు (మహిళలు)

4) ప్రధాన కార్యదర్శి

5) అదనపు కార్యదర్శి

6) జాయింట్ సెక్రటరీ (సంస్థలు)

7) జాయింట్ సెక్రటరీ (క్రీడలు)

8) జాయింట్ సెక్రటరీ (మహిళ)

9) కోశాధికారి పదవులకు ఎన్నికలు జరగనున్నాయి.

**ఎన్నికల షెడ్యూల్..**

డిసెంబరు 11వ తేదీ జనరల్ బాడీ సమావేశం.

12వ తేదీ నోటిఫికేషన్ విడుదల.

15, 16వ తేదీల్లో నామినేషన్ల స్వీకరణ.

17వ తేదీ నామినేషన్ల స్క్రూటనీ, సాయంత్రం 5 గంటల వరకు ఉపసంహరణ.

23వ తేదీ ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నికలు.

అదే రోజు కౌంటింగ్ , గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించనున్నారు.



## సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో
# సినీ నటుడు శుభలేఖ సుధాకర్ భేటీ

హైదరాబాద్‌లో రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసిన ప్రముఖ సినీ నటుడు శుభలేఖ సుధాకర్

-వుదయం, హైదరాబాద్ ప్రతినిధి



**దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు భేటీ**

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు బుధవారం భేటీ అయ్యారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్ లో గల మంత్రి సురేఖ నివాసంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

-వుదయం, హైదరాబాద్ ప్రతినిధి

Printed, Published & Owned by **SIRIKONDA MARIA**, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. **Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.